Regd. No. H 18

విడిప్రతి 0-30 పై.

21-11-69 శుక్రవారం

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 47

లారీలు, కార్లు, ఆయిల్ ఇంజను
బ్లాకులు, హెడ్లు రిపేర్లకు -
SURFACING
మొదలగువానికి:
భవాని ఎలక్ట్రిక్ మెకానికల్
ఇండస్ట్రియల్ వర్క్సు
(వినాయక సినిమా కాంపౌండులో)
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోను: 459.

21-11-69 తేది
శుక్రవారము నుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
COPLAN FX-18
Strikes Again
గూఢచారిని మించిన
గూఢచారి
కలర్ చిత్రం.

## నెల్లూరు సెంట్రల్ బ్యాంకు ఎన్నికలు

# బ్యాంకు బాగుపడాలంటే వర్గ రాజకీయాతీతుణ్ణి ఎన్నుకోవడం అవసరం!

నెల్లూరు సెంట్రల్ బ్యాంకు ఎన్నికల సందడి ఎక్కువగానేవుంది. బ్యాంకుమీద అనధికార్ల పెత్తనంపోయి, అధికార్లపాలన వచ్చి దాదాపు మూడేళ్లు దాటింది. మధ్యలో ఎన్నికలొస్తాయన్నారు; ముఖ్యమంత్రి గారు బ్యాంకును తమకు అప్పగించ గలరని ఒకవర్గ వారు వువ్విళ్ళూరారు, ఆడిగారు, ఆశాభంగం పొందారు. ఆఖరుకు ఇప్పుడు వస్తున్నవి ఎన్నికలు. ఇంత కాలం తర్వాత వస్తున్న ఎన్నికలు కాబట్టి, ఇరువైపులా మండి గట్టిప్రయత్నమే కనపడుతున్నది.

ఇదివరలో అయితే ముఖ్యమంత్రిగారి మధ్యవర్తిత్వం వుంటుందని ఆశింపబడేది. ఇప్పుడు అటువంటి ఆశ కూడా లేదు. తన కోర్కెపై ఎ. ఐ. సి. సి. రిక్విజిషన్లో సంతకం చేసిన శ్రీ రేబాల దశరధరామ రెడ్డిగారు, రేపు సమావేశానికికూడా హాజరై, మాటలు చెబితే, ఆ మొగమో టంతో బ్రహ్మానంద రెడ్డిగారు జోక్యం కల్గించుకుంటారేమో తెలియదు. ఒకవర్గానికి పూర్తి వ్యతిరేకమైనప్పుడే, తనస్వంత వర్గమనుకునేవారికి సహాయం చేయలేదు ముఖ్యమంత్రి. ప్రతికూలం అనుకూలమై, అనుకూలం వ్యతిరేకమైన ఈనాడు బ్రహ్మానందరెడ్డిగారు కల్గించుకుంటారని, రాజీగా పరిష్కరిస్తారని ఆశించడం పొరపాటే అవుతుంది. అందువల్ల బ్యాంకిమీద ఆధ్వర్యం ఎవరిది అనేది ఇక్కడే తేలవలసి వుంటుంది.

బ్యాంకి అనేది ఒక పెద్ద బాధ్యతగా భావిస్తే, దానిని ప్రజాహితమైన పవిత్రమైన కార్యంగా భావిస్తే, ఈ విధంగా ఎగబడడం వుండదు. కాని సహకార సంస్థలు రాజకీయ సంస్థలైపొయ్యాయి. రాజకీయమైన పలుకుబడికి, ప్రాబల్యానికి అవి వుంటేతప్ప లాభంలేదనే అభిప్రాయం ఏర్పడింది. అందువల్లే పోటీలు ఇంత వుధృతంగా వుంటున్నవి. తత్ఫలితంగానే సహకారసంస్థలు కాస్త స్వాహాకార సంస్థలై పొయ్యాయి.

మన నెల్లూరు సెంట్రల్ బ్యాంకు విషయమే తీసుకోండి. ఎంతో అభివృద్ధికి వచ్చి జిల్లాలో సహకారోద్యమ వ్యాప్తికి మూలసంస్థయై, 'ఎ' క్లాసులో వుజ్జ్వలంగా వుండిన ఈ బ్యాంకు 'సి' క్లాసుకు పతనమైపోయింది. 'డి' క్లాసు లేదుకాని, వుంటే ఆ క్లాసులో చేర్చబడివుండు ఈ బ్యాంకుకు సంబంధించి డిపాజిట్లు దాదాపు శూన్యమనే చెప్పవచ్చు. వసూలు దుస్సాధ్యమైన అప్పులు (bad debts) షుమారు 20 లక్షలదాకా వున్నాయంటారు. దీనిక్రింద వున్న సొసైటీలు కూడా దాదాపు సందవరకు రద్దయినట్లున్నాయి. ప్రతి వ్యసిబ్బంది వేతనాలకే ఏటా రెండులక్షలు కావాలి. అదికాక బ్యాంకుల పరిస్థితే మారిపోయింది. పెద్ద బ్యాంకులన్నీ జాతీయమైపొయ్యాయి. సంఘంలోని ప్రతి ఒక వర్గానికి పరపతి సౌకర్యం కల్గిస్తున్నవి. ఆఖరుకు సహకార సంస్థలకుకూడా పెట్టుబడులు పెట్టబోతున్నవి. అటువంటి పరిస్థితుల్లో తల్వాపశిష్టంగావున్న మన సెంట్రల్ బ్యాంకు ప్రయోజనం బహు పరిమితం. అయినా దానిని స్వాధీనం చేసుకోవాలని, దానిపైన ఆధిపత్యం వహించాలనే ప్రయత్నాలు తీవ్రంగా వున్నాయంటే, దానిని రాజకీయ ప్రయోజనాలకు, ఇంకా స్పష్టంగా చెప్పాలంటే వర్గ స్వార్థాలకు వుపయోగించుకోవాలనే దక్పథంతప్ప, సంస్థ శ్రేయస్సు లక్ష్యం కాదు.

రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు వుపయోగించుకోబట్టే, సెంట్రల్ బ్యాంకి ఈ దస్థితికి వచ్చింది. లేకుంటే ఎంతో బాగుండవలసిన సంస్థ ఇప్పటికైనా ఈ సంస్థ రాజకీయవాదుల సంకెళ్ళనుండి బయటపడి, వారి పదఘట్టాలనుండి తప్పించ్చి ప్రగతివైపుకు అడుగు వేయగలగాలనేది ప్రజల ఆకాంక్ష. కాని రాజకీయ వాదులు రంగంలోకి వచ్చినతర్వాత, సంఘసేవ తొడుగు వేసుకున్న రాజకీయ వాదులు ప్రవేశించినతర్వాత, నిజమైన సంఘ సేవకులు కనపడకుండాపోయారు. అందువల్ల రాజకీయాలకు అతీతంగావుండేవారు ఈనాడు దొరకడం దుర్లభం. అటువంటి వారిని వెతికి ఒక్కరిద్దరిని సాధించగలమనుకున్నా, వారు నేటి వాతావరణంలో ముందుకురారు, వచ్చినా ఏమీచేయలేరు.

—కొరవ 7 వ పేజీలో

# దుశ్శాసన గీత

శ్రీ నారపరెడ్డి

ఎవరయ్యా నీవు నీవెవరు?
పాడుపడిన మేడలలో నీడవలె
ప్రగతిశీలురమనే విజాతీయ
బావుకుల వాడలలో పిడవలె
చీకటిలో కదిలే క్రిమివవు.
నిరంకుశాధికారపుటినుపమడమకు
క్రిందబడి నలిగే ప్రజాస్వామ్యపార్టీ
బెదరుగుండె నీరవగీతంవలె
అదిరే పెదవులతో ఏదో గొణుక్కుంటూ
బ్రతుకులేసవు మోయలేక మోస్తూ
నిరాశలా నిట్టూర్పులా
దావురాక బ్రతుకుతున్న
సామాన్యుడవలె వున్నావు
ఓహోహో నీవా నీవా?
యిరవైరెండేళ్ల నిండిన
స్వతంత్రభారత పౌరుడవు
నీ జీవితంపై సవారిచేసే
ప్రజాస్వామ్య సోపలిష్టు వంతాలో
పయనించే ప్రభుత్వాన్ని గద్దెక్కించిన
ఓటు చీటి ముక్కవు
నమ్మలేని నల్లముక్కవు
బ్రతకడానికి చేతగానివాణ్ణివు
గాంధీయుగాన్ని దాటలేం దద్దమ్మవు
కాలం కొత్తమలుపు తిరిగింది
జీవితం కొత్తచివుళ్ళు తొడిగింది
గాంధీ వాదానికి నూరేళ్లు నిండినవి
తత్వయంతృత్వాలు జరిగినవి
గాంధీగారి పాత జాతీయభావాలు
న్యాయ ధర్మాలకు బందీలు
న్యాయధర్మాల విముక్తి పోరాటం
సాగించారు నేడు యువసిండికేటులు.
సత్యాహింసలతో సంకుచితమైన
భారత జాతీయవాదాన్ని బద్దలుచేశారు
హింసాద్వేషాలతో విశాలమైన
అంతర్జాతీయ నియంతృత్వాన్ని
ఆరాధించారు హారతులు పట్టారు
రిజర్వుల్లర్లు, బాక్సైట్రైవర్లు
బాంగావాలాలు, వ్యవసాయకూలీలు
రకరకాల కార్మికులు నవయుగధార్మికులు
కులతత్వవాదులు మతోన్మాదులు
అంగారలీని పెనవేసి వదారుకాతం
భారత ప్రభుత్వానికి చేజేతులార్పారు.
అధికారపీఠం చుట్టూ
పదవీ ఆరాధనాపరులు
భక్తపరులు, భజనపరులు
సందరి భజనలు చేస్తున్నారు
హిందూదీని బాయిబాయిలాగ
జాతీయ ప్రజాస్వామ్యానికి
విజాతీయ పోషలిజానికి
గంట్లు పెట్టి అంటుకట్టారు.
జాతీయ ప్రజాస్వామ్య వృక్షం
వందుకారి ఎండిపోతున్నది.
ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలో
పార్టీ పాండవబలాలు
అధికార కౌరవబలాలు
ఎదురెదురుగా నిలుచున్నవి.
యుద్ధవ్యూహాలు పన్నుతున్నవి.
జాతీయ ప్రజాస్వామ్యానికి
విజాతీయ నియంతృత్వానికి
అధికార పదవీ వ్యామోహానికి
త్యాగశీలమైన ఆశయాలకు
జరుగుతున్న మహాభారతరణంలో
ఈనాడు కృష్ణభగవానుడులేడు
ఆనాటి గీతకాన్త గాంధీయెత్తుకపోయాడు.
దుశ్శాసనుడు గీతాబోధ చేస్తున్నాడు
... .... ... ...
స్వతంత్ర భారత జనాభాలో
అరవైయైదుశాతం మంది!
యింకా చీకట్లో కూర్చున్నావెందుకు

—కొరవ 7 వ పేజీలో

ఆసియాలోకెల్ల గొప్ప సర్కస్! బ్రహ్మాండమైన ప్రారంభం !!
రాబోవు సర్కస్‌కు ఎదురుచూడండి.
28-11-69 తేది రాత్రి 7 గంటల ఆటతో
'గ్రేట్ ఓరియంటల్ సర్కస్'
నెల్లూరు పత్తేఖాన్‌పేటలో (టెక్కామిట్ట)
29-11-69 తేది నుండి రోజూ 2 ఆటలు
సా॥ 6-15 గం. రాత్రి 9-30 గం.-ఆదివారం మ్యాటినీ 3 గం॥కు



60 సింహములు, పులులు, 9 ఏనుగులు, 15 గుర్రాలు, 6 ఒంటెలు 2 ఆఫ్రికా జిబ్రాలు, ఎలుగుబంట్లు, అడవికోతులు, పెల్లికాను పక్షులు మొదలగు ఇతర అనేక అడవిజంతువులతో - అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన 60 మంది నవనాగరిక నేర్పుగల అందాల యువతులు - 150 మంది పేరుగాంచిన యువకులతో మిమ్ములను ఆశ్చర్యపరచు క్రొత్తక్రొత్త ఫీట్సుతో కూడియున్న బ్రహ్మాండమైన సర్కస్ - మీరు కుటుంబ సమేతముగా వచ్చి తప్పకచూడండి.

నెల్లూరుజిల్లా పౌరులకు హెచ్చరిక
ఇమిటేషన్ ప్రకటనలనుచూసి మోసపోకండి
మఫత్‌లాల్ గ్రూపుమిల్స్, వీరి
వారలచే అనుమతి పొందిన
ఆథరైజ్డు టెక్స్‌టైల్ షోరూము
DWARAKA
నెల్లూరులో చంద్రభవన్ ప్రక్కన ద్వారక ఒక్కటి మాత్రమేనని గ్రహించండి. మీరు ధృవపరచుకోండి. అబద్ధపు ప్రచారములను చూచి మోసపోకండి. ఇచ్చటనే మఫత్‌లాల్‌గ్రూపు 11 మిల్లులలో తయారుకాబడిన అధునాతనమైన సమస్త వస్త్రములు మిల్లు రేట్లకు లభించును.
మావద్ద 85%, 100% టెరివిన్ షర్టింగు వచ్చివున్నది.
టెలిఫోను : షోరూమ్ 946, హెడాఫీస్ 138, రెసిడెన్సు 145.
Approved Textile Retail Shop DWARAKA

# WANTED

Applications are invited for a Grade II Telugu Pandit for the Visvodaya Girls' Higher Secondary School, Kavali, (Nellore District). The post is temporary up to the end of December 1969. Applicant should be B. A. (Telugu) or Bhasha Praveena.

Those who are interested can appear straight away for interview in the school on 24—11—69 by 5-00 p. m.

D. Ramachandra Reddy
Correspondent,
Visvodaya Girls' Higher Secondary School,
KAVALI - NELLORE Dt.

# WANTED

Applications are invited before 25—11—69 for the post of Assistant Secretary, in the grade of Rs. 125-10-225-12½-345 in the Nellore Co-op. Land Mortgage Bank from persons possessing qualifications, age and experience as noted below:

Qualifications: B. Com. (Co-operation), Age: 27 years as on 31—10—69, Experience: Experience in any of the Land Mortgage Banks. Age may be relaxed in case of experienced candidates.

Ch. A. P. SURY,
Business Manager.

## ఇల్లు విక్రయం

నెల్లూరు శ్రీవానసత్యాహారంలో డోర్ నె 606 రు గల మిద్దెయిల్లు విక్రయించబడును. 60 అంకణముల జాగాలో 23 అంకణాల కట్టుబడి డాబ్లో ఒక ఔట్‌హౌస్, రెండు సిమెంటురేకుల షెడ్లు, ముందువైపు కారుషెడ్డువున్నవి. బొంబాయికక్కసులు, కొళాయిలు మున్నగు ఆధునిక సౌకర్యాలు కలవు - వివరములకు:-

గుండాల వెంకటసుబ్బారెడ్డి,
నగలవ్యాపారం,
చిన్నబజారు — నెల్లూరు.

## 'హిందూ వివాహచట్టం'

కావలసినవారు రూ. 0-60 పైసలు పోస్టల్ ఆర్డరు రూ. 0-15 పై. పోస్టేజి స్టాంపులతో కవరు క్రింది అడ్రసుకు పంపిన పొందగలరు. వ్యాపారస్తులకు మంచి కమీషను యివ్వబడును. వివరములకు రిప్లయికార్డు వ్రాసిన పొందగలరు.

చిమ్మిరి నరసింహారావు
అడ్వకేటు రామకూరివారివీధి,
సంతపేట — ఒంగోలు

## రేపల్లె డి॥ ము॥ కోర్టులో

Sc. 444 of 64. E. P. 564 of 68.

యార్లగడ్డ శేషయ్య —డిక్రీహోల్డరు.
నార్ల దానమ్మ —జెడ్జిమెంటు డెట్టరు.

డిక్రీహోల్డరు తరపు షెడ్యూలు:-

గుంటూరు డి॥ తెట్టిప్రోలు సబు డి॥ యిలాకా, కోనేటిపురం గ్రామంలో వె. డి. తాలూకు ఈ నెంబరు డిక్రీతాకీదుక్రింద అస్తి అయి వేలం కావలసిన స్థిరాస్తి వివరం:- డి॥ నెం. 200/1 దు, యె 2-04 సెంట్లు (8256 - 58 చ॥ ము॥) తేరువల్లా పూరా. సర్కారు శిస్తుకు రూ. 8000/- లు. ఇ. సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు. వేలము వాయిదా 22-12-69 తేది.

—వై. వి. శివసుబ్బారావు—అడ్వకేటు.

# జమీన్ రైతు

శ్రీ సౌమ్య కార్తీక శుద్ధ త్రయోదశి శుక్రవారం 21-11-1969

## ప్రతిపక్షంలో కాంగ్రెస్!

ఒకే పార్టీకి చెందిన కొందరు అధికార స్థానాల్లో ఆసీనులు కావడం, కొందరు ప్రతిపక్షంలో కూర్చోవడమనేది ప్రపంచ పార్లమెంటరీ చరిత్రలోనే ఇప్పటివరకు లేదు. అటువంటి చరిత్రను సృష్టించారు మన కాంగ్రెస్ నాయకులు!

అధికార కాంగ్రెస్ –దీనే ప్రతిపక్షపు కాంగ్రెస్ అంటున్నవి పత్రికలు– పార్లమెంటులో ప్రతిపక్షంలో కూర్చున్నది; చీలిక తర్వాత జరిగిన మొదటి ఓటింగులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటువేసింది. అధికారంలోలేని ఈ కాంగ్రెస్‌కు, అధికారంలోవున్న ఆ కాంగ్రెస్‌కు ఇక నిత్యం ప్రతివిషయంలో పోరు తప్పదు. పార్లమెంటులో ప్రారంభమైన ఈ పోరాటం, రేపు ఇందిరాగాంధీ ఎ. ఐ. సి. సి. ఢిల్లీ సమావేశంలో పోటీ కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి ఎన్నుకున్న తర్వాత సంస్థస్థాయిలో కూడా క్రిందివరకు కొనసాగుతుంది. కాంగ్రెస్‌వాదులు, దేశము ఒక విచిత్రమైన దుర్భరమైన పరిస్థితిని అనుభవించవలసి వుంటుంది, ఎదుర్కొనవలసి వుంటుంది.

అసలు ఇప్పుడు ఏది నిజమైన కాంగ్రెస్, ఏది నకిలీకాంగ్రెస్ అనే మీమాంస ఒకటి వుత్పన్నమైంది. ఇందిరాగాంధీ వర్గీయులు తమదే అసలు కాంగ్రెస్ అని ప్రకటిస్తున్నారు. నిజలింగప్ప కాంగ్రెస్ వాళ్లు అటువంటి ప్రకటనలేవీ చేయడం లేదు. వారు ఆ విధంగా ప్రకటించుకోవలసిన అవసరంలేదు. ఎందువల్లనంటే; సంస్థనుండి చీలి పోటీసమావేశాలు పెట్టుకున్నది, పోటీకాంగ్రెస్ ఏర్పాటు చేయాలనుకుంటున్నది ప్రధాని వర్గంవారే కాని, నిజలింగప్పీయులుకాదు. ఏ. ఐ. సి. సి. లో అధిక సంఖ్యాకుల సంతకాలను తాము సంపాదించగలిగాము కాబట్టి, కాంగ్రెస్ తమదేనని వీరు వాదించవచ్చు. నక్రమంగా ఏర్పాటు చేయబడిన ఏ. ఐ. సి. సి. లోను, వర్కింగు కమిటీలోను తమకున్న మెజారిటీని రుజువు చేసుకొని, సంస్థను తమ స్వాధీనం చేసుకొనివుంటే, అప్పుడు కాంగ్రెస్ తమదయ్యేదికాని, చీలిపోయి తమదనడం వారి నిరంకుశ ధోరణిని చాటుతుంది. మనదేశంలోనే ఎన్నో పార్టీలు చీలిపోయ్యాయి; చీలిపోయిన వారు వేరే పేరుతో వేరేపార్టీ పెట్టుకున్నారేకాని, మొదటిపార్టీయేతమదని తగాదా పడలేదు. సంఘంలో సభ్యులందరూ పోయినా, పార్టీమాత్రం వారిదికాలేదు. కాంగ్రెస్‌లో మాత్రం చీలిపోయినవారు వేరేపార్టీ పెట్టుకోవాలేకాని, అసలుపార్టీ తమదనడాన్ని హర్షించలేము.

అధికార కాంగ్రెస్‌లోని నేటి పోరాటం కాని, చీలికలుకాని అధికారం కోసమే కాని, ఆశయాలకోసం కాదు. ఇందిరాగాంధీ ఎన్నైనా చెప్పవచ్చు; ఆమెవర్గం వారు ఎంతగానైనా తమ ప్రగతి దృక్పథాన్నిగూర్చి అభివర్ణనలు చేసుకోవచ్చు; కాని లోకం దృష్టిలో, ప్రజల దృష్టిలో ఇది సిద్ధాంతాల సంఘర్షణ కాదు, ముమ్మాటికీ అధికారం నిలుపుకోవడం కోసం పోరాటమే. ఈనాడు ఇందిరాగాంధీ వర్గీయులు 400 మంది ఏ. ఐ. సి. సి. సభ్యుల సంతకాలను సేకరించగలిగారంటే, తమ అభ్యుదయ విధానాల ఆకర్షణతో కాదు, అధికారబలంతో మాత్రమేననే నగ్నసత్యం అందరికీ తెలిసిందే. ఈనాడు ఇందిరాగాంధీ చుట్టూ ఇంతమంది మూగుతున్నారంటే, ఆమె మీద గౌరవ విశ్వాసాలుండికాదు, ఎవరి కారణాలతో వారు, ఎవరి ఆశలతో వారు చేరడమే. ఆంధ్రప్రదేశ్ విషయమే తీసుకొందాం: రాష్ట్రరాజకీయాలలో ప్రత్యేక తెలంగాణా కావాలని, బ్రహ్మానందరెడ్డిగారిని పదచ్యుతుణ్ణి చేయాలనే తెలంగాణా కాంగ్రెస్ వాదులు; బ్రహ్మానందరెడ్డి ప్రత్యక్ష విరోధులైన సంజీవయ్య, రఘురామయ్య లాటివారు ఇందిరాగాంధీ వర్గీయులే; బ్రహ్మానందరెడ్డిగారూ ఇందిరమ్మ అనుచరుడే! ఇందిరమ్మ సోషలిజాన్ని విశ్వసించి విన్నశక్తులైన వీరందరూ ఆమె చుట్టూ చేరారనుకుందామా అంటే, వీరిలో ఒక్కొక్కరు ఎంతమాత్రం సోషలిస్టులైందీ మనకు తెలుసు. ఈ ఒక్క సాదృశ్యం చాలు, కాంగ్రెస్‌లో ఇందిరాగాంధీ బలం యొక్క గుణం తెలుసుకోడానికి! అదీగాక, ఒకవైపు ఇందిరమ్మ రాజకీయాలను నిశితంగా విమర్శిస్తూ, బయటమాత్రం ఆమెకు వంతపాడుతున్నవారు ఎంతో మందివున్నారు. ఇందిరమ్మ వైఖరిని ఆక్షేపిస్తూ, ఆమె రిక్విజిషన్లలో సంతకాలు పెట్టినవారుకూడా వున్నారు. కేవలం వ్యక్తిగత కారణాలు, స్థానిక పరిస్థితులు, అధికారఆశలు తప్ప–కాంగ్రెస్‌లో ఆమె బలం నిజమైనదికాదు. అది బలుపేకాని బలంకాదు. ఈ బలం నిల్చేదికాదు. ఏది ఏమైనా న్యాయంగా, నిష్పాక్షికంగా చెప్పదలచుకుంటే; నిజమైన కాంగ్రెస్, చట్టబద్ధమైన కాంగ్రెస్ నిజలింగప్ప అధ్యక్షతనవున్న కాంగ్రెసే కాని, ఇందిరమ్మ కాంగ్రెస్ కాదు.

ఇప్పటివ్యక్ని ఏది నిజమైన కాంగ్రెస్ అన్నదికాదు; కాంగ్రెస్‌గతి ఇంతేనా అనేదే; ఒక కాంగ్రెస్ అధికారంలో, ఇంకొక కాంగ్రెస్ ప్రతిపక్షంలో వుండవలసిందేనా అనేదే; దీని చెడుఫలితాలు ఎంత విషమంగా, విషాదంగా వుండబోతాయోననేదే! మొన్న పార్లమెంటులో జరిగిన మొదటి ఓటింగులో ఇందిరాగాంధీ ప్రభుత్వం విజయం పొందినమాట వాస్తవమే. కాని అది ఆమె బలంకాదు, ఆమె కాంగ్రెస్‌బలం కాదనేది ఓటింగు వివరాలు నిర్ద్వంద్వంగా వెల్లడిస్తాయి. 518 మందిగల పార్లమెంటులో ప్రభుత్వానికి ఓటువేసిన ఆమెకాంగ్రెస్‌సభ్యులు 204 మంది మాత్రమే. హాజరుకాని వారిని కలుపుకున్నా 228 మందికంటే లేరు. అంటే ఆమెకు పార్లమెంటులో మెజారిటీలేదు; ఆమెది మైనారిటీప్రభుత్వంఅన్నమాట. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, డి. ఎం. కె., అకాలీదళంవంటి పార్టీలదయాదాక్షిణ్యాలతో ఇందిరాగాంధీ తనప్రభుత్వాన్ని నడపవలసివుంటుంది; నిలుపుకోవలసివుంటుంది. ఈ పార్టీల మీద ఆధారపడిన ప్రభుత్వం ఎంతకాలం వుంటుందో, కాంగ్రెస్‌ప్రభుత్వం అని ఎట్లా అనిపించుకుంటుందో ఆలోచించండి.

ప్రభుత్వం నిలవలేకుంటే, పార్లమెంటును రద్దుచేసి మధ్యంతర ఎన్నికలు తేవాలని ప్రధాని వర్గం ఆలోచన. అందులో ప్రజలు సిండికేటును ధ్వంసంచేసి, తనకు సర్వాధికారం అప్పగించగలరని వారి వూహ. ఇది పిచ్చిభ్రమ తప్ప వేరేకాదు. మధ్యంతర ఎన్నికలవల్ల ఇరువురూ ఇప్పటి బలాన్ని కూడా కోల్పోవడం, ఏ ఒక్క పార్టీకి బలం లేకపోవడం, కేంద్రంలోకూడా అతుకుల బొంత ప్రభుత్వం ఏర్పడవలసిరావడం, ఈ బలహీన అయోమయ వాతావరణం దేశ భద్రతకు ముప్పుకావడం తప్ప, మరే ప్రయోజనమూ వుండబోదు. మధ్యంతర ఎన్నికల అవసరం కలుగకుండా, కమ్యూనిస్టుల –డి. ఎం. కె. –అకాలీదళ్ పొత్తుతో ప్రభుత్వం కొనసాగినా, అయా రాష్ట్రాలలో కాంగ్రెస్ కుప్పకూలిపోతుంది. దేశ ప్రజలను, సామాన్య కాంగ్రెస్‌వాదులను కలవరపరుస్తున్న దృశ్యం ఇది. ఈ ఆత్మవిధ్వంసన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు సిద్ధపడతారా?

ఇరువర్గాలమధ్య సామరస్యానికి మరో ప్రయత్నం ప్రారంభమైంది. రాజీనామా యిచ్చిన మంత్రి శ్రీ మొరార్జీ, మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రభృతులు ఈ కృషిలో నిమగ్నులైవున్నారు. ఇప్పటికే పరువుపోయింది. గౌరవప్రదమైన రాజీకి ఇరువురు రాగలిగితే పరువుపోయినా పార్టీ అయినా నిలుస్తుంది. కాంగ్రెస్ నాయకులకు ఆదమామిడిన ఈ కొలంలోనైనా సద్బుద్ధి కలగాలని మా ఆకాంక్ష.

—

# ఈ వారం విశేషాలు

## పార్లమెంట్‌లో మొదటి విభజన

కాంగ్రెస్ రెండు ముక్కలైన తర్వాత, లోక్‌సభలో రాబట్ సమావేశంలో భారత దేశం పొందిన అవమానంపై ప్రతిపక్షాలచే తేబడిన వాయిదాతీర్మానంపై జరిగిన ఓటింగు వివరాలు ఇలావున్నాయి–

| పార్టీ | ప్రతిపక్షం | అధికారపక్షం | గైర్హాజరు |
|---|---|---|---|
| కాంగ్రెస్ (ప్రతిపక్షం) | 67 | – | – |
| కాంగ్రెస్ (అధికారపక్షం) | – | 204 | 23 |
| పి. ఎస్. పి. | 7 | 1 | 9 |
| ఎస్. ఎస్. పి. | 12 | – | 5 |
| జనసంఘం | 28 | 1 | 3 |
| స్వతంత్ర | 31 | 8 | 8 |
| కమ్యూనిస్టు | – | 22 | 1 |
| కమ్యూనిస్టు (మార్క్సి) | – | 19 | – |
| డి. ఎం. కె. | – | 24 | 2 |
| బి. కె. డి. ఇండిపెండెంట్లు | 11 | 34 | 13 |
| | 146 | 308 | 63 |

ఇందులో కొన్ని సవరణలు, వివరణలు వున్నాయి. ప్రభుత్వానికి అనుకూలంగా ఓటువేసిన స్వతంత్ర, జనసంఘం సభ్యులు తమపార్టీలనువదలి ఇందిరమ్మ కాంగ్రెస్‌లో చేరినవారు. పి. ఎస్. పి. సభ్యుడు తన ఓటు ప్రభుత్వానికి వ్యతిరేకమేనని తర్వాత ప్రకటించాడు.

ఈ అంకెలనుబట్టి కమ్యూనిస్టులు, డి. ఎం. కె. లేకుంటే ఇందిరాగాంధీ ప్రభుత్వం లేదనేది తెలుస్తుంది.

## కాంగ్రెస్ ప్రతిపక్షం

ఇంత బ్రతుకు బ్రతికిన కాంగ్రెస్ ఆఖరుకు పార్లమెంటులో ప్రతిపక్షంగా కూర్చోవలసి వచ్చింది. సిండికేట్ అని పేరుబడిన కాంగ్రెస్ లోక్‌సభలో డాక్టరు రామ్ సుభాగ్ సింగ్‌ను, రాజ్యసభలో ఎస్. ఎన్. మిశ్రాను నాయకులుగా నియమించింది. ఉపనాయకులుగా లోక్‌సభలో



శిక్కుల మతగురువు గురునానక్ కీమహనీయుని 500 వ జయంత్యుత్సవం 25 తేది జరుగనున్నది.

శ్రీ డి. ఎస్. రాజు, రాజ్యసభలో ఎం. ఎస్. గురుపాదస్వామి వుంటారు. వీరందరికీ గుర్తింపుగా మొరార్జీదేశాయ్ ఈ పార్టీకంతా సమన్వయ నాయకుడుగా వ్యవహరిస్తారు.

ఈ కొత్త కాంగ్రెస్ ప్రతిపక్షానికి లోక్‌సభలో 65 మంది, రాజ్యసభలో 45 మంది సభ్యులు వున్నారు. ఈ అంకెలన్నీ

తరువ 12 వ పేజీలో

# జనవాణి

## "దురుద్దేశ్యంతో మోపిన నిందలు"

కనిగిరి పంచాయతీ సమితి సమావేశంలో కనిగిరి బి. డి. ఓ. అనుచిత ప్రవర్తన అన్నవార్త యథార్థముకాదు. ఆనాటి సమావేశములో ఏ విధమైన చర్చలుకాని, వాదోపవాదాలుకాని జరగలేదు. కావాలనే, దురుద్దేశ్యంతో బి. డి. ఓ. మీద నిందలు మోపడం తప్ప మరేమీకాదు.

సమితి అధ్యక్షుని అవక తవకలను కప్పిపుచ్చుకొనటానికి ఆయన వంతగాళ్లు పాడినపాట అది.

సమితి అధ్యక్షుని అవినీతి, అక్రమ పరిపాలనపై కొంతమంది సమితి సభ్యులు జిల్లా కలెక్టరువారికి మెమోరాండం పంపియున్నారు. కలెక్టరుగారు చర్యలు గైకొనదరో లేదో వేచిచూడవలసివుంటుంది.

మోపాడు —ఇ. తిరుపతినాయుడు
సర్పంచ్

(బి. డి. ఓ. అనుచిత ప్రవర్తన సమితి సమావేశంలో జరిగినవారం పొరపాటున ప్రకటింపబడింది. అది జరిగింది స్టాఫ్ మీటింగులో. ఈ పొరపాటును గమనించమని పాఠకులకు మనవి.

అనుచిత ప్రవర్తన యథార్థం కాదంటారు ఈ తిరుపతి నాయుడుగారు. కాని మాటలలో స్టాఫ్ సమావేశంలో సమితి అధ్యక్షుడు బి. డి. ఓ. మీద పై అధికారిగా ఆయనకు వ్యతిరేకంగా రిపోర్టు వ్రాయదలచాడని, దానిని బి. డి. ఓ. వ్యతిరేకించాడు; అంతేకాని అధ్యక్షుణ్ణి బి. డి. ఓ. అసభ్యంగా మాట్లాడిందేదని అంటాయి. తిరుపతినాయుడుగారి సమర్థనముబట్టి బి. డి. ఓ. గారుకూడా సమితి రాజకీయా

—తరువ 12 వ పేజీలో

# నవభారత రూపాన్ని దిద్దిన నెహ్రూకు చక్కని స్మారక చిహ్నం విశ్వవిద్యాలయం

ఈ బిడ్డ ఎవరిది?

న్యాయమూర్తి అవ్వక్ష్య వేసేసరికి నాది, నాది అని ఇద్దరు స్త్రీలు రోదన చేశారు. న్యాయపీఠాన్నలంకరించినవ్యక్తి బుద్ధికుశలత అపారమైనది. ఆలోచించాడాయన—ఈ మర్మాన్ని ఛేదించే మార్గమేదీ అని. దస్తావేజులతో, సాక్ష్యాలతో ఈ సమస్య పరిష్కారంకాదాయె! తిరుగులేని ఒక ఉపాయం కనిపెట్టాలి.

కడకు న్యాయమూర్తికి ఒక ఆలోచన తట్టింది. 'ఈ బిడ్డను రెండుచేస్తాను. చెరి ఒకముక్క యిస్తాను' అన్నాడాయన. ఆ మాట వినగానే ఇద్దరిలో ఒకర్తె 'అయ్యా నీవుణ్యం, అలాచేయకు. బిడ్డను నాకివ్వకున్నాసరే—ఆమెకు యిచ్చివేసినా ఒప్పుకుంటాను. కాని బిడ్డను కాపాడండి.' అది మాతృహృదయమని ఆనాడు న్యాయమూర్తితోపాటు లోకమంతా గుర్తించింది.

ఇప్పటి కాంగ్రెస్‌సంస్థను అదేవిధంగా ప్రేమించేవారున్నారా?

కాంగ్రెస్ తమ వశంగావడానికై పోరాడే రెండువర్గాలలో ఏది ఆ సంస్థ ఆశయాలను, ఆదర్శాన్ని రక్షిస్తుందో కాలపురుషుడే నిర్ణయించవలె.

ఈ రెంటిలో ఒకవర్గాన్ని మేమభిమానించినసంగతి చదువరులెరుగుదురు. మా వైఖరికిగల కారణాలను సైతం వారెరుగుదురు.

...

ఈరెండువర్గాలకతీతంగా వ్రజలు చీల్చిందని దేశాన్ని రక్షించవలెనని ఆచార్య వినోబాభావే, జయప్రకాశ్ నారాయణ, బాద్‌షాఖాన్‌గారలు ప్రజలకొక విజ్ఞప్తి చేసినారు. తాత్పర్యం?

## వారం వారం

ప్రజలు అనేది ఒక ముద్దకాదు. వారిలో తరగతులు, భేదాలు, అభిమానాలు, దురభిమానాలు, అహంకారాలు, దురహంకారాలు వుండనేవుంటవి. ప్రజలందరు ఎన్నడూ ఒక్కపక్కన వుండరు. కాకపోతే, ఒక సమరం వచ్చినపుడు లేదా మరొక అపాయం దేశానికి సంభవించినపుడు, లేదా ఉమ్మడిగా చేయవలసిన కార్యం వున్నపుడు కమారమీ జనంఅంతా ఏకమై పనిచేస్తారు.

కాని, ఒకపెద్ద వివాదం దేశంలో ఏర్పడినపుడు, వివాదానికి అతీతంగా పోగల ప్రజలెంతమంది వుంటారు?

మన ఎరకలో ఇది మూడవ చీలిక. మొదట సోషలిస్టుపార్టీ, పిదప కమ్యూనిస్టుపార్టీ. ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీ చీలినది.

నిజాయితీ సోషలిస్టెవరు, నిజాయితీ కమ్యూనిస్టెవరు, నిజాయితీ కాంగ్రెస్ వాది ఎవరు? ఇవే గొడవలు.

చీలే పార్టీలన్నీటిని కాదని ఏంచేకాం? స్వతంత్రపార్టీకి పోదామా, జనసంఘానికి పోదామా? స్వతంత్ర పార్టీ చీలిక కొంచెంలో తప్పింది. జనసంఘంలో చీలిక సూచనలు కన్పిస్తూనేవున్నవి.

ఈ పార్టీలన్నీగాక ఏదైనా ఒకవేదిక వున్నదా ప్రజలను ఆకర్షించేది? దానిని సృష్టించేశక్తి జయప్రకాశ్ వంటివారికి లేక పోలేదు. కాని వీరు అట్టిప్రయత్నంచేసి కూర్చుని ప్రజలు చీల్చిందితీసేవారిని అధిగమించి దేశాన్ని ఏకంగా కాపాడమంటే అర్థం?

ఇండియాలో జయప్రకాశ్, పాకిస్తానలో బాద్‌షాఖాన్ రాజకీయాలలో ప్రవేశించి, క్రొత్తగా ప్రజలనాకర్షించే వేదికను సృష్టించండి. అప్పటికి ప్రజలకు మోక్షం వస్తుందేమో!

...

—తరువాత 10 వ పేజీలో



## శృతితప్పిన లయ

కుమారి కె. సుభాషిణి

దాదా నెహ్రూ
నిన్ను ఇలలో కాదు
కలలో చూదా మని
అన్నాళ్ళు.........
నిను కానక పోయినా
నీతో మాటాడకున్నా
నీవున్న దేశంలోనే నేనున్నానని
నిను కన్న భారతియె నను కన్నదని
నీవు పీల్చినగాలియె నే పీలుస్తున్నానని
సంతృప్తి పడ్డాను.
నీ నా ఆశయాలు ఒకటెయని
మన ఆశలు నిజమవుతాయని
మన కలలు ఋజువవుతాయని
ఆశించాను.
మన ఆవేదనలు, అంతరంగాలు
ఆశయాలు, ఆవేశాలు
ఆదర్శాలు, అన్యోన్యాలు
ఒకటె యని మురిశాను.
కాని, నీవు వెళ్ళిపోయావు
నేను మిగిలాను...
నీ వెళ్ళిన తర్వాత
ఈ భారతి
ఎంత మారిందో
నీకేం తెల్సు!
కవటాలు, కార్పణ్యాలు
మోసాలు, దౌర్జన్యాలు
ఇవే మా ఆశయాలు
అవినీతి, అపనమ్మకం
అతిగావ్యం, అశ్రద్ధ
అంతులేని నిరాశ
—ఇవే మా "పంచశీల"
దేశాన్నే ముక్కలు చేస్తూ
మేం చేస్తున్న ఈ నిర్వాకం
నీకేంతెల్సు దాదా?
క్షణానికో రంగుపూస్తూ
నిముషానికో నినాదంచేస్తూ
గంటకో పార్టీ మారుస్తూ
పదవులకై పోట్లాడుతున్నాం
పదుగురిలో పరిహాసాల పాలవుతున్నాం.
నీవు కన్నది పిడి నిజం
పోతోంది సోషలిజం
వస్తూంది పెసిమిజం
అది ఒక్కటె మిగిలిన నిజం
ఇవన్నీ చూస్తున్న మాకు
సోషలిజంలో నమ్మకం పోతోంది
అలాని కమ్యూనిజంనంటెత్తి వేసుకోలేం
దారిచూపు ఓ నేతా
నాయకత్వం లేం
మము నడిపించు
శ్రుతితప్పిన లయ సవరించు.

---


## టెండరు నోటీసు

★ ★ ★ ★

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, సాల్టు ఇస్కపల్లి గ్రామ పంచాయతీ తాలూకు ఈదిగువ సుదహరించిన పనికి సదరు పంచాయతీ సర్పంచుగారికి లేక అధికారము పొందిన వ్యక్తికేగాని 29-11-69 తేది సాయంత్రము 4 గంటల వరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును, అదేరోజున 4-30 గంటలకు హాజరైన కాంట్రాక్టర్ల సమక్షమున సీల్డు టెండర్లు తెరువబడును. ధరావతు డిపాజిట్టు కట్టి, టెండరు ఫారముతో డిపాజిట్టు రశీదు జతపరచవలెను. యితర వివరములకు ఆఫీసు పనిచేయు కాలమునందు తెల్సుకోవచ్చును.

| పని వివరము | ఎస్టిమేటు మొత్తము | డిపాజిట్టు |
|---|---|---|
| (1) లైబ్రేరి—కం—రీడింగ్‌రూమునకు ప్రహారీ గోడ కట్టుట | రు 8100/- లు | రు 5½ లు |

షరా: టెండర్లు తృప్తికరంగా లేవని తోచినయెడల నిరాకరించుటకు సర్పంచు గారికి పూర్తిగా అధికారము కలదు. డిపాజిట్టు చెల్లించిన రశీదు సీల్డు టెండరుఫారముతో జతపరచనియెడల టెండరు నిరాకరించబడును.

—వి. రాఘవేంద్రం, సర్పంచ్, ఇస్కపల్లి గ్రామపంచాయతీ.


---

## ఇజ్రాయిల్ రాజీచర్చలు సరే—
# పాలస్తీనా అరబ్బుల మాటేమిటి?

రష్యన్ సోయుజ్ ప్రయోగానికి ముందు అమెరికన్ల అపోలో ప్రయోగం. మళ్ళీ మరొక అపోలో ప్రయోగం. మళ్ళీ రష్యన్ల ప్రయోగం మరొకటి. ఈ విధంగా పోటాపోటీలతో అంతరిక్షాన్ని అగ్రరాజ్యాలు వెతుకుతున్నవి. ఎందుకో?

భూమిమీద మన బ్రతుకు ఈ రాజ్యాల స్పర్థలవల్ల దుర్భరమవుతున్నది. వీరు కలువుగోలంగా అంతరిక్ష స్థావరాల విషయమై కృషిచేస్తారని వినికిడి. భూమిమీద ఆ కలువుగోలతనం ప్రదర్శిస్తే ఎన్నో సమస్యలు పరిష్కారం కాగలవు.

భూమిమీద వీరు ఆధిపత్యంకోసం పెనుగులాడుతున్నారు. వీరికి దేశదేశాన వందిమాగధులు, వైతాళికులు, భజన పార్టీలవారు వున్నారు. తమ అభిమానుల మాట వినహా రెండవమాటను వీరు వినిప్పరు. ఒకరి తర్వాత ఒకరు నిరంతరం ఈ ప్రచారం చేస్తూవుంటారు.

ఉభయులు కలియబడితే కొంపలు మునిగిపోతవనే భీతి ఉభయులకూ కలిగినందువలన ప్రపంచయుద్ధం రాకుండా పోయింది. స్థానికమైన ఎత్తుకు పైఎత్తుగా, పలుకుబడికై పోట్లాటలు, పక్షాలలో చేరి వాటిని ఎగదోయడం ఇంకా జరుగుతూనే వున్నది. ఇటువంటి రంగాలలో ఒకటి పశ్చిమాసియా.

...

పశ్చిమాసియాలో కల్లోలానికి అగ్రరాజ్యాలే కారకులు. దాని దుష్ఫలితాలను స్థానికులు దీర్ఘంగా అనుభవిస్తున్నారు, అరబ్బులు మరీ ఎక్కువగా బాధపడి పోతున్నారు.

ఇజ్రాయిల్ నిర్మించుకున్న వారితో ఎవరికీ తగాదా వుండనవసరంలేదు. నిజానికి ఈ ప్రాంతంలోకంటె మరొక తావున అటువంటి సృష్టి జరిగివుంటే అందరికి హాయిగా వుండేది.

ఆ ప్రాంతీయులలోకి నల్ల, పచ్చవారిని రానివ్వరు. తెల్లవారికే ప్రవేశం వున్నది. ఇజ్రాయిల్ నిర్మాతలలో అత్యధిక సంఖ్యాకులు యూరప్‌లోని తెల్లయూదులు. వీరు కావురం ఏర్పరచుకుని వ్యవసాయికంగా, పారిశ్రామికంగా వీలుగా వడివున్న ఆస్ట్రేలియా ప్రాంతాలను వృద్ధిచేసి వుండేవారు.

## లోకవృత్తం

తెలువు తెలువులో కలిసేది. ఘర్షణ వుండేదికాదు.

లేదంటే కాలిఫోర్నియా ప్రాంతం అమెరికాలో వున్నది. మన సిఖులు చాలమంది అక్కడ వర్థిల్లినారు. గదర్‌పార్టీ అనే భారతవిప్లవసంస్థకు వీరే మూలస్తంభాలు. ఆ ప్రాంతంలో లేక మరొక ప్రాంతంలో అమెరికాలో కాపురం చేయడానికి యూదులకు వీలున్నది. అమెరికాలో పలుకుబడిగల యూదులున్నారు. అన్నివిధాలా యూరప్‌లో బాధపడిన యూదులకు అక్కడ నివాసం చాలా బాగా వుండేది.

ఐతే యూదులలో ఉన్మాదులు కొందరు, సాధారణులు అనేకులు వున్నారు. ఐనా ఆ కొందరి ప్రభావం ఎక్కువైనది. జియోనిజం, జుడాయిజం అనేవి రెండు మార్గాలున్నవి యూదులలో. మొదటిది వున్మాదసహితం, రెండవది సౌమ్యమైనది.

ఉన్మాదం జయించి, పురాతనంగా తమ పూర్వీకులు పుట్టిన పాలస్తీనాలో 'జన్మభూమి' పునర్నిర్మాణం కావాలనే పట్టుదల కలిగింది. ఐతే పాలస్తీనాలో ఎవరున్నారు? వారి భవితవ్యం ఏమిటి అని ఎవరూ ఆలోచించలేదు.

తమ బ్రిటిష్ క్రిందవున్న పాలస్తీనాలో యూదులకు నివాసానికి ఆంగ్లేయులు స్థానమిచ్చారు. అరబ్బులను తరిమి యూదులు అనేక ప్రదేశాలాక్రమించి, కడకు రాజ్యస్థాపన చేసుకుని, ఇంకా వెలపలినుంచి యూదులను రప్పించారు.

ఈ రాజ్యం వృద్ధికావడానికి అమెరికా సాయం చేసింది. దాని సైనికబలాభివృద్ధికి చెకోస్లోవేకియా (రష్యా పలుకుబడిలోని రాజ్యం) నుంచి ఆయుధాలు వచ్చినవి. అమెరికాతోపాటు రష్యా ఆ రాజ్యాన్ని గుర్తించింది. అంతా కలిసి అన్నివిధాల ఆ రాజ్యాన్ని బలపరచినారు.

ఆ తర్వాత అగ్రరాజ్యాలకు ఆ ప్రాంతంలో ప్రత్యేకంగా 'తమవారు' అనేవారు కావలసివచ్చింది. అది ఆయిల్ ప్రాంతం. కీలక ప్రాంతం. సూయజ్ ప్రాంతం. అనగా అంతర్జాతీయ నీటి రహదారి గలప్రాంతం.

ఆ సమయంలో అరబ్బులను రష్యా అభిమానించింది. అమెరికా ఇజ్రాయిల్ సీమను అభిమానించింది. లోకం ఈ

—తరువాత 10 వ పేజీలో

## 1933 లో గాంధీజీ నెల్లూరు పర్యటన

# గాంధీజీచే నగల దోపిడి!

## స్త్రీలను బంగారువ్యామోహం మానుకో మన్నాడు; కాని మానుకొన్నవారేరీ ?

గాంధీగారి నెల్లూరుజిల్లా పర్యటన విశే షాలనుగూర్చిన 'సిరియల్'ను ఈ వారంతో సమాప్తం చేస్తున్నాము.

వయసులో చిన్నవాణ్ణి. గాంధీగారి ఆనెల్లూరు పర్యటనసమయానికి నేను పుట్టను కూడాలేదు. తర్వాతైనా నేను గాంధీగార్ని చూడనుకూడా లేదు. 1915 లో ప్రారంభ మైన, అంటే దాదాపు 55 ఏళ్ళనుండీ వున్న ఈగాంధీజీ నెల్లూరుపర్యటనల వివ రాలను చెప్పగలిగిన పెద్దలుకొందరు నేటికి సజీవులైవున్నా వారిలోనిపెట్టుకో కుండా నిర్దిష్టంగానైనను పాత స్థానిక పత్రికలు-గ్రంథాలనుండి ఆ వివరాలను సేకరించవల్సివచ్చింది.

1933 లో గాంధీగారు నెల్లూరు వచ్చి నపుడు మన ఆడవాళ్ళ బంగారునగలపై వుండేవ్యామోహం మానుకోవాలంటూ పలు సార్లు పలుసభల్లో హితబోధ చేసివెళ్ళారు.

ఉదాహరణకు బుచ్చిరెడ్డిపాలెంలో 30-12-33 తేది ఉదయం 9-45 గంట లకు 'అన్నగారింటివద్ద' ఏర్పాటుచేసిన స్త్రీల సభకు హరిజనకథ వసూళ్ళకుగా గాంధీగారు విచ్చేసిన సందర్భంలో-తిక్క వరపు కళ్యాణికమ్మ అనే 8 సంవత్సరాల బాలిక ఇంటివద్ద యెవ్వరితో చెప్పకుండానే తన ఎనిమిది బంగారుగాజులను మహాత్ము నికి విరాళంగా బోలిచి యిచ్చింది. ఇంకా కొందరు స్త్రీలు తమమెళ్ళో గొలుసులు, గాజులు, వుంగరాలు మొత్తం 30 సవర లకుపైగా బంగారునగలు మహాత్మునికి సమర్పించారు..........

తర్వాత గాంధీగారు స్త్రీలనుద్దేశించి మాట్లాడుతూ- "నేను మీ అందరి నగలు అడుగుటకొక కారణమున్నది. ఇచ్చిన నగలు తిరిగి చేయించుకోరనే నా వుద్దే శ్యము. నగలు వుండుటవల్ల దుఃఖమునకు, భయమునకు కారణమేగాని, దానివల్ల ఫలిత మేమియుమలేదు. నగలు నగదు రూపముగా వున్నట్లయితే కొంతమందిని పోషించవచ్చును. పూర్వం సీత, సావిత్రి, దమయంతి మొదలగు నగలవల్ల శోభించ బడలేదు......." అని ఉపన్యసించారు- ('స్వతంత్ర' పత్రిక రిపోర్టు).

ఆంధ్ర గ్రంథమాల వారి 'ఆంధ్రలో గాంధీ పర్యటన' అనే గ్రంథంలో గాంధీ గారు ఈ క్రింది విధంగా వుపన్యసించి నట్లున్నది: "...ఇకముందు నగలచే మీ దేహాన్ని యులను అలంకరించవలదనియు; ఇప్పుడు మీ గాజులను, భూషణ ములను నాకు ఇచ్చినదో తిన తిండి కట్టు బట్టయులేని దరిద్రులకు సాయంచేసినవా రగుదురనియు; నిరాడంబరముగ జీవింపు డనియు, తమతమ సోదర సోదరీమణుల

సేకరణ :
**బం. గో. రె.**

వలె హరిజనులనుకూడా ఆదరించుమనియు స్త్రీలకు బోధించెను...".

సభానంతరం శ్రీమతి దొడ్ల దినరుక్మి ణమ్మగారు మహాత్ముడియొక్క చేవ్రాలుతో వారి సందేశం వ్రాసిమ్మని కోరగా- ఫీజు యేమిస్తావు (నగలేమిస్తావు) అనడిగారట. వెంటనే ఆమె మెడలోవున్న 4 సవరల గొలుసును యివ్వగా అప్పుడు గాంధీజీ కాగితంమీద ఏదో నాలుగు హితోక్తులు వ్రాసి సంతకంచేసి యిచ్చారట.

ఈ క్రింది వుదంతంకూడా పేర్కొన తగిందే: -"ఆరోజు సాయంత్రం నెల్లూ రులో రేబాల సోదరులయింట బసచేసి గూడూరుకు వెళ్తూ వారి వృద్ధమాతామహిని చూచుటకు వెళ్ళివుండిరి. అచట ఈ క్రింది సంభాషణ జరిగెను:

గాంధీ: అమ్మా, నన్ను పెంచుకొన రాదూ?

మాత: అక్షేపణ ఏమిలేదు గాంధీజీ.

గాంధీ: నాకడుపు చాలా పెద్దది. నేను కేవలం అన్నంతినేవాడను కాను. బంగారం, నగలు కక్కించి తీర్థంచేసుకునేవాణ్ణి. నాకు అహర్నిశం నగలు కావాలి.

ఆమె కనుసంజ్ఞకాగానే పట్టాభిరామ రెడ్డిగారిపత్ని సుశీలమ్మగారు తన మెడ లోని హారంతీసి గాంధీగారి కర్పించిరి."

నెల్లూరు పురమందిరంలో జరిగిన స్త్రీల సభలో (సాయంత్రం 4 గంటలకు) మహా త్ముడు నగల ప్రస్తావన తెచ్చారు. ఆ సభలో దాదాపు 12 వందల విలువగల బంగారపుగాజులు, ఉంగరాలు, గొలు సులు, కడియాలు కానుకలుగా వచ్చా యట. కొంతడబ్బుకూడా వసూలైందట. ఈ సభలో మహాత్ముడు ప్రసంగిస్తూ ఇట్లా అన్నాడు:

"మీరు ఎక్కువ విలువగల బంగా రపు నగలను యిచ్చినందుకు మిమ్ములను ఆశీర్వదించుచున్నాను. అయితే మీరెవ రును వాటిని వదిలినందుకు చింతించ కూడదు. నగలు యిచ్చినవారికి తగిన ఫలముండును. మనమిప్పుడు చేయుచున్న కార్యము గొప్ప పవిత్రమైనది. ప్రతి స్త్రీ పురుషునికీ బీదలకు సాయముచేయుట విధిగావున్నందున సహాయము చేయుటకు శక్తిగలవారు తమ డబ్బును దగ్గర నిలిపి యుంచుకొనుటకు హక్కులేదు. భగవద్గీ తలో యజ్ఞములు పెక్కు చెప్పబడివున్నవి. ఎక్కువ శ్రమతో కూడిన వాటిని చేయజాలనప్పుడు మనశక్తికొలది బీదవారలకు సాయముచేయు యజ్ఞమును చేయవచ్చును. అస్పృశ్యతను నిర్మూ లించుటకన్నా గొప్పయజ్ఞములేదు. మీరిచ్చిన నగలు వగైరాలను బాధపడు తున్న పేదలకు చెందినట్లు తలచుడు. స్త్రీకి ధర్మాచరణమే శృంగారముగాని అలంకరణములుకాదు. భారత స్త్రీలు తమ శృంగారమును పెంచుకొనగోరిన యెడల వారు తమ నగలధరించుట మానవల యును......."

(ఈ స్త్రీలసభకు వచ్చేముందు నెల్లూరు చిన్నబజారు సమీపంలో వుండే ముత్యాల పాలెం హరిజనుల వుపయోగార్థం ఏర్పర్చ బడిన పఠనమందిరమునకు బహిరంగో త్సవమును గావించిరి. వారికచ్చట హరి జనపాలెంవారు సన్మానపత్రమును, 5

—కొరవ 9 వ పేజీలో



4 తేది ఇందుకూరుపేట సమితి కార్యాలయంలో స్వర్గీయ శ్రీ ఏ. వి. సుబ్బారెడ్డి చిత్రపటాన్ని కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి ఆవిష్క రించి వుపన్యసిస్తున్నారు. వేదికమీద రెవిన్యూమంత్రి తిమ్మారెడ్డి, ఆర్. యల్. రెడ్డి, ఆనం సంజీవరెడ్డి ప్రభృతులు ఆసీనులైవున్నారు.

## ఒక అభిప్రాయం

# "పార్టీలు ఎట్లా తగల బడ్డా ప్రభుత్వాలు దొర్లిపోకూడదు"

ఇతర దేశాలలోవలెకాకుండా మనప్రధా నులను, ప్రెసిడెంట్లను కాగితాలపైన తుడిచివేసుకోగలమనే ఉబలాటము మనవి, కాంగ్రెసు ప్రెసిడెంటుకు, ఇందిరాగాంధికి జరుగుతుండే తీర్మానాల పోరాటము, ఉభయపక్షాలకే కాదు, దేశా నికికూడా ఒట్టాకరము. సిద్ధాంతాలను అరు వుగు ఎత్తిచూపిస్తున్నప్పటికి రాద్ధాంతాలే హెచ్చుగా కనుపడుతున్నాయి. ఇట్టి పరిస్థి తుల్లో మహాత్ముడే బ్రతికియున్నట్లయితే అమరణాంతపు సత్యాగ్రహవ్రతాన్ని అవ లంబించి వుండేవారు. ఇప్పటికి పూజనీ యులూ, అనుభవజ్ఞులూ, స్వార్థరహితులు అయిన వారే ఇట్టి రాజీప్రయత్నానికి, శాంతిస్థాపన యత్నానికి అర్హులు. బహుశ వినోబా ఈ మహత్కార్యానికి పూనుకోవచ్చు.

కాంగ్రెసులోని గజకచ్ఛప పోరాటము వక్కలాటగా ప్రారంభించి మువ్వలాటగా పరిణమిస్తున్నది. కుదిరి కూర్చోలేకుండ లేని స్వార్థపరులైన కాంగ్రెసువాదులు, యాదవులవలె తమ గోతులను తామే త్రవ్వుకుంటున్నారు. వ్రేలి, బాలిమద్దుల సత్యత్వంతో నిండిపోయిన కాంగ్రెసు సంస్థను నామకార్థమై, నిలువ కాళ్ళులేక అధికార పిపాసతో వున్మత్తులైన ఐశ్వర్య వంతుల చేతుల్లో చిక్కుకొని గాంధీతత్వ వాసన కించిత్తయినాలేక నిర్వీర్యమై కాగుట కాగించుట కాంగ్రెసుకు జరగాకు విరుద్ధముకాదని, ఇద్దరుదారులకూడా అవ సరముకాదని సిగ్గులేక వాదించి తీర్మా నించే యీరోజుల్లో ఎవరు కాంగ్రెసువారు? ఎవరుకాదు? ఓట్లకు ఉపయోగించుకొనే గాంధిమహాత్ముని పేరు మన వ్యక్తుల్లోకు ఉన్న విలువకు బదిని నిలవుకొనటకు అక్కరకురాకపోయె. నిజస్థితిలోను, జన సామాన్యపు అంతటోను సంబంధములేక


**శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య**

కాంగ్రెసు ప్రెసిడెంటుగాని, పార్లమెంటు లోని కాంగ్రెసేతర బలగాలపైన ఆధార పడ్డ ప్రధానిగాని చాలకాలము తమ పద వులను నిలవుకోలేరు. రూల్సు, నియమా వళి, లోగడతీర్పులు కోర్టుల్లో నిలవగలవే కాని ప్రజల ద్వారా ఆగలేవు. అందువల్లనే 1951 నుండి నేటివరకు కల్యాణవంతులకు దిగి వచ్చిన కాంగ్రెసు; మారురూపువడి గుర్తు పట్టుటకు వీలులేక వికార స్వరూపాన్ని దాల్చి మరణబాధలను అనుభవిస్తుంటేది.

భారత ప్రధానిని తీర్మానాలతో తీసి వేసే ప్రయత్నము హాస్యాస్పదము; దేశా నికి కళంకము, కదంబకు హానికరము; మన ఉనికికే ప్రమాదకరము. ఈ ప్రమా దాన్ని నోరుతెరిచి వ్రజలు పసిపెట్టలేకపోవ డమే మరింతప్రమాదము. అందుకు మన సరిహద్దుల్లో పార్టీలంతా కలహాలతో చీలి పోయి, అశాంతిప్రబలి, దౌర్జన్యము విలయ తాండవము చేయుచున్న చీనా, పాకిస్థాను దేశాలు నిదర్శనము.

గ్రహచార వశాత్తు కాంగ్రెసుప్రభుత్వం పడిపోయినదనుకోండి. మరువాటిమండి మనదేశపుగతి ఏమవుతుందో యోచించు కోవలసిన సమయమిది. జాతీయంగా నైనా కాంగ్రెసుతో తూగగలపార్టీ మరి యొకటి వుంటే పరవాలేదు. అట్టిది లేక పోయె. కాంగ్రెసువాదులు, గోతివద్ద కని పెట్టుకొనియుండే నక్కలవలె కాచుకొని

—కొరవ 9 వ పేజీలో

నాణ్యత, దారుఢ్యము, మన్నికతో కూడిన
పశువుల కొట్టముల
నిర్మాణానికి

SANKAR
I C
CEMENT

**శంకర్ సిమెంటు**

ఇండియా సిమెంట్స్ లిమిటెడ్, మద్రాసు-2. ఫ్యాక్టరీలు శంకర్ నగర్, శంకరి

Criterion ICT 2223




# సమితుల్లో ద్వంద్వపాలన-ప్రెసిడెంట్లు-బి. డి. ఓ. ల మధ్య సంఘర్షణలు!

కనిగిరి సమితి వ్యవహారాన్ని గూర్చి గతవారం వ్రాసాము. తర్వాత 6 తేదీనాటి సంఘటనను గూర్చి పూర్తిగా వినడం జరిగింది.

ప్రెసిడెంటు- బి. డి. ఓ. ల మధ్య విభేదాలకు అంతకుముందున్న కారణాలేమిటో మాకు తెలియదు. కాని 6 తేది జరిగిన సిబ్బంది సమావేశంలో బి. డి. ఓ. ప్రవర్తన మాత్రం గర్హనీయమని తెలిసినదానిని బట్టి అనుకోవలసి వస్తున్నది. ప్రెసిడెంటు ప్రోగ్రెసివ్ అసిస్టెంటును రిజిష్టర్ వ్రాయమన్నారట. బి. డి. ఓ. వ్రాయవద్దని ఆజ్ఞాపించారట; దానిపై అతను వ్రాయడానికి జంకినాడట. ప్రెసిడెంటే పుస్తకాలు తీసుకున్నారట. ఒకటి రెండు అంశాలకు సంబంధించి ప్రెసిడెంటు వ్రాయించడం, బి. డి. ఓ. పెద్దద్వంగా జవాబు చెప్పడం జరిగిందట; మధ్యలో బి. డి. ఓ. ప్రెసిడెంటు వద్దవున్న పుస్తకాలు లాక్కొని, మీటింగు అయిపోయిందని, అందరూ వెళ్లవచ్చునని ప్రకటించి, తాను వెళ్ళిపోయారట. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రెసిడెంటు ఏమీ పురేకపడలేదు; తొందరపడలేదు; సమావేశానికి హాజరైన సిబ్బందిని పొయ్యేట్టుంటే పొమ్మన్నారు; కాని ప్రెసిడెంటు పొమ్మంటేనే పోతామని వాళ్లుచెప్పడం జరిగిందట. ఇదీ సంగతి.

ప్రెసిడెంటు- బి. డి. ఓ. ల ఘర్షణ ఇప్పుడే ప్రారంభమైందికాదు; కనిగిరిలో మాత్రం సంభవించిందీకాదు. పంచాయతీ రాజ్యంతోకూడా పుట్టిన తెగులిది. ఈ విభేదాలవల్ల, ఈ ఘర్షణలవల్ల ఎన్నో సమితులు అల్లరిపాలైనవి; రభసపట్టినవి. ప్రెసిడెంట్లు- బి. డి. ఓ. లు కలిసి ఎక్కడా కొట్టుకున్నట్లు వినలేదుకాని, ఇక జరగవలసినవన్నీ జరిగాయి. ఆఫీసు రెండైపోతుంది; ప్రెసిడెంటు బి. డి. ఓ. కు కాగితాలు పంపవద్దంటాడు; ప్రెసిడెంటుకు ఏ ఫైలూ చూపకూడదని బి. డి. ఓ హుకుం జారీ చేస్తాడు; ప్రెసిడెంటుకు సంబంధించిన సిబ్బంది బి. డి. ఓ. సిబ్బందితో పలకరు; బి. డి. ఓ. కు సంబంధించిన ఉద్యోగులు ప్రెసిడెంటు మనుషులతో పలకరు. ఈయన వేసిన ఆర్డరును ఆయన కాన్సిల్ చేస్తాడు; ఆయన వేసిన ఉత్తరువును ఈయన రద్దుపరుస్తాడు. ఈముసుగు యుద్ధంలో సమితిపాలన గబ్బుబట్టిపోయినా, కొందరు ఉద్యోగులు తదితరులు మాత్రం లాభపడుతుంటారు. రాజకీయ ముఠాలతోనే పంచాయతీరాజ్యాలు నరకకూపాలైపోయాయనుకుంటుంటే; ఈ ద్వంద్వపాలనతో మరీ దుర్భరమైపోతున్నాయి. ఎన్ని రభసలు రాద్ధాంతాలు జరిగినా,

—కొరవ 8 వ పేజీలో

## ఒంగోలు వార్తలు

# పదేళ్లనాటి పరువు నష్టందావాలో పత్రికకు ఇప్పుడు జరిమానా!

ఓ యబ్బ 1958-59 లో జరిగిన వ్యవహారమిది. స్థూలంగా దావా అంశాలివి.

అప్పటి ఒంగోలు మున్సిపల్ చేర్మెన్ శ్రీ తాతా లక్ష్మీనరసింహస్వామి వురఫ్ చినకన్నయ్య, వారి సోదరులు చినవెంకట సుబ్బయ్య శెట్టి, వీరరాఘవస్వామి (అనగ వ్యాపారస్థుల)- వీరు ఈ దావాలో వాదులు. ఈ వాదుల కంపెనీ 1958 లో ఒంగోలులో కంట్రోల్డ్ క్లాత్ స్టాకిస్టుగా నియమింపబడింది.

ప్రతివాదులైన చంద్రా అండ్ కో పార్టనర్ గట్టుపల్లి వెంకటసుబ్బయ్యగారు సదరు స్టాకిస్టుకొరకు ప్రయత్నించి పూర్తిగా విఫలులైనారు. ఈ కక్షతో వెంకట సుబ్బయ్యగారు 'వాహిని' పత్రికలో- వాదుల కంపెనీ దివాలాకంపెనీ అనీ, బ్లాక్ మార్కెట్ చేసేవారనీ, టి. కె. మంత్రిని వెంకట్రామాగారికి లంచమిచ్చి వారి సహాయంతో స్టాకిస్టులుగా నియమింపబడ్డారని మొదలైన వివరాలతో వార్త ప్రకటన ముద్రించారనీ, అది తమకు అవమానకరమైంది గనుక సదరు చంద్రా అండ్ కో పార్టనర్ వెంకట సుబ్బయ్య, వాహిని పత్రిక అప్పటి ఎడిటర్ మీద ఒంగోలు అడిషనల్ సబ్ కోర్టు కోపరువుగా 20 వేలు, 10 వేలరూపాయలకు ఓ. ఎస్. 7/59, 14/59 పరువునష్టందావాలు తెచ్చారు వాదులు.

సబ్‌జడ్జి ఎం. గోపాలాచార్యులుగారు సదరు కేసులను విచారించి పూర్తి ఖర్చులతోసహా 6 వేలు, వెయ్యిరూపాయలకు డిక్రీయిస్తూ యిటీవల తీర్పుచెప్పారు.

• • •

కొరిశపాడు మునసబు వల్లంరెడ్డి నాగిరెడ్డి ప్రభుత్వ శిస్తు షుమారు 195 రూపాయలు దుర్వినియోగం చేశాడనే నేరంక్రింద 12 తేది ఒంగోలు అడిషనల్ మున్సుబు మాజిస్ట్రేటు శ్రీ టి. వి. నారాయణరావుగారు 6 నెలలు కఠినశిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఎ పి పి బి. బ్రహ్మానందంగారు వాదించారు.

• • •

—కొరవ 11 వ పేజీలో



మంజా ఇండస్ట్రియల్ వర్క్సువారి టిన్నుల ఫ్యాక్టరీని ప్రారంభించి అందు తయారవుతున్న వివిధ సైజుల టిన్నులను సందర్శిస్తున్న కేంద్రమంత్రి శ్రీ రఘునాథరెడ్డి, ఆయన ఎడమప్రక్క నున్నవారు మేనేజింగ్ పార్టనర్ శ్రీ పి. వేణుగోపాలరెడ్డి, చిత్రంలో ఎడమవైపుకొనన వున్నవారు శ్రీ పన్నెం శ్రీనివాసులురెడ్డి.

# నెల్లూరులో టిన్నుల ఫ్యాక్టరీ

## ఉన్న ఒక్క ఇండస్ట్రియల్ ఎస్టేటు ఎదుగు బొదుగులేక అఘోరిస్తుంటే జిల్లాకొసన మద్రాసువాళ్లకోసం మరో ఎస్టేటా?

నెల్లూరు దర్గామిట్ట ఇండస్ట్రియల్ ఎస్టేటువైపు చూచినప్పుడల్లా ఎప్పుడూ దిబూసిగా కనపడుతుంటుంది. కనీసం ఇరవైముప్పయి ఫ్యాక్టరీలతో కళకళలాడుతుండాల్సిన ప్రాంతం ఎప్పుడుజట్టినా ఆ రెండుమూడు యూనిట్లే వస్తేనుంటాయి. ఒకటి రెండేళ్ళపాటు కాస్త వుధృతంగానే పనిచేసిన ఎస్. వి. ఇండస్ట్రీస్‌ వారి పాలిథిన్ ఫ్యాక్టరీమూతబడి ఆరునెల్లు కావస్తున్నది. ఈ మధ్యకాలంలో మరేదీ ఎక్కిరాలేదు. మన ఇండస్ట్రియల్ ఎస్టేటు మొత్తంమీద కావగ్రస్తమైనట్లే వుంది.

చదువు సంధ్యలున్న ధనాఢ్యులైన కుర్రకారు యువకులు చాలమంది జిల్లాలో ఎక్కివస్తున్నారు. గోళ్ళు గిల్లుకుంటూ కార్లలో క్లబ్బుచుట్టూ తిరుగుతూ వారు ఒథమైన నిర్వ్యాపారకతను ప్రదర్శిస్తుండటంవల్ల ఈ పారిశ్రామిక కృషిలో పాల్గొనలేక పోతున్నారు. ఈ ఆలోచన లేదీ వారికిరావటంలేదుమరి. ప్రభుత్వమూ వారినీ కృషిలో భాగస్వాములుగా చేయలేక పోతున్నది. ఇదీగాక మరో చోద్యంకూడా పొరటి కనపడుతున్నది. నెల్లూర్లో ఇప్పుడుండే ఫ్యాటోర్స్ వంటి వాటితోపాటా చిన్నతరహా ఫ్యాక్టరీల్లో మెషీన్లు ఆపరేట్ చేసేందుకు ఇంజనీరింగ్ మెకానిక్కులు పి పంజాబ్, బెంగాల్ నుండో రావల్సి వస్తున్నదేకానీ స్థానిక ఇంజనీరింగ్ డిప్లొమా హోల్డరు యీ వ్యవహారాల్లో ప్రజ్ఞను ప్రదర్శించలేక పోతున్నారు. ఇట్లా మన పారిశ్రామిక జడత్వానికీ, ఇండస్ట్రియల్ ఎస్టేట్ల స్తంభనకూ ఎన్నో కారణాలు కనపడ్తాయి.

ఈ నిరసమైన ఇండస్ట్రియల్ వాతావరణాన్ని చీల్చుకుని అప్పుడప్పుడూ వొక్కొ కొత్తఫ్యాక్టరీ అవతరిస్తుంటుంది. ఇట్లా నెల్లూరు దర్గామిట్ట ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో కొత్తగా అవతరించినది 'మంజా ఇండస్ట్రియల్ వర్క్స్'. కమవరపుపాడు, శ్రీ పొన్నపోలు వేణుగోపాలరెడ్డి పార్టనర్ కల్పి స్థాపించిన టిన్నులు తయారుచేసే ఫ్యాక్టరీ ఇది.

ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఇప్పుడు కొద్దిగా కలకలమే కనపడుతున్నది ఈ టిన్నుల ఫ్యాక్టరీతోపాటు వెనారాయణయ్యగారి కోన్సుఫ్యాక్టరీ, పొమ్మిన సుబ్రహ్మణ్యంగారి ప్లాస్టిక్స్ ఫ్యాక్టరీలు నిర్మాణాలు పూర్తయి సిద్ధంగా వున్నాయి. ఇక ఈ ఎస్టేటుకు ప్రక్కనే షుమారు కోటి రూపాయల పెట్టుబడితో ఓబు రెడ్డిగారి 'డ్రయిబ్యాటరీసెల్స్' ఫ్యాక్టరీ పొరటిత్వర లోనే రాబోతున్నదంటున్నారు. ఎట్లయితేనేం ముందు ముందు కొన్ని ఫ్యాక్టరీలు ఏర్పడేటట్లే వున్నాయి.

మొన్న 7 తేది రాత్రి కేంద్ర మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి యీ మంజా టిన్నుల ఫ్యాక్టరీకి లాంఛనంగా ప్రారంభోత్సవంచేశారు. రాష్ట్ర మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. స్టేట్ బ్యాంకు మద్రాసు అధికారి శ్రీ కళ్యాణసుందరంకూడా సభలో పాల్గొన్నారు, అంటే-ఈ యూనిట్‌కు స్టేట్ బ్యాంకువారి

—కొరవ 11 వ పేజీలో


### నరసాపురం సబ్ కోర్టులో

E. P. No. 203 of 1968 in O. S. No 26 of 1967.

అత్యం సుబ్బయ్యగారి అన్నసత్రం, ఎండోమెంటు, పాలకొల్లు, represented by its manager అత్యం సుబ్రహ్మణ్యం—వాది/డి. హో.

సానబోయిన వెంకటరెడ్డి వగైరాలు —ప్రతివాదులు/జె. డెట్టర్సు.

ఈ నెంబరులో ప్రతివాదులు (జె. డెట్టర్సు) కాం ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి 26-11-69 తేదిన పగలు 10-30 గంటలు లగాయతు నరసాపురం సబుకోర్టువారి వలన యాలము జరుపబడును.

ఆస్తి వివరము:-

పశ్చిమగోదావరిజిల్లా, నర్సాపురం తా॥ నర్సాపురం సబ్ డి. లో చేరిన, చినమామిడిపల్లి గ్రామం తాలూకు 1-వ ప్రతివాదికి హక్కు భుక్తములుగల

(1) జిరాయితీ పల్లం R. S. నెం. 152 రు పూరా, య 6-11 సెంట్లు 2-45-43 దం మీటర్సు.

(2) పాలకొల్లు సబు డి॥ లో చేరిన, వల్లూరుశివారు దిరుసుమర్రు గ్రామం తాలూకు జిరాయితీ పల్లం R. S. నెం. 128/3 రు పూరా, య 2-04 సెంట్లు, 0-82-29 దం మీటర్సు.

(3) నర్సాపురం సబ్ డి॥ లో చేరిన, నరిశల్లి గ్రామం తాలూకు 2-వ ప్రతివాదికి హక్కు భుక్తములుగల జిరాయితీ పల్లం R. S, నెం 242/2 రు య 2-12 ట్లులో య 0-36 ట్లుకు హద్దు :- [తూ] కట్టా వెంకన్న వగైరాలభూమి [ద] ఈ ప్రతివాది తాలూకు భూమి [ప] కట్టా నారాయణస్వామి భూమి [ఉ] గంపా వెంకటసుబ్బమ్మ భూమి. యీ హద్దులమధ్య య 0-36 సెంట్లు, 0-14-52 దం మీటర్సు.

(4) టిటో గ్రామం తాలూకు జిరాయితీ పల్లం R. S. నెం 242/2 రు య 2-12 సెంట్లులో య 0-23 సెంట్లుకు హద్దులు:- [తూ] పంటబోదె [ద] ఈ నెంబరులో నారాయణస్వామి వారాభూమి [ప] ఈ ప్రతివాది తాలూకు భూమి [ఉ] కట్టా వెంకన్న భూమి. యీ హద్దుల మధ్య య 0-23 సెంట్లు, 0-9-27½ దం మీటర్సు.

(5) టిటో గ్రామం తాలూకు జిరాయితీ పల్లం R S. నెం. 242/3A రు య 1-04 సెంట్లులో తూర్పువైపు భూమికి హద్దులు:- [తూ] పంటబోదె [ద] మురాల నరసింహాలు భూమి [ప] ఈ నెంబరులో నారాయణస్వామి భూమి [ఉ] కట్టా నారాయణస్వామి వగైరాల భూమి ఈ హద్దులమధ్య య 0-52 సెంట్లు, 0-20-97½ దం మీటర్సు

మొత్తం:- య 9-26 సెంట్లుభూమి, గ్రామాదిక సమస్తహక్కులుసహా.

—జి. వి. కె. రామారావు, డిక్రీహోల్డరు అడ్వకేటు

# నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

## 10 పదున్ల వర్షం!

స్వాతి విశాఖకార్తెలు వదులుకొని, అనూరాధ అదరగొట్టింది! 20 తేది ఒక్కరోజే-అంటే పగలు, రాత్రి కల్పి-226 మి.మీ., అంటే సుమారు 9 పదున్ల వర్షం కురిసింది. 19 తేది ఒక్క పదును. మొత్తం ఈ రెండురోజుల్లో పదికిపదున్ల వర్షం కురిసింది. ఈరోజు (21 తేది) వర్షం లేదు కాని, మబ్బులు దలిగాలిమాత్రం వున్నది.

గూడూరులో కూడా పదిపదున్ల వానే. చుట్టూవున్న పిర్ల వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. గూడూరు నుంచి మద్రాసు తిరుపతికిన్ని, రాకపోకలు లేవు. నెల్లూరు - గూడూరు మధ్యకూడా రోడ్డు రాకపోకలు బంద్ అయినవి. గూడూరువద్ద నేరెళ్ళవాల్వ-కండ్రేనిమధ్య రెండు బస్సులు చిక్కుబడిపోయినట్లు తెలుస్తున్నది. గూడూరు ఇంచార్జి సబ్ కలెక్టరు శ్రీ పి. వి. మల్లిఖార్జునయ్యగారితో తిరిగి వచ్చిన మా విలేఖరి అంతా జలమయంగా వున్నదని ఫోనుచేశారు.

మన గ్రాండ్ ట్రంకురోడ్డులో ప్రతి వానకూ యీ రాకపోకల దిగ్బంధనం అన్యాయంగా వుంది. పేరుకు గ్రాండు ట్రంకురోడ్డు, ఎంత సిగ్గుచేటు.

ఈ వర్షానికి మొన్న తెగిన చెరువులకు వేయబడిన రింగ్ బండ్లు చాల తెగిపోయినట్లున్నాయి. గ్రామ గండ్ల వార్తలుకూడా బలంగా రాబోతాయి. మొత్తానికి ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి ఆపేదు ఏదో అరిష్టం వున్నట్టుంది.

## ఢిల్లీ చలో!

గతవారం వ్రాసి అచ్చుకాకుండ నిల్చిపోయిన ఒక వార్తాశీర్షిక- "అర్. డి. అర్. ఢిల్లీకి పోలేదు" అని ఈ వారం దానిని "అర్. డి. అర్. ఢిల్లీకిపోయ్యాడు" అని మార్చవలసి వస్తున్నది.

అంతరాత్మ ఏమిచెప్పినా, అధికారంలో వున్న వారి అడ్డ అనల్ల మరియం గదా! ముఖ్యమంత్రి రాకతప్పదన్నాడు; దశరథ రామరెడ్డిగారు పోకతప్పలేదు. రేపు ఎల్లుండి జరిగే ఇందిరమ్మ ఎ. ఐ. సి. సి. లో పాల్గొంటారా? ఆమెకు జై కొడతారా? ఢిల్లీ చేరిన తర్వాతగాని తనవైఖరి బహిరంగంగా తేలదన్నాడు శ్రీ దశరథరామరెడ్డి. అంతరాత్మను నెల్లూరులో పెట్టిపోతేంచె, అర్. డి. అర్. ఢిల్లీలో తన నిజాభిప్రాయానుగుణంగానే నడచుకుంటారు!

మంత్రి శ్రీ అనం వెంకటరెడ్డి 18 తేదీ నెల్లూరుకు వచ్చివుండి, 20 తేది తి. తి. ఎక్కాడు ఢిల్లీకి! మళ్లీ 25 తేది నెల్లూరుకు వస్తారట.

## కోవూరు అవిశ్వాసం

తి. కాం. వర్గీయులు కోవూరు సమితి అధ్యక్షుణ్ణి అవిశ్వాసంతో దించలేకపోయారు కాని; ది. వ వర్గీయులు కోవూరు పంచాయతీ అధ్యక్షుణ్ణి మాత్రం అవిశ్వాసతీర్మానం తెచ్చి దించివేశారట. 14 తేది సమావేశానికి 15 మంది సభ్యుల్లో 11 మంది హాజరు కాగా, అవిశ్వాసతీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడిందట. దీని అధ్యక్షుడు శ్రీ వేమారెడ్డి జానకిరామరెడ్డి.

## ఎరువుల దగా!

కావలిలో పెద్ద ఎరువుల దగాజరిగిందంటున్నారు. పాటస్ సూపర్ఫాస్పేటు, మిశ్రమ ఎరువులపేరుతో మట్టి మషాణం అమ్మబడినవంటున్నారు. అంతా అవ్యవేకమట. విచారించి చెప్తాము. గతంలో మార్కెటింగ్ సొసైటి దగా ఫాకటి జరిగిన వైనం పాఠకులకు తెల్సు.

## కల్లు కేకలు!

టవుణహాలు జనసమ్మర్దంగా వుండే పెళ్లిళ్ల కాలోలు వనుకున్నాము. ఒక మిత్రుడు ఆ నందతినిచూచి గాంధీ శతజయంతి వుత్సవం కాలోలు వన్నాడు. కాని తీరా విచారిస్తే కల్లు అంగళ్ల పాటలట- జిల్లా వ్యాప్తంగా నాయకులు, వుపనాయకులు, గ్రామ పెత్తందార్లతోసహా పాటదార్లు వేనకవేలు మూగివున్నారు. జోరుగానే వున్నట్టుంది పాటలు; జిల్లా మొత్తంమీద 1½ కోట్లరూపాయలైనా రావచ్చునంటారు. కల్లు కూ పారాయికి పెద్దవాళ్లు లెక్కర్లకు కల్పి.

## కాలేజీల గొడవలు

పరీక్షల రెక్యులేషన్లు మార్చాలనే నినాదంతో కాలేజి విద్యార్థులు మళ్ళీ సమ్మెకు దిగారు. వి. అర్. కాలేజి 24 తేదిదాకా, కావలికాలేజి 1 తేదిదాకా మూతబడ్డాయి విద్యార్థులకు నచ్చచెప్పే పెద్దలే కరవయ్యారు.

యు. జి. సి. స్కేల్సు వచ్చిన తర్వాత కాలేజి లెక్చరర్ల జీతాలగొడవలు అధికమయ్యాయి. రెండుమూడేళ్ళనుండి యీ సమస్యలు తెమలకుండా నానుతూవచ్చాయి గ్రాడ్యుయేట్లు స్థానంనుండి పోటీచేస్తున్న వాకాడు జనార్దనరెడ్డి కనపడ్డంతో అయన్ను పట్టుకున్నారు. హైద్రాబాదు విద్యాశాఖాధికారుల వద్దకు రాయబారంవెళ్లారు మొన్న 12, 18 తేదుల్లో నెల్లూరు కాలేజి తరపున పట్టాభిరామరెడ్డి వగైరాలు కల్పి జనార్దనరెడ్డి. విద్యాశాఖాధికారులతో తనకున్న పలుకుబడి, పరిచయాలనంతా వుపయోగించి రాయబారం నెరపి జయప్రదమునా చర్చలు జరిపి వాతావరణం కాస్త సుముఖపర్చి వచ్చారు. ఈ సమస్యలు ఒక కొలిక్కి వచ్చినట్లున్నాయి. లెక్చరర్లకు కావల్సింది వాళ్ళ కోర్కెలు తీరేడం, జనార్దనరెడ్డికి కావల్సింది ఓట్లు. రెండూ ఫలించినట్లేనేమో!

## వేదం మెమోరియల్

మహావండితులు శ్రీ వేదం వెంకటరాయశాస్త్రిగారి మెమోరియల్ నెల్లూరులో ఏర్పరిచా నె. కొస్సేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఒక జి. ఓ. పాసుచేసి, డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతన, నెల్లూరు డి. ఇ. ఓ. కన్వీనరుగా వొక కమిటీని కూడా నియమించింది. ఆయన వ్యక్తిగతంగా టౌనుహాల్లో వొకచిన్న మందిరం నిర్మించడం వుచితంగా వుంటుందేమో. అర్. ఎల్. రెడ్డిగారు ఈ కమిటీలో సభ్యుడు గాబట్టి అందుకు అంగీకరించగలరేమో.

## విద్యార్థి బహూకృతులు

కె. పురుషోత్తమరావుగారి స్మారక కల్చరల్ సెంటర్ పక్షంగా, 500 రూపాయల 'గోత' స్కాలర్‌షిప్పును వి. ఆ. డబ్ల్యు. కాలేజి విద్యార్థినులు భారతి, కృష్ణవేణమ్మ; వి. అర్. కాలేజి విద్యార్థులు ఎం. సుధాకరరెడ్డి, వి. రామకృష్ణప్రసాద్‌లకు పంచారు.

## అర్. టి. ఓ.

విద్యుచ్ఛక్తి శ్రమదాన కృషిగా వాయదుపేట సబ్‌స్టేషన్ నుండి ట్రాక్టరులో ట్రాన్సుఫార్మర్ తెస్తుంటే అర్. టి. ఓ. గారు పట్టుకొని, నిర్దాక్షిణ్యంగా, విచక్షణారహితంగా కేసుపెట్టి అపరాధం వసూలుచేశారని, లబోదిబోమంటూ గునుపాడుగ్రామస్తులొకరు వ్రాస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి అప్పటికి 20 రోజులైందట; గ్రామానికి విద్యుత్ సరఫరా లేదట; వూర్లోకి లారీపోదట-ఈ బాధలన్నీ మొరపెట్టుకున్నా వినలేదని వారి ఆవేదన. అర్. టి. ఓ. గారు ఏమిచెప్తారోమరి.

అర్. టి.ఓ. కఠినుగానే వున్నట్లున్నాడు. అన్నివిషయాల్లో వున్నాడా అనేది విచారించి తెలిసికొనవలసిన సంగతి.

## బదలీ-నిలుపుదల

మన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ జైనుల్లా బుద్దీన్ చిత్తూరుకు బదలీ అయినట్లు ఒకరోజు పత్రికలోవచ్చింది. మరురోజు ఆ వుత్తరువు నిలుపబడినట్లు వచ్చింది. ఏమిటో కథ?

జైనుల్లాబుద్దీన్ గారికి బదలీ రావడం, రద్దుగావడం ఇది మూడవసారి అనుకుంటాము.

## విద్యుచ్ఛక్తి బిల్లులు

ఏదోఒక వూళ్లో విద్యుచ్ఛక్తి బిల్లుల డబ్బు ఆ హెల్పర్‌దగ్గర కాబోలు ఇచ్చారట; అది జమపడలేదు; చెల్లించినవారి కనెక్షన్లు తీసివేయబడ్డాయి. మొత్తం చిన్నది కాదు; వేలు. రసీదులు గిసీదులు లేవు కాబట్టి చెల్లించినట్లు రుజువుకాదు.

అందువల్లే బిల్లులు నెల్లూరులో అఫీసులో చెల్లించి రశీదు తీసుకోవడంగాని, ఎం. ఓ. ద్వారా పంపడంగాని; లేక హెల్పర్లు గిల్పర్లదగ్గర యిచ్చినా రసీదు తీసుకోనిదే ఇవ్వవద్దని- ఎ. ఇ. శ్రీ మునిరెడ్డిగారు హెచ్చరిస్తున్నారు.

## యునైటెడ్ ఎక్స్‌రే

మన డాక్టర్ 'సింహాలు' (అంటే లయన్సు క్లబ్బు డాక్టర్ల త్రయం) ఏ మధుసూదనశాస్త్రి, జె. ఈశ్వరయ్య, ఎ. వి. యన్. రామమూర్తిగారలు కలిసి సహకార పద్ధతిన నెల్లూరు ట్రంకురోడ్డు సెంట్రల్‌బ్యాంకు ఎదురుగా ఏర్పాటు చేసిన 'యునైటెడ్ ఎక్సురే క్లినిక్, డయాగ్నస్టిక్ సెంటర్'కు ఇటీవల లాంఛనంగా మేయర్ జె. ఎల్. రావుగారు ప్రారంభోత్సవంచేశారు.

పేదసాదలకుకూడా ఈ కేంద్రం దయార్ద్రహృదయంతో వుపకరించాలని మా ఆకాంక్ష. డాక్టర్ల త్రయానికి మా శుభాకాంక్షలు.

## ధాన్యం ధరలు

మార్కెట్ చాల మందంగావుంది. ధాన్యం కొనేవారే కనబడటంలేదు. ఈరోజు ధరలు:

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పుట్టి | 680-00 |
| దొంగనంబర్లు | | 520-00 నుండి 550-00 వరకు |

# నెల్లూరులో మరో హత్యా!

## తనస్వేచ్ఛకు అడ్డులేకుండా వృద్ధురాలైన తన సవతితల్లిని భర్తలేని సమయంలో తల పగులగొట్టి చంపింది ఒక అధికారి రెండవభార్య!

రెండునెలలు పూర్తికాలేదు, శ్రీలంకాకాల చెమాజాస్పోటరు శ్రీమతి శేషాచలం హత్యజరిగి. అంతలోనే మరోహత్య- లేవలేని వృద్ధురాలి హత్య! అది ఎంత సాహసోపేతమైనదో, ఎంత అసాధారణమైనదో, ఎంత దారుణమైనదో; ఇదీ అంతకంటే గుండెలుదీసినది, లోకవిరుద్ధమైనది, మహాఘోరమైనది!

ఆ సందర్భంలో భార్యను భర్త హత్య చేశాడంటే; ఈ సంఘటన తనసవతితల్లిని ఒక అధికారి రెండవభార్య చంపిందనేది. దాని పర్దేశ్యమేమిటో స్పష్టంగా తెలియదు. దీనికిమాత్రం తన స్వేచ్ఛకు అడ్డులేకుండా ఈ ముదుసలిపీడను విరగడ చేసుకోవాలన్న క్రూర మనస్తత్వమే కారణమట అయివాపోనుపోను మనుషులు రాక్షసులై పోతున్నారు; మానవత్వం మంటగలసి పోతున్నది.

గ్రంధి సూర్యప్రకాశరావుగారు స్పెషల్ ఎ. సి. టి ఓ గా నెల్లూరుకువచ్చినాలగుమాసాలు కాబోలు అయింది. పెన్నానదివద్ద వున్న చెక్‌పోస్టు అధికారి. ప్రస్తుతం కనిగిరికికాబోలు బదలీఅయి, అక్కడ చేరకుండా సెలవుపెట్టి స్వస్థానం రాజమండ్రికిపోయివుండినాడట. ఈయనకు 52 ఏళ్ల వయస్సు. మొదటిభార్య చనిపోయింది; ఆమెవల్ల ఆరుగురు సంతానం. ఏనిమిదేళ్లక్రితం అమలాపురానికి చెందిన సత్యవతిఅనే పాతికేళ్ల యువతిని వివాహమాడాడు; ఆమెకు ఒక ఆడపిల్ల. ప్రకాశరావు ఈ రెండవభార్యతోనూ; మొదటిభార్య తల్లి మహాలక్ష్మమ్మ, మొదటిభార్యబిడ్డలతో సంతపేటలోని అంజనేయస్వామి గుడివీధిలో కాపురముంటున్నారు మొన్న 18 తేది మధ్యాహ్నం ఆ ప్రకాశరావు రాజమండ్రి పోయివున్న సమయంలో, సదరు వృద్ధురాలు మహాలక్ష్మమ్మతల పగులగొట్టబడి, అస్పత్రిలో ఆగాత్రి మరణించింది

70 ఏళ్ళవయస్సు. జవసత్వాలుడిగి కాటికి కాళ్ళుచాపుకొని వున్న ఈ వృద్ధురాలు ఎందుకు ఇంత దారుణంగా చంపబడినట్లు? ఇంట్లోవున్న సత్యవతి ఇంటుందటగదా: ఒక అపరిచిత వ్యక్తివచ్చి నా భర్త రూ. 50/- లు తెమ్మన్నాడని అడిగాడు. అయ్యగారు ఎక్కడున్నారని ప్రశ్నించాను. చెక్‌పోస్టువద్ద వున్నారని చెప్పాడు. అయితే అయనవద్ద దీటి తెమ్మన్నాను. అతనిదగ్గ ఏదో క్రాగినవాసన కొట్టింది. ఆ వానినకు వాడు వాళ్ళు తిరిగి దావమీద కూర్చున్నాను. తెప్పరిల్లుకొని లేచిచూచేసరికి మహాలక్ష్మమ్మ రక్తం కారుతూ కూర్చొని వుండినది. యిరుగు పొరుగువారిని కేకేశాను ఆమెను తీసుకొని పోయి అస్పత్రిలో చేర్పించాము. చనిపోయింది- ఈ విధంగా చెప్పిందట శ్రీమతి సత్యవతి.

ఈ సంఘటన జరిగి నప్పుడు చనిపోయిన మహాలక్ష్మమ్మ వద్దగాని సత్యవతి వద్దగాని దాదాపు ఏడెనిమిదివేలు విలువచేసే నగలుండినాయట. అవేమి పోలేదు. ఇంట్లో మరే వస్తువూపోలేదు. అటువంటప్పుడు ఇది దొంగతనం కోసం జరిగిన హత్యగా వుండదనే నిర్ణయానికి వచ్చింది పోలీసు. సత్యవతి చెప్పింది అబద్ధమనే అభిప్రాయానికి కూడా వచ్చింది.

అయితే ఈ హత్య ఎందుకు జరిగినట్లు? ఎవరు చేసినట్లు? పోలీసు విచారణలో తేలిన కథనమే వాస్తవమైతే గుండెలను మెద్దుబారించే పరమవ్యక్తిక వృత్తాంతమే అవుతుంది. ఈ సత్యవతి యువతి, అందగత్తె; ఆమెకు భర్తకుమధ్య 27 ఏళ్ల వయస్సు తేడా. సూర్యప్రకాశరావు మొదటిభార్యకు ఆరుగురు బిడ్డలు. మొదటికొడుకు పాతికేళ్ల వయస్కుడు; ఇక్కడలేడు; ఇదివరకే దూరంగా పంపబడినాడు. ఇక్కడున్న మగపిల్లల్లోకూడా యుక్తవయస్కులున్నట్లున్నారు. సత్యవతి శీలం అనుమానాస్పదం. ఇక్కడా ఆమె చెడువారికట్టింది. ఆమెచెడ్డతనాన్ని వృద్ధురాలుకండ్లారాచూచింది భర్తతిరిగివస్తే ఈ వ్యవహారమంతా చెప్తుందనే పుద్దేశ్యంతో ఏదో ఆయుధమ్ముతో మహాలక్ష్మమ్మ తల బద్దలుకొట్టింది; దాన్ని కప్పిపుచ్చుకోడానికి ఈ కథ అల్లింది-ఇదీ పోలీస్ విచారణలో తేలిన అంశాలుగా తెలుస్తున్నది. పైకథనాన్ని నమ్మతగిన సాక్ష్యాధారాలు పోలీసుకు దొరికినట్లుకూడా తెలుస్తున్నది. సూర్యప్రకాశరావుగారి మూడవ కుమారుకు 'నికోర్'లు కొందం గినడంకూడా పోలీస్ దర్యాప్తులో బయటపడినట్లు తెలుస్తున్నది. మహాలక్ష్మమ్మ హత్యకు వుపయోగించబడిన రక్తసిక్తంగావున్న ఇనుపకమ్మి పోలీస్ స్వాధీనం చేసుకున్నదట

సత్యవతి అరెస్టు గావించబడి, రిమాండుకు పంపబడినది. భర్త సూర్యప్రకాశరావు రాజమండ్రినుండి తిరిగివచ్చారట.

-మా వి.

## "సంగీత, నృత్యపోటీలు"

స్థానిక 'నవ్యకళాభారతి' అధ్వర్యాన నవంబర్ 29, 30 తేదిలలో రాష్ట్రస్థాయిలో నాలుగవసారిగా నెల్లూరులో జరుగు పోటీలు, కర్ణాటక గాత్రం, లలిత సంగీతం, భరతనాట్యం, కూచిపూడి నృత్యాలలో జరుగును. వివరాలు - కార్యదర్శి,

శ్రీ యం. రాజారావు.

'నవ్యకళాభారతి', సంగీత నృత్యకళాశాల,

258. బృందావనం-నెల్లూరుకు

వ్రాసి తెలిసికోవచ్చు.

నెల్లూరు సబ్ కోర్టులో

E. A. 309/68. O. S. 20/55.

అత్తిశెట్టి మల్లారెడ్డి వగైరా - పిటిషనర్లు

(2) మాగుంట వనజాక్షమ్మ వగైరా

... —రెస్పాండెంట్లు

(2) మాగుంట వనజాక్షమ్మకు తెలియ చేయడమేమనగా:- పై పిటిషనుకు నీకు నోటీసు నిమిత్తము 24-12-1969 తేదికి వాయిదా అయియున్నది. నీ ఆక్షేపణలు తెలుపుకొనేది.

—వాదారి కల్యాణసుందరం, పిటిషనర్లు ప్లీడరు

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. C. No. 405 of 1969.

వంక కైలాసపతి —వాది.

పినపాటి రామకోటయ్య —ప్రతివాది.

శ్రీ పినపాటి రామకోటయ్యగారికి:-

అయ్యా!

ప్రోనోటునుబట్టి డబ్బు రాబట్టుకొనుటకుగాను వాది నీపైన దావాచేసినందుకు నీకు నోటీసు నిమిత్తము 1-12-1969 తేదికి వాయిదా వేసినారు. కనుక వాయిదారోజు పగలు 10 గంటలకు నీవుగాని, నీ వకీలుగారుగాని పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనని యెడల దావా యకుసార్టిగా తీర్మానించబడును.

—పి. రాఘయ్య - వాదిఅడ్వకేటు.

టెంకాయ పిల్లలు

* * *

ఉత్తమజాతివి - వీరికోరి నాటినవి, మామూలు పొడుగుచెట్లు - 8 సంవత్సరములకు కాపుకు వచ్చేవి, అందానికి, అలంకారానికి, ఆయాసానికి యిండ్ల ఆవరణలో నాటుకొనే పొట్టిచెట్లు (Dwarf Variety) అమ్మబడును.

భాషాసాహెబ్,

(తిక్కవరపువారితోట,)

జగదేవిపేట.

జమీన్‌రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 15-00 |
| 6 మాసములకు | రు. 8-00 |
| విడిప్రతి | రు. 0-33 |

# బ్యాంకి ఎన్నికలు

(మొదటిపేజీ తరువా)

అందువల్ల రాజకీయవాదులలోనే సాధ్యమైనంతవరకు మంచివారిని వెతికి వారికే అప్పగించడం మంచిది. కనీసం వర్గరాజకీయాలకు బ్యాంకిని బలిపెట్టకుండా, కొంతమంది వ్యక్తులకు దాన్ని దూరంచేయకుండా బ్యాంకి అభివృద్ధికి పాటుబడగల నిస్వార్థపరుడైనవ్యక్తికి దీన్ని అప్పగించడం అవసరమని మా భావం. అటువంటివ్యక్తి వున్నప్పుడు, ఇరువర్గాలవారు నమ్మతింది, అటువంటి అవకాశాన్ని కలిగించడం అభిలషణీయం.

నిన్నటితో (20 తేది) నామినేషన్ల వ్యవహారం అయిపోయింది. ఏఏ స్థానాలకు ఎవరెవరు నామినేషన్లు వేసింది ఈ సంచికలోనే వేరొకచోట యిస్తున్నాము. 1 తేది ఎన్నికలు జరగగలవు. ఈ లోగా యిరువర్గాలవారు మాట్లాడుకొని సామరస్య మార్గాన్వేషణకు ప్రయత్నించకూడదా? ఈ కృషికి శ్రీ సంజీవరెడ్డి పూనుకోవాలని మా కోర్కె. సంజీవరెడ్డి ఒకవర్గం నాయకుడే అయినా, ఒకవిధంగా సమైక్య సామరస్య వాతావరణానికి ముఖ్యకారకుడు కాబట్టి, మేమీసూచన చేస్తున్నాము. ఇప్పుడు అటువంటి సామరస్య సంధానాలు చెప్పడం కూడా సంకటంగానే వుంటుంది. వ్యక్తి వ్యామోహనం వర్గవ్యామోహనం వుండేటప్పు రాజకీయాలలోకాని, వ్యాపారరంగంలో కాని ప్రతకలేని ఈ రోజుల్లో వర్గరహితంగా వ్యవహరించమని సలహా చెప్పడమంటే, రాజకీయంగా సన్యాసం స్వీకరించమనడంగానే వుంటుంది.

కాని బ్యాంకివరకు ఆ బాధకూడా లేదు. నెల్లూరులో ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకి మొదలు మార్కెటింగు సొసైటీ వరకు, వి. ఆర్. కాలేజి మొదలు వేణుగోపాలస్వామి ఆలయంవరకు అనేక సంస్థలు ఆనంవారి అధ్వర్యంలో వున్నాయి. ఈనాడుకాదు, దశాబ్దాలుగా వారిచేతిలో వున్నాయి రాజకీయాలు వర్గాలు, అందోళనలు అలజడులు, అభిమానాలు దురభిమానాలు అన్నీ వదవులకోసమే. అందులో అన్ని అధికారాలు ఒక్కచోట కేంద్రీకృతమైనపుడు అర్థాంతకు లేదు అసూయకూడా ఎక్కువ. నెల్లూరు ప్రజలకు ఆ పరిస్థితియొక్క ఫలితాలు తెలుసు, ఆ అనుభవమూవుంది. అనుభవ వివేకి అయిన శ్రీ సంజీవరెడ్డికి అన్నీ తెలుసు. అందువల్లనే పాత చరిత్ర పునరావృతం కాకూడదని, పాతకు స్వస్తి జరగాలని, నూతన వాతావరణం నెలకొనాలని మేము గాఢంగా అభిప్రాయపడుతున్నాము. కాబట్టి సెంట్రల్ బ్యాంకిని వదలివేయమని కోరుతున్నాము; ఆ ఎన్నిక రంగంనుండి నిష్క్రమించమని కోరుతున్నాము. బలహీనతవల్ల పరిత్యజించేది కాదు కాబట్టి గౌరవం ఇనుమడిస్తుంది; సుహృద్భావమూ పెంపొందుతుంది.

ఇప్పుడు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి గారి పేరుకూడా ఎన్నికరంగంలో వినబడుతున్నది. అనరైకానుగా, వదవీకాంక్షతో వీరు దిగలేదనిమాత్రం గట్టిగా చెప్పవచ్చు. మేనకూరు గోపాలకృష్ణారెడ్డి గారి వంటి టి. కాం. వర్గీయ శేకాక, పురయమిత్రులు కొందరుకూడా లక్ష్మీనరసారెడ్డిగారిని ప్రోత్సహించినట్లుంది. అయినా వదవీ వ్యామోహరదంటా లేమోనని ఆలోచించి ఆలోచించి, సందేహించి సందేహించి ఆఖరుకు నామినేషను వేసినట్లున్నారు. ఈయన్ను ప్రోత్సాహపరచింది మేగోరె కావచ్చుకాని ఆర్. ఎల్. రెడ్డి, మేగోరెంటు అనేరెంటు లొంగే మనిషికాదు. బ్యాంకు పాలనలో మంత్రి కాదు, స్వార్థాలకూడా ఈయన దగ్గరకు పోయే వీలులేకపోవచ్చు. పూర్వం బ్యాంకు అధ్యక్షుడుగా వున్నవాడు; డైరెక్టర్ వున్నవాడు; స్వార్థంలేనివాడు; రాజకీయమైన ఆకాంక్షలు లేనివాడు; పున్నా-బ్యాంకును దానికి వునయోగపెట్టుకోనివాడు, వునయోగపెట్టుకోలేనివాడు. అంతేకాదు మరో ముఖ్యమైన అంశం—నేడు జిల్లాలో ఇరువర్గాలవారికి అనుకూలంగా వున్నవాడు. పైగా సంజీవరెడ్డి యిందుకాదు, ఇంది రేటి యుడుకాదు. ఒక్కమాటలో చెప్పాలంటే బ్యాంకును బ్యాంకుగ చూచే అర్హతగల వ్యక్తి, రాజకీయ వర్గాతీతుడు శ్రీ ఆర్. ఎల్. రెడ్డి. ఇరువర్గాలవారూ ఆయన్నుండి ఏమీ ఆశించకుంటే, శక్తుమూనుకొని బ్యాంకు తాళాలు యివ్వతగినవాడు శ్రీ ఆర్. ఎల్. రెడ్డి. ఏ ఒకవర్గానికి కొరత లేకుండా, బ్యాంకును అర్హతగలవ్యక్తికి అప్పగించామని సంతృప్తికలగాలంటే శ్రీ ఆర్. ఎల్. రెడ్డే సరైనవ్యక్తిఅని మా అభిప్రాయం. శ్రీ సంజీవరెడ్డి సాంప్రదాయకమైన రాజకీయ వర్గప్రవాహంలో కొట్టుకొనిపోకుండా, ఈవిషయంలో సముచితంగా వ్యవహరించగలడని, తన నిర్ణయంలో కొత్తదనాన్ని చూపగలడని అభిప్రాయం.

ఆర్. ఎల్. రెడ్డి అభ్యర్థిత్వానికి టి. కాం. వర్గంలో ఎంతమంది మద్దతివ్వగలరో మేము చెప్పలేము. ఆర్ డి ఆర్. కు ఆశలేమైనా వున్నాయేమో మాకు తెలియదు. ఆర్. డి. ఆర్. అర్హతలను ప్రశ్నించగలవారెవరూలేరు. కాని అయనకు గ్రూపుముద్ర వున్నదిగదా! అందువల్లనే రంగంలోలేని ఆర్. ఎల్. రెడ్డి గారిని సూచించవలసివస్తున్నది ఆర్.ఎల్. రెడ్డిగారనే వ లేదు; వారవలె వర్గాతీతంగా, బ్యాంకు శ్రేయంతో పనిచేసే మరోవ్యక్తి ఎవరైనా వుండినా అభ్యంతరంలేదు. బ్యాంకు-బ్యాంకు ప్రాంగణం రాజకీయాలకు దూరం కావాలని, బ్యాంకు బాగుపడాలనే దొక్కటే మా వుద్దేశ్యం.

---

# నామినేషన్లు

(మా సహకార విలేఖరి)

"మాంధాతల నాటినుండి
మార్పులేదు ఈ జగాన!"

అన్నాడొకకవి సరసంగా. ఈ జగత్తులో మార్పెందుకు లేదుగాని నెల్లూరు సెంట్రల్ బ్యాంకు పరిస్థితిలో నామటుకునాకు మార్పేమీ కానరావడంలేదు ఎందుచేతనో మరి.

నిన్న గురువారం జరిగిన నామినేషన్ల దృశ్యం చూచినప్పుడు నాలో ఇదే తలపు కొచ్చింది. ఆపాత 'వోల్డ్ బ్యాండీ కూట్స్' వేలు- లక్షలు దిగమ్రింగి, కాకిం ఎగగొట్టి బ్యాంకును భ్రష్టుపట్టించిన ఆ పాత 'సహకార స్వాములే' రంగంలో కోలాహలంగా తిరుగుతుండినారు. ఈ స్వాతంత్ర్యానంతరంలో స్వాహాకారధనం బాగా మెక్కి, అకటవికట రాజకీయవర్గకవచాలతో దుక్కున్న ఆ 'పాత పందికొక్కు' (క్షమించాలి ఈపదం వాడుతున్నందుకు) నాయకమ్మన్యులే యీ బ్యాంకు ఎన్నికలకు నేతృత్వం వహిస్తూ హడావుడిగ తిరుగాడుతుంటే నాబోటి గాడు చేలెమొగం వేసుకోక తప్పలేదు. పళ్ళీ పిల్లే మారురూపాలతో, మారుపేర్లతో, ఛద్మ వేషాలతో బ్యాంకు పెత్తనం చెలాయించేందుకు ఎగబడుతున్నారంటే నాబోటివాడికి ఆశ్చర్యంగా తోచక మానలేదు.

రిపోర్టర్‌గా వెళ్ళిన వాణ్ణి రిపోర్టు చేయడం విధి, సినికల్‌గా సెంటిమెంటల్ ధర్మపన్నాలు వల్లించడం కాదు గాబట్టి అసలు విషయాలకొస్తాం. నిన్న గురువారం సాయంత్రం 5 గంటలతో నామినేషన్లకాల పూర్తయింది ఈ రోజు నామినేషన్ల పరిశీలన సాగుతున్నది. వివిధ నామినేషన్ పత్రాలపై అర్థంలేని వాదులు, 'సాంకేతికమైన' వాదోపవాదాలు జరుగుతున్నాయి సొసైటీల డెలిగేట్ పత్రాలు ఎక్కడెక్కడ సంతకాలు చేసిందీ తెల్పు. కాకి వమూళ్ళప్పుడు బ్యాంకి ఇన్స్పెక్టర్లు సంవత్సరాలతరబడికూడా కనపడని పెద్దమనుషులు, వాళ్ళ చేతుల్లో ఇరుక్కొనుండే దొంగలెక్కలు యిస్తారు సాక్ష్యముగా డెలిగేట్ పత్రాలు సృష్టించబడతాయి. కొన్నిచోట్ల వారాసొసైటీనుండి ముందొకటి తర్వాతొకటి డెలిగేట్ పత్రాలు పుట్టుకొస్తాయి. వెంకటగిరితాలూకాలో దాదాపు 7 సొసైటీల్లో డెలిగేట్‌పత్రాలు గల్లంతయ్యాయని రాజా వర్గీయులు నోట్లో వేలేసుకున్నారని వాకగోల. 'స్టే'కి వెళ్లారనేది మరో అవాయి.

ఏమైతేనేం, నిన్నటితో పూర్తయిన నామినేషన్ల వివరం యిది:

### ఫిక్సెడ్ డిపాజిట్ హోల్డర్ల స్థానం

(ఇద్దరు డైరెక్టర్లు)

వల్లపరెడ్డి సుబ్బరామరెడ్డి, ఆనం వెంకటరెడ్డి; రేబాల లక్ష్మీనరసారెడ్డి, రేబాల దశరథరామరెడ్డి (అధ్యక్ష అభ్యర్థులుకూడా ఇందులోవారే అంటున్నారు.)

### షేర్‌హోల్డర్ల స్థానం

(ఇద్దరు డైరెక్టర్లు)

మహమ్మద్ బషీరుద్దీన్ అహ్మద్, కొన్నలగడ్డ నారాయణయ్య; పెళ్లకూరు రామచంద్రారెడ్డి, అల్లూరు ఆదిశేషారెడ్డి.

తాలూకాలవారీ క్రెడిట్ సొసైటీల స్థానాలు-తాలూకాకు ఒక్కొక్కరుచొప్పున డైరెక్టరు. ఈ నామినేషన్లలో కొన్ని తప్పిపోయి వుండొచ్చు.

### నెల్లూరు తాలూకా

మూలంరెడ్డి వెంకటకృష్ణారెడ్డి (కోడూరు వెంకనపాలెం సొసైటీ), వేమారెడ్డి వెంకటసుబ్బారెడ్డి (పాపిరెడ్డిపాలెం సొసైటీ), దేశిరెడ్డి వెంకటరమణారెడ్డి (మనుబోలు సొసైటీ)

### గూడూరు

నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి (కోటవరం సొసైటీ), దువ్వూరు సుబ్బరామరెడ్డి (ఉత్తమనెల్లూరు), కోట జానకిరామరెడ్డి (వాకాడు)

### సూళ్ళూరుపేట

గండవరం నారాయణరెడ్డి (గ్రద్దగుంట), పెమ్మారెడ్డి సుబ్బరామరెడ్డి (నెలపట్టు), కోట వెంకటసుబ్బయ్యశెట్టి (దొరవారి సత్రం)

### వెంకటగిరి

పెల్లి వుల్లారెడ్డి (డక్కిలి), చెలికం శంకరరెడ్డి (మాధవాయిపాలెం), కోవి వెంకట సుబ్బానాయుడు (గొల్లపల్లి-ఉప్పలపల్లి).

### కోవూరు

పోలంరెడ్డి చెంచురామరెడ్డి (అల్లూరుపేట), కాటంరెడ్డి వెంకారెడ్డి (వెంకనపురం).

### కావలి

మన్నా వెంకటకృష్ణయ్య (వెంవలపాడు), గొట్టిపాటి కొండపనాయుడు (గట్టుపల్లి), తల్లపనేని పెనుమాళ్ళు నాయుడు (పార్లపల్లి), పాలినేని మాలకొండయ్య (గూడవల్లూరు), వేమిరెడ్డి అయ్యపరెడ్డి (పెద్దపాడు)

### ఉదయగిరి

బసిరెడ్డి సుబ్బారెడ్డి (కొత్తపల్లి), గురిజాల వెంకటరామయ్య (పుటుకూరు), కొనేపల్లి వెంకటకొండారెడ్డి (తిమ్మారెడ్డిపల్లి), ముతుకుందు మాలకొండారెడ్డి (బాదవాడ)

### కందుకూరు

గుండవనేని పట్టాభిరామస్వామిచౌదరి (ఉప్పలపాడు), బత్తుల సుందరరామరెడ్డి (సింగరాయకొండ)

### కనిగిరి

కంచెర్ల వెంకటసత్యనారాయణ (కంచెర్లవారిపల్లి) చిమటా శంకరయ్య (పామూరు) వి. రామసుబ్బారెడ్డి (కనిగిరి), గజ్జం వెంకటేశ్వరరెడ్డి (కొటికర్లపాడు)

### పొదిలి

సూరా కోటయ్య (బసవాపురం), పుచ్చమల వెంకటరెడ్డి (చినారికట్ల), కల్లూరు నరసింహారెడ్డి (కంభాలపాడు), పులిచెర్ల బోడిరెడ్డి (చిమట), పేరం తిరుపారెడ్డి (పాములపాడు)

### దర్శి

మేడుగ నాగిరెడ్డి (కరిచేడు), చీరవనేని కోటయ్య (ముండ్లమూరు).

### రూరల్‌బ్యాంకులు—లార్జిసైజు సొసైటీల స్థానం

చింతంరెడ్డి వెంకరెడ్డి (ఈదూరు) కారెంపూడి దామోదరరెడ్డి (రామనపాలెం)

### మార్కెటింగ్—లోన్ అండ్ సేలు సొసైటీల స్థానం

దువ్వూరు బలరామరెడ్డి (మైపాడు) మోటుపోతుల శంకరయ్య (అల్లూరు) ఆనం భక్తవత్సలరెడ్డి (నెల్లూరు మా.సొ.)

### ఇతరేతర సొసైటీలు

దువ్వూరు వీరరాఘవరెడ్డి (ముల్లూరు) జల్లు వెంకటేశ్వరరెడ్డి (కంపసముద్రం లేబర్ కాంట్రాక్టు సొసైటీ), ఆనం భక్తవత్సలరెడ్డి (నెల్లూరు తోళ్ళ సొసైటీ).

ఆనం వర్గీయులకు పోటీ లేకుండానే మూడుస్థానాలు దక్కాయి. వీవర్స్ సొసైటీల స్థానానికి తుమ్మలచర్ల గోపాలకృష్ణయ్య; రావూరుతాలూకా సొసైటీలతరపున నువ్వుల వెంకటరత్నంనాయుడు; ఆత్మకూరుతాలూకా సొసైటీల తరఫున ఇటూరు వెంకటయ్యగారలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మొత్తా 6 మందివీరే. వెంకటగిరి స్థానంకూడా ఆనంవర్గీయులకు దక్కవచ్చుననీ, రాజావర్గీయులు అప్పుడే చల్లబడ్డారనీ అంటున్నారు. తక్కిన నామినేషన్లు, వుపసంహరణలు పోగా ఏ రెండు మూడుస్థానాల్లోనోతప్ప మిగతా అన్నిట్లోనూ ముఖాముఖి పోటీలే వుండవచ్చు నంటున్నారు.

కందుకూరులోమాత్రం నమితిరాదా లిద్దరూ పోటీచేస్తున్నారు-కొండపి సమితి రాజు పట్టాభిరామస్వామి చౌదరి, ఉలవపాడు సమితిరాజా బత్తుల సుందరరామరెడ్డి ముఖాముఖి ఢీకొంటున్నారు. కావలిలో కూడాసమితి రాజులిద్దరూపోటీ చేవారేగాని కొండపనాయుడుగారు డెలిగేట్‌గావచ్చిన సొసైటీ బకాయిపడ్డదనే కారణంగా ఆయన నామినేషన్ కొట్టివేయబడిందంటున్నారు. ఇది వ్రాస్తున్న సమయానికి ఇంకా నామినేషన్ల స్క్రూటినీ పూర్తి కాలేదు. మార్కెటింగ్‌సొసైటీ స్థానందగ్గర హోరాహోరీ వివాదం జరుగుతున్నది. డిపాజిట్ హోల్డర్లదగ్గర యింకెంత వివాదం జరుగుతుందో. ఇదీ యింతవరకు బ్యాంకు ఎలక్షన్ కథనం.

---

# దుశ్శాసన గీత

(మొదటిపేజీ తరువా)

రా రణరంగంలో దూకు-
స్వజనసంగతి చూడబోకు
దేశాన్ని ముందుకు త్రోయకు
దేశమంటే మట్టికాదు మనిషి
మానవుడంటే నువ్వేనోయ్
అందుకే నువ్వు బాగుపడు
కొత్తబాటలో నడు
నత్యాహింసలు విడు
తోటకి అటుంటా బాగా దారి
ధుంఖ్మిడ పావులొక్క నాడించే
కాంతి సంతకాల బడిలో
కర్ర్రైన సవయుగ జవానుల
దారక జాతి మహాసన్నద్ధలో
కంటకాలంటి నడుపుతున్నారు
నటావిగానే సాగిస్తున్నారు
పేకరించినన్ని పేకరిందారు
బూకరించినన్ని బూకరిందారు
సిరంగేడైనా వదవాలేదు
వ్యాంకుల్లో వదివోట్లురాకున్నా
అధికారపు వంకలో అడుగుపెట్టు
ఆలోచించకుండా దావలుదుట్టు
సోషలిస్టువుకాదా పట్టు
సవయువ జవానుని పోటాపెట్టు
అధికారానికి డైపరి దప్పులుగొట్టు
ఢిల్లీ కోటలో సీటుగొట్టు.
కలవరపడుతున్నా వెందుకు
గాంధీ సమరిని వదముందుకు
కరణసి గుకంటె రాజాధిరాజా వా?
దివేష్‌సింగుకంటె సంస్థానపతివా?
జగజీవనునికంటె జన్‌కంటాక్టు
లెక్కలపక్కల కవేసడివా?
ఢిల్లీనగరలో స్వకంత్రదయ్యాలు
పీ విపర్పులందుకొనే తియ్యాలు
వీరంతాలేసి సోషలిస్టుగ్యాన్
ప్రతిరణశుద్ధిలేని తిక్కజబ్బులకు
సవీనసిద్ధాలు కనిపెట్టిన సిద్ధాపరం
ప్రజలకు చెవ్వగొట్టి బిచ్చిగొట్టే
కనుకట్టుమంత్రం గారడీతంత్రం
ప్రతిరణశుద్ధి లేని బుద్ధి
మాటకు మనసెందుకు బానిసకావాలి
వాటికి చేతలెందుకు దాస్యంచెయ్యాలి
చేయిచేసిన చేవ్రాలకు
అంతరాత్మ బానిసకాలేదు
నోరు చెప్పినమాటకు
అంతరాత్మ బానిసకాలేదు
అదే అంతరాత్మవాదం
సవయుగవాదుల సరిసవేదం
కులమత రహితత్వం
మన నవయుగ ప్రభుత్వం
గ్రామాల్లో, పాఠశాల్లో సీట్లు
ఉద్యోగాల్లో ప్రత్యేకవుతేర్పాట్లు
పొందుతున్నది వెనుకబడ్డకులాలు
అదే ఢిల్లీనగరలో మనజాల్పులాలు
అందుకనే వాటికన్ని సౌకర్యాలు
అల్పసంఖ్యాకమతాలు
కొన్ని కానకాలకు సుదూరాలు
గాంధీ శతాబ్ది అభివృద్ధి దరోభశతాబ్దాలను
తుడిచిపెట్టడానికివే రిజర్వేషనాలు
వెనుకబడ్డకులాల వరుసలో
వ్రాయించుకో నీపేరు
అభ్యుదయంగా ముందడుగేయి
సోషలిస్టు కోతలకోయి.
అధికారపు అందలమెక్కుతావు
ఆనందంబ్రాధి సొక్కుతావు
అందంగా ముస్లిముమతం పుచ్చుకో
మతరహిత రాజ్యాసతిరింగా
పదికాలాలపాటు పదవుగా బ్రతికిన
కాలతనేశంపాలిటి దుర్విధిగా
మతసమావేశాలకు అధికార దర్పంతో
కలాసాగా విలాసంగాపోవచ్చు
తలపులమూస్తే దర్గాగా రావచ్చు
మత రహిత ప్రభుత్వం నిన్ను
అభినందిస్తుంది ఆనందిస్తుంది.
కులమతతత్వ తిమ్మాలనంబేసి
అఖిలపక్ష సమావేశపు వేదికనెక్కు
నిర్మూలనోపన్యాసం కక్కు
అంతా ప్రజలకోసమంటు ఆకవు
కాస్త కగ్గతుంచి పావపుడుపు.
అక్రమాలో నక్రమాలో ఆలోచించకు
అక్రమాలు చేసేదెవరు
నక్రమాలు చేసేదెవరు
అధికారమనే భగవానుడు
అన్నీచేసి పారేశాడు
నువ్వు నిమిత్త మాత్రుడవు
దుశ్శాసనగీత పఠించు
అభ్యుదయంగా నటించు.

---

ఆంధ్రదంత వైద్యశాల
నెల్లూరు
తిప్పరాజువారి వీధిలో జమీన్ రైతు ఆఫీసు దగ్గరకు మార్చబడినది.
డాక్టర్ కె. మోహనరావు.

పసిరికలు -
- కామెర్లు

## కందుకూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 99/1969. Sc. 212/1968.

కోట నారాయణ —డిక్రీహోల్డరు.
మైదాల నరసింహ్యం — జె. డెట్టరు.

ఈ నెంబరున జడ్జిమెంటు డెటర యొక్క ఈ క్రింది షెడ్యూలు ఆస్తి పై కోర్టులో 15-12-69 తేది వేలం జరుగును. కావున పాటదారులు పాటలు పెట్టుకోవచ్చును.

షెడ్యూలు:–

నెల్లూరు జిల్లా, కందుకూరు తాలూకా, పోకూరు గ్రామంలో:- టి. డి. నె 472 రు యీనాం పట్టా దాఖలా సర్వే నె 806 రు, య 8-14 టు (3 · 294 హెక్టార్లు) లో య 0-50¾ టు (0 - 208 హెక్టార్లు) కిస్తీ మాగాణి భూమికి హద్దులు:- [తూ] ముప్పాళ్ళ రామయ్య భూమి [ద] వోలేటి వోసూరయ్య - కేసిరెడ్డి చినకొండయ్య వగైరాల భూమి [ప] వంటకాల్వ [ఉ] అన్నపురెడ్డి వెంకయ్య - ఇంటూరి అదెన్న వగైరాల భూమి. ఈ లోగల భూమి 0-50¾ సెంట్లు (0 - 208 హె ) మాగాణి భూమిలో ప్రతివాదికి హక్కుగల ⅝ భాగం 0-33⅜ సెంట్లు (0 - 136 హె ) మాగాణి భూమిన్ని, ఈ భూమికి నీరు పారుదలయ్యే నె 211 రు పట్టా సర్వే నె 320 రులో గల కుంపుడు బావిలో 1/96 భాగం నీటిహక్కు బావి హక్కు, కాల్వలు దారివగైరాల హక్కున్ను. పై ఆస్తి వాదిలకు కోట నారాయణ పేర ప్రతివాది రూ. 700/- లకు నెల 1-కి 100-కి రూ. 1/- లెఖను సాలువరి కాంపౌండు వడ్డీరేటులో చెల్లించేలాగున వవ్వు కొని పై ఆస్తిని ఆయకంపెట్టి 22-6-65 తేదిన వ్రాయించిచ్చిన రిజిస్టరు మార్టుగేజు అనుమానం పత్రం అసలు ఫాయిదాలకు లో జడి డి. పో. కిమ్మతు రూ. 100/- ఆమీనా కిమ్మతు రూ. 150/-, కోర్టువారి కిమ్మతు రూ. 150/- లు.

—శనగవరపు సత్యనారాయణ,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో మహిళలు
ఆరోగ్య సౌభాగ్యములకు ఆధారపడునది
లోధ్ర
66 సంవత్సరముల పైగా ప్రసిద్ధినొందినది

కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ. సికింద్రాబాదు. మధుర.
బరహంపురం. బెంగుళూరు

# శివారెడ్డి పద్యాలు

### కవయిత్రి మొల్ల

ముప్పదేళ్ళ క్రితము మొల్లమ్మనే అయ్యం
తుత్సవంలో కవుల సభికరికి
ఆదరించిరంట ఆపేను జాడానా
చూడలేదా లేదు స్మృతిపథంలో.

ఏదా పాతుపెట్టి యేదాదికొకరోజా
వందితులను కవుల వట్టికొచ్చి
సాగనంపుతారు సత్కారమొసరించి
రెడ్డి కవులు పెంపు దొడ్డతెంపు!

చక్కదనపు తెలుగు సాహిత్య వుద్యాన
వాటి పలురకాల వాసనలను
కొట్టుకొచ్చి మొల్ల కూర్మిరంజేసింది
కావ్యమందు విందు కర్ణములకు.

తల్లిమొల్ల సెంటుమల్లె, ముద్దుగులాబి
వువ్వు విచ్చి యేళ్ళువూళ్ళు గడచె,
కాని యింతవఱకు కనిగందనేలేదు
కావి యిందుశేని తఱుగలోదు!

రాసినారు పూర్వం రామాయణాలెన్నొ
సంస్కృతాంధ్రముల్లో చాలమంది
కవులు గొప్పగానె, కాని యానీనేర్పు
కూర్పు రాదు నీది క్యాతవంధ!

చెల్లి యశోధర కుమ్మర
మొల్లను గణియించి కొన్ని
ముక్కల జెపితే,
వెల్లడిజేస్తే నభికులు
వల్లమలనిపోయిరి గోలి
వాగామృతముఖా.

ఎక్కడి పాడిత్యంబది
యెక్కడి సందర్భశుద్ధి యెందరుకేరీ
వ్రాక్కన చదివిన అదో
రుక్కపిడుగు దాక్టరాయశోధర వహ్వా!

ముద్దులొలుక నీవు మొల్లమ్మ చరిత్ర
తేరబోసి కొదువ తీర్చినావు,
ఏదికులము? ఆమెదేవూరు? అనతి
ద్రావుగావు, పెద్ద సంశయమ్ము.

ఆడోరు చదువుకుంటే
పాడైపోతారు విద్య వక్కరాదనే
మూధాత్ముల్లో తేరిన
వాడు యితడుగూడ, మంచివాడేకావే!

కళ్ళతోడులేదు, కష్టేదు ముందేత
రిష్టవాది డాక్టరేటు బిరుదు
వెల్లివిట్టి విశ్వవిద్యాలము ప్రసా
దించె నీకు ఏదొ కిటుకువేస్తి!

కమనీయమైన కంతము
రమణీయముగాగ మొల్ల రామాయణ కా
వ్యము కొంత ఆదివి సభికుల
కమితానందమ్ముగూర్చె ఆయమ యెవరో!

విన్నా తిరుపతిరెడ్డి!
అన్నా! నీనరముగావు అభిరిమాటల్
కొన్నటి, రసవత్తరముగ
సున్నవి, అభినందవాలు వోయీ నీకుఖా.

గడ్డైరుదనున్న పెద్దల్ని నకవారి
కెలుకరించె కోస్తోయిక్క నూత్న
కార్యదర్శి ముక్తకంతంతో బంగారె
పట్టనంగ, కాదు మాటకారి!

అతుకూరి మొల్ల పూతచారిత్రమ్ము
వింటి కంటి నీదు విశదమ్ము
ప్రాశవమ్ము కొంత, రేకాల కులదీవ!
తమ్ముగూర్చి పొగడతగదె మాకు.

మొల్లపంటి గొప్ప యిల్లాలు కవయిత్రి,
రఘుకులాబ్ధిచంద్రు రామచంద్రు
పాటి బోల్చగిగిన మేటి భూమితుండు
యింతవఱకు బుట్ట హిస్ట్రీ అదువ!

హాలుగంత ప్రజలు రాలేము, ఏమయె
రాకపోతె మేలె కద్పులేదు,
ఎజాలిరామరావ అంటేనె వణికేను?
అక్కివేన ఏమి హాజరౌను?

—

## పల్లెలు

(5 వ పేజీ తరువాయి)

సమితిపాలనలో ఎంత వ్యతిష్టంభన కలిగినా, పంచాయతీ రాజ్యవ్యవస్థకు ఎంత అప్రతిష్టాకరంగా పరిణమించినా ఈ సంఘర్షణలకు అస్కారంలేకుండా చేసేవాడు కనబడడంలేదు. కలెక్టరుకూడా మనకెందుకులే అని తొలగదోసుకొని పోతున్నారే కాని, సర్దుబాటు చేయడంలేదు. ఇది ఇట్లనే కొనసాగితే పంచాయతీరాజ్య పాలన స్తంభించి పోతుంది.

ఈ పరిస్థితికి బి. డి. ఓ. లే కారకులని చెప్పలేము. కొన్నిచోట్ల వీరు, మరి కొన్ని చోట్లవారు కారకులవుతున్నారు. అన్నిటికి కారణం సమితులలోని గ్రూపులు. గ్రూపు రాజకీయాలలో అనధికార్లు ఎన్ని అటలైనా ఆడుతారు, అటుకు సమర్థించుకొంటారు; కాని అధికార్లుమాత్రం ముఠా రాజకీయాలకు లోనైతే ఎప్పుడైనా ప్రమాదానికి గురికాక తప్పదు. ఈ సత్యాన్ని గుర్తించగలిగిన అధికార్లే వివేకవంతులు. రాజకీయవాదుల ప్రాబల్యంతో శివమెక్కి ఆడితే అటువన గోతిలో పడేది ఆ అధికార్లే కాని, ప్రోత్సాహ పరచినవారు కారు.

కనిగిరి సమితి ప్రెసిడెంటు పట్ల అమర్యాదకరంగా వ్యవహరించిన ఆ బి. డి. ఓ. పెద్ద పొరపాటుచేశాడనే మేము అభిప్రాయపడుతున్నాము, ఇది వ్యక్తులకు సంబంధించిన సామాన్య విషయంకాదు. ఒక వ్యవస్థకే సంబంధించిన ముఖ్య సమస్యని మా భావం. ఈ సంఘర్షణలకు అస్కారం లేకుండా, అధికారాల అతిక్రమణలు లేకుండా పంచాయతీరాజ్య పాలనా నిబంధనలను సవరించడం అవసరం.

### 15 ఏళ్ళ స్కూలు జరిగిన గ్రామంలో కొత్త స్కూలు!

అని కనిగిరి బి. డి. ఓ. గారి సంగతి అయితే; ఇది ప్రెసిడెంటుగారి సంగతి. చాల పాత సంగతి; పాతదే కాదు, అక్రమమైన సంగతి.

కనిగిరి సమితిలోని బోడవాడ స్కూలు ముఠా రాజకీయాలలోపడి ఎంత అన్యాయానికి, అక్రమానికి గురియైందో ఆ కథంతా పూసగుచ్చినట్లు పూర్వం ఒకసారి ఈ శీర్షికలోనే చదివారు.

ఇదివరకున్న డి. ఇ. ఓ. కొత్తపల్లెకు మార్చిన స్కూలును బోడవాడకే తరలించి, అవసరమైతే కొత్తపల్లెకు కొత్త స్కూలు ప్రపోజల్సు పంపమని ఉత్తరువు పంపారు. కాని ఆ ఉత్తరువు అమలు జరపబడలేదు. ఆ డి. ఇ. ఓ. గారు మారిపోయారు. కొత్త డి. ఇ. ఓ. గారు వచ్చి, కొత్త ఆర్డరొకటి పంపారు. కొత్తపల్లికి మార్చిన స్కూలును ధృవపరుస్తు బోడవాడలో కొత్తస్కూలుపెట్టే ఏర్పాటు చేయమని బి డి. ఓ కు డి. ఇ. ఓ. గారు ఆ ఉత్తరువులో ఆదేశించారు. ఈ ఉత్తరువు ఎంత గుడ్డిగా వుందో చూడండి, పదిహేను సంవత్సరాలుగా బోడవాడలో వున్న స్కూలును రాజకీయ వ్యామోహాలకోసం కొత్త పల్లెకు మార్చడమేమిటి, ఇప్పుడు బోడవాడలో కొత్తగా స్కూలును నెలకొల్పమనడమేమిటి! డి. ఇ. ఓ గారి ఈకొత్త ఆర్డరుకు బి డి ఓ. గారు ఒక వివరణ వ్రాశారు. "ఇదివరకు డి. ఇ. ఓ. గారు స్కూలును బోడవాడకుమార్చి. కొత్తపల్లెస్కూలుకు ప్రతిపాదనలు పంపవలసిందిగా కోరారు. ఇప్పుడు మీరు ఆ ఆర్డరును రద్దు చేయకుండా ఇప్పటి స్కూలును కొత్తపల్లెలోనే వుంచేసి బోడవాడలో కొత్తగా స్కూలును పెట్టవలసిందిగా ఆదేశించారు. ఈ రెండు ఆర్డర్లలో దేనిని అమలు జరపవలెనో తెలుపండి" అని బి. డి. ఓ. గారు డి. ఇ. ఓ. గారికి వ్రాశారు. పంచాయతీ రాజ్యాలే పాక్షికంగా, గుడ్డిగా వ్యవహరిస్తున్నాయను కుంటే, విద్యాశాఖ కూడా వాటికి దీటో అయినట్టుంది!

చింతబల్లి- సమితి పాలకులు డి. ఇ. ఓ. గారి వద్దకుపోయి కొత్తపల్లి స్కూలును ధృవపరచి, బోడవాడలో వేరేస్కూలును పెట్టుటకు అనుమతించవలసిందిగా కోరివుంటారు; జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని వుద్యోగులు పాతకథనంతా మరుగుపరచి, డి. ఇ. ఓ. గారి దృష్టికి తేకుండ కొత్తప్రతిపాదన పెట్టివుంటారు, డి. ఇ. ఓ. గారు 'యస్' అనివుంటారు- ఈవిధంగా వూహించతగివుంది. వూహించడమేమిటి వాస్తవంకూడా అంతేవుంటుంది. లేకుంటే శ్రీ అవధానివంటి డి. ఇ. ఓ. గారు అంత అవకతవకగా వుత్తరువుచేస్తారా?

ఏమైనా ఈ బోడవాడ స్కూలు వ్యవహారం కనిగిరి సమితికి, అందులో విద్యావంతుడైన ప్రెసిడెంటు వెంకయ్యనాయుడు గారికి గౌరవప్రదమైన విషయంకాదు. వర్గరాజకీయాలు, వ్యక్తిగత ద్వేషాలకు పాఠశాలలవంటి ప్రజాహిత సంస్థలను గురిచేయడం, బలిచేయడం తగనిపని. కొత్తపల్లిలో స్కూలులేకుంటే, ఒక హైస్కూలునే పెట్టుకోవచ్చు. అంతమాత్రానికి అంతరటన ఎందుకు? ఈ అనుచితపు వ్యవహారాలెందుకు? ఆ స్వల్ప విషయానికి విలువైన కాలాన్ని, శక్తిని ఈ విధంగా దండగ చేయడమెందుకు? ఇప్పుడైనా బోడవాడ స్కూలును అక్కడికేమార్చి, కొత్తపల్లిలో వేరేస్కూలు పెట్టుకోవడం వల్ల సమితి ప్రతిష్ట ఇనుమడిస్తుందని వెంకయ్యనాయుడుగారికి చెప్తున్నాము.

జిల్లా విద్యాశాఖాధికారి ఈ పొరపాటును గమనించి తగిచర్య తీసుకుంటారో, లేక తన కొత్త ఆర్డరే అమలు జరగాలంటారో చూద్దాం! ఎట్లయితేనేం, ఈ రెండు వూళ్ళకూ రెండు ప్రత్యేక స్కూళ్లు వుండడం అవసరం. ఇది ఎంత త్వరగా జరిగితే అంత మంచిది.

### పెనుబల్లి దౌర్జన్యం

పెనుబల్లి ఇటీవల ప్రశాంతంగా వుంటుండినది. ఆ ప్రశాంతత లక్ష్మినరసారెడ్డిగారికి గౌరవప్రదంగా వుంటుండినది. కాని దూరదృష్టిలేని కొందరు యువకులు ఈ ప్రశాంతతకు భంగం కల్గించుటకు ప్రయత్నిస్తున్నారా అనిపిస్తున్నది. పార్టీల కొట్లాటలు ఎంత బాధాకరమైనవో, దారుణమైనవో పెనుబల్లికి తెలియని విషయం కాదు. చిన్నవిషయంలో, స్వల్పవివాదాలు రాజిరాజి ఒక్కొక్కసారి పెద్దమంటలుగా మండిపోగస్తుండడం సాధారణంగా చూస్తుంటాం. అందువల్ల ఆ పరిస్థితికి అస్కారం కల్గించకుండా జాగ్రత్త వహించడం మంచిది.

ఈ వూళ్ళో ఒక పోస్టాఫీసువుంది. బ్రాంచి ఆఫీసులకు పోస్టుమెన్ వుండరు. పోస్టుమాస్టరే తపాలు అందించే ఏర్పాటు చేసుకోవాల. ఆయనే స్వయంగా తీసుకొనిపోయి యివ్వాలనిలేదు; ఎవరిచేతనైనా చేర్పించవచ్చు. సాధారణంగా మనిషి ద్వారా పంపుతుంటారు ఈ పోస్టుమాస్టరు కూడా ఆ దేపని చేస్తున్నారు. శ్రీ సి. బాబురెడ్డి అనేవ్యక్తి, గ్రామరాజకీయాలను మనసులో పెట్టుకొని, పోస్టుమాస్టరు స్వయంగా తెచ్చియిస్తేతప్ప తపాలు తీసుకోనని తిప్పికంపాడట. అదికూడా పోనీండి: మొన్న 7 తేది పోస్టుమాస్టరు మనిషి తపాలు తీసుకొపోతుంటే, బదరు బాబురెడ్డి దౌర్జన్యంగా తపాలంతా పెరుక్కున్నాడట ఈ దౌర్జన్యాన్నిగూర్చి పోలీసులకు రిపోర్టుచేయబడి, విచారణలో వున్నట్లుంది. ఇదిగాక పోస్టుమాస్టరుమీద ఒక్కం ఏదో ఒక ఫిర్యాదు పంపుతుంటాడు. ఫిర్యాదులు నిరాధారమైనవి, ద్వేషపూరితమైనవైనా విచారణలు, సంజాయిషీల తతంగం జరగవలసిందేగదా!

ఈ బాబురెడ్డిగారు 'జమీన్ రైతు' చందాదారు. 22-7-66 నుండి పత్రిక తెప్పించుకుంటున్నాడు. ఈ మూడేళ్ళుగా పత్రిక చేరడంలేదనిగాని, క్రమంగా ఇవ్వడంలేదనిగాని ఇంతవరకుఎవరు ఫిర్యాదే లేదు. మొన్న ఒకవుత్తరం వ్రాశాడు- పోస్టుమాస్టరు తనకు పత్రిక ఇవ్వడంలేదని. అదేమిటో విచారించమని 'జమీన్ రైతు' కార్యాలయంవారు పోస్టల్ శాఖకు వ్రాశారు. తర్వాత ఒకటిరెండు ప్రతులు- ఇకనేం- Refused (నిరాకరించాడు) అనేనోట్ తో మాకు తిరిగివచ్చాయి. చందా చెల్లించివున్నవ్యక్తి ఎందుకు నిరాకరించాడు అనే అనుమానం కలిగింది. విచారించాము. మళ్ళీచేత పంపితే తీసుకోనుటకు నిరాకరించాడట బాబురెడ్డి. నిరాకరించాడు కాబట్టి, ఆ పోస్టుమాస్టరేమి చేస్తాడు, మాకు తిప్పిపంపాడు! ఇది కేవలం పోస్టుమాస్టరు మీద ద్వేషంతో చేస్తున్న నిరాధారపు ఫిర్యాదులేననే నిర్ధయానికి రావలసివచ్చింది. ఏ వుద్యోగైనా సరిగా పనిచేయకుంటే ఫిర్యాదు చేయడం సబబు. ఈ విధంగా అయితే పల్లెల్లో ఒక్క పోస్టాఫీసు వుంటుందా, ఒక్క పోస్టుమాస్టరు పనిచేయ గలుగుతాడా? పోస్టల్ సూపరింటెండెంటుగారు ఈ పెనుబల్లి ఫిర్యాదుల వాస్తవాన్ని గ్రహించగలరనే ఆశిస్తాము.

ఇటువంటి అల్లరిచిల్లరిపనులు మానుకోమని బాబురెడ్డిగారిని కోరుతున్నాము. కంపరదిలితే దొంగే కదలిందన్నట్లు; ఎత్తుకుంటే చాల యదార్థవిషయాలు బయటకు లాగవలసి వస్తుంది సుమా! —మా. వి.

### సిద్దీపురం చావు

14 తేది ఒకరైతు పొలంలో పవర్ స్ప్రేయర్ తో ఎండ్రిన్ కొడుతూ, తిరిపాలు అనే 40 ఏళ్ళ వయస్కుడైన హరిజనుడు చచ్చిపోయాడట.

పవర్ స్ప్రేయర్ ను వుపయోగించేటప్పుడు అప్రమత్తంగా వుండాలని సస్యరక్షణశాఖ పలుమార్లు హెచ్చరిస్తుంటుంది. పవర్ స్ప్రేయర్ నేకాదు; అసలు ఎండ్రిన్ వంటి విష పదార్థాలను మామూలు స్ప్రేయర్ తో చల్లినా, తగినంత జాగ్రత్తగా వుండడం అవసరం. లేకుంటే ఇటువంటి ప్రమాదాలు తప్పవు.

### కందుకూరు అమెచూర్స్

అమెచూర్స్ అథెలెటిక్ అండ్ డ్రమెటిక్ అసోసియేషన్ వారు 8 నుండి 10 తేదివరకు బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంలోనే 10 తేది సాయంత్రం, కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ టి. కె. కృష్ణస్వామి అధ్యక్షతన అమెచూర్స్ డే ఒక సభ జరిపారు. శ్రీ కె. కమలాకర్ స్వాగతం చెప్పారు. సంఘ అధ్యక్షులు డాక్టరు కె. సత్యనారాయణరెడ్డి సంఘలక్ష్యాలను వివరించారు. 'రాజ్ మహల్' స్వంతదారు శ్రీ సతీర్ బాషా విజేతలకు బహుమతులందజేశారు. కార్యదర్శి శ్రీ విజయప్రసాదరెడ్డి ధన్యవాదాలు చెప్పారు. శ్రీ బాబా కమ్ముం సంగీతం వినిపించారు.

బాల్ బ్యాడ్మింటన్ లో ఆల్ రౌండ్- కందుకూరు క్లబ్ లో టి. ఆర్. ఆర్. కాలేజివారు ప్రథమ బహుమతులు పొందారు.

### వెంకటగిరి టీచర్లు

12 తేది దాదాపు 150 మంది ఉపాధ్యాయులు వూరేగింపుజరిపి, సాయంత్రం

—తరువా 11 వ పేజీలో

# * * * ప్రశ్నోత్తరావళి * * *

**టి. రాధాకృష్ణారెడ్డి — కోట**
ప్ర: 'వీరవీర' ఇంకా విడుదల కాలేదేమి?
జ: చిత్రం పూర్తి అయిందికాని చిక్కుల్లో వున్నదని వార్త.

**కె. యం. రావు — పాపిరెడ్డిపాళెం**
ప్ర: గురూ! ఈనాడు 'ముద్దులు' విషయం పెద్దసమస్య అయినది. దాని పరిష్కారము ఏమి చేయదలచినది త్వరగా తెలపండి!
జ: మన సినిమాలను ఆడవారుసైతం చూడాలిగాబట్టి తెలుగుచిత్రాల్లో ముద్దు లెక్కువగా పెట్టేందుకు నిర్మాతలు సాహసించరు.

**యు. పి. నరసింహులు — చేజర్ల**
ప్ర: 'పెళ్ళిపెళ్ళి' చిత్రకథను కృష్ణ-విజయనిర్మలను ఆధారంగా తీసుకొని రచించారా?
జ: పేరునుబట్టి మీరు అనుకుని వుంటారు. అదొక తమిళచిత్రం ఆధారంగా తయారైనది.

**ఎ. మస్తాన్‌రావు — కావలి**
ప్ర: ఎస్. వి. రంగారావుగారు ఈ మధ్య రామారావుగారి చిత్రములలో కనిపించటములేదు. కారణమేమి?
జ: అవి సినిమా రాజకీయాలు

**యం. ఉదయలక్ష్మి — కోట**
ప్ర: నేను నాగేశ్వరరావును కలసుకొనవలయునని ఎన్నోకలలు కనుచున్నాను. నా కోరిక ఫలిస్తుందా?
జ: అదేమీ అసాధ్యంకాదు.

**జి. లక్ష్మీనారాయణ — బుచ్చి**
ప్ర: కృష్ణకు విజయనిర్మల రెండవభార్య అనుకుంటాము. మొదటిభార్య ఏమైనట్లు? అలాగే విజయనిర్మలకు కృష్ణ రెండవభర్త అనుకుంటాను. మొదటి భర్త ఏమైనట్లు?
జ: ఇద్దరికీ యిద్దరూ వున్నారు.

**ఆర్. మణికుమార్ — కావలి**
ప్ర: ఎడిటర్‌గారూ! కొన్నిపత్రికలు సినీ దూర్శకులను గురించి అనవసరంగా వ్రాస్తారుగదా వారిమీద సినీ దూర్శకులు చర్య తీసికొనరా? లేక వారు నిజంగా జరిగిందే వ్రాస్తారా?
జ: అలాంటి రచనలను ప్రచురించేయటం మానేశారు.

**ఎ. వి. సుబ్బారావు — నెల్లూరు**
ప్ర: 'సిపాయి చిన్నయ్య' లో చిన్నయ్య తన తల్లిమరణానికి కారణం చేస్తుంటే చూస్తూ వూరకున్నాడు. ప్రపంచంలో యిటువంటి సంఘటనలు జరిగివుంటాయా అండీ?
జ: అది 'సినిమా సెంటిమెంట్'! అనహజమైనవాటిని చూచే ప్రేక్షకులు 'అయ్యో పాపం' అంటారని సినిమా సూత్రం.

**టి. వి. ఆర్. — కలిగిరి**
ప్ర: ముక్కామల హీరోగా నటించిన మొదటిచిత్రము ఏమిటి?
జ: మరదలు పెళ్ళి

**యం. సిరాజ్ — కావలి**
ప్ర: తెరపై సెక్సును అమితంగా ఒలకపోస్తూ, తెరపై ముద్దంటే మా కిష్టం లేదు అని ఎందుకంటున్నారు?
జ: అదంతా బూటకం.

**కె. ధనంజయ — చిల్లకూరు**
ప్ర: తలేతమ్ముడులో ఎన్. టి. రామారావు టెలిఫోన్‌బూత్‌నుండి మగవాడిననుకు గొంతుమార్చి ఆడగొంతుగా మాటలాడుతాడు. ఆ గొంతు ఆయన స్వంతంగా మాట్లాడిందా, లేక వేరొకరు మాట్లాడారా? తెల్పండి!
జ: ఆయనదే.

**ఎ. మనోహరరెడ్డి — మనుబోలు**
ప్ర: ఎ. నాగేశ్వరరావు ఏ చిత్రములోనూ దర్శకత్వం వహించలేదని, పోయినవారం జవాబిచ్చారే. ఏమి! అతడు దర్శకత్వము వహిస్తే చిత్రం ఫెయిల్ అవుతుందనా! లేక అతనికి దర్శకత్వం వహించుట చేతగాదనా! దీన్నిబట్టి చూస్తుంటే అతనికి పద్మశ్రీ బిరుదు ఇచ్చినందువల్ల ఆ పద్మశ్రీ బిరుదు యొక్క విలువ తగ్గిపోయిందికదూ! మీ ఉద్దేశ్యమేమిటి?
జ: 'ప్రత్యక్షంగా' అని జవాబిచ్చాను. కాని ఆయన సలహాలతో చాలాజరిగాయి. ఈనాటి దర్శకులకన్నా ఆయన తక్కువేమీ తిన్నవాడుకాదు. ఆయనకిచ్చిన 'పద్మశ్రీ' బిరుదుకూ దర్శకత్వానికీ సంబంధంలేదు.

**ఎ. రామచంద్రారెడ్డి — బుచ్చి**
ప్ర: బుద్ధిమంతుడు చిత్రంలో నాగేశ్వరరావుగారి ద్విపాత్రాభినయంలో ఏ పాత్ర మీకు నచ్చినది? చిత్రము నీతి బాగున్నదా?
జ: ఆ రకమైన రెండు వేషాల్లోనూ నాగేశ్వరరావును యింతకుముందే చూచి ఆనందించాను కాబట్టి నాకు కొత్తగా లేదు.

**జి. ప్రభాకరరావు — కందుకూరు**
ప్ర: పద్మశ్రీ భానుమతిగారు తెరపైరుగ్గా వస్తారా? భానుమతిగారు అష్టదిగ్గజాలలో చిత్రంలో నటించుచున్నదా?
జ: స్వస్తతాకి అలాగే అనుకోవచ్చు.

**ఖాదర్‌హుస్సేన్ — కావలి**
ప్ర: "సిపాయి చిన్నయ్య"లో చివరకు ఇద్దరు కథానాయకులు జీవించే వుంటారు. మరి సముద్రంలో కొట్టుక వచ్చిన శవం ఎవరిది? అది ప్రేక్షకులకు కనబడకుండా ఆ సన్నివేశాన్ని చిత్రీకరించడంలో దర్శకుని ఉద్దేశ్యం ఏమిటి?
జ: అదేశవం - రెండో నాగేశ్వరరావుదన్న మాట

**జి. మునిరెడ్డి — కలిచేడు**
ప్ర: చిత్రసమీక్ష విమర్శఅంటే ఏమిటి? దీని తేడాఏమి?
జ: సమీక్షలో మంచి చెడులుంటాయి విమర్శలో మంచి ఉండదు.

**జయమణిరాజు — దొనకొండ**
ప్ర: సినీనటి విజయనిర్మల తనభర్త హీరో కృష్ణకు మరల విడాకులిచ్చినదట! నిజమేనా?
జ: శుద్ధ అబద్ధం.

**టి. నాగేశ్వరరావు — కలిచేడు**
ప్ర: నిండుసంసారములో అంజలి నేరుగ రామారావుగారి అద్దెనుపేరిట పుత్రముచ్చామ్రుందే? ఆమెకు ఆతనిఅద్దెను ఎలా తెలుస్తుంది?
జ: తెలుగు సినిమాలో యిలాంటి అసందర్భాలెన్నో వుంటాయి. వాటిని పట్టించుకుంటే లాభంలేదు.

**బి. మోహనరావు బో. చిరువెళ్ల**
ప్ర: చిత్రాలలో ప్రేమలకు పెద్దలిద్దరు అంతస్తులు అంతస్తులు అడ్డొస్తాయేకాని, కులగోత్రాలు అడ్డురావే!
జ: అన్నిటికీ అతీతమైంది నిజమైనప్రేమ!

**ఖాదర్‌హుస్సేన్ — కావలి**
ప్ర: ఎలుకలతో కొండలతోయుద్ధం చూడ ముచ్చటగావుంది. ఈగలు దోమలతో కూడా యుద్ధం చూపిస్తే ఆంధ్రుల అభీష్టం పూర్తిగా తీరిపోతుంది. విఠలాచార్య గారికి ఈ విషయం కాస్త తెలియ చేస్తారుగదూ!
జ: నేను తెలియచేయ నవసరంలేదు; ఆయనే ఈపాటికి తెలిసికొని వుంటాడు!

**జి. కె. సుధాకరరెడ్డి — నెల్లూరు**
ప్ర: 'మనుషులు మారాలి' సినిమా నుచూచి మనుష్యులు మారుతారంటారా?
జ: నిర్మాతల వుద్దేశ్యం మనుషులు మారాలని కాదు; మనీ రావాలని!

**'కేసరి' — విద్యానగర్**
ప్ర: 'మనుషులు మారాలి'లో మధుసూదనరావుగారు కమ్యూనిజమును ప్రవేశపెట్టి ఎర్రజెండాను రెపరెపలాడించారు కాని, కడకు ధనవంతులకు వ్యతిరేకముగా పోరాడినచో వరాజయము తప్పదని నిరూపించారు. ఈ చిత్రం దేశ పురోభివృద్ధికి ఆటంకంకాదా?
జ: చిత్రవిజయానికి ఆటంకం కాదుగదా!

**వి. వెం. శి. రా. కృష్ణ — ఏలూరు**
ప్ర: అక్కినేని నాగేశ్వరరావు ఆనుభవమున్న పాతసంస్థలకు తప్ప కొత్త సంస్థలు తీసే చిత్రాలలో నటించడు, కారణం?
జ: చిత్రం పూర్తిచేస్తారనే నమ్మకం లేకపోవ!

**జి. మునిరెడ్డి — కలిచేడు**
ప్ర: 'మనుషులు మారాలి' లో కమ్యూనిజం సోషలిజం ఏది ఎంత మోతాదులలో వుంది? కార్మిక విప్లవాత్మకమైన ఈ చిత్రానికి ఆ వార్డు లభించగలదా? మన సోషలిజానికి ఇది ఎంత వరకు వుపయోగపడగలదు?
జ: ఇందులో జరగాలుతప్ప 'ఇజాలు' మాత్రం కనపడలేదు. తెలిసినవాళ్లు ఈ చిత్రాన్ని లాభాలకోసం తీశారు కాని ఇజాలకోసంకాదు. ఇక అవార్డు అంటారా- సోషలిజంగావు కేకలు వినబడుతున్న ఈ రోజుల్లో ఆ వార్డు వస్తే అంత ఆశ్చర్యకరమేమీకాదు!

— —

## కాంగ్రెస్ చీలికలు

(4 వ పేజీ తరువాయి)

యున్న చిల్లరమల్లర పార్టీలకు సిలువసిదే లేదు కట్టి అనామకులు ఒక్కటైనప్పటికి వారి బలగమెంత!

మూడువాలుగు చీలికలైన కమ్యూనిస్టు పార్టీలు తమపైన తామే దుమ్మెత్తిపోసుకుంటూ పశ్చిమబెంగాలు, కేరళ రాష్ట్రాలలో మంటముపట్టినతీరు ఎవ్వరు మరువగలరు? ఇక అన్నతంత్రులుగా మారిపోయిన స్వతంత్రులు, జనం అదృశ్యమౌతున్న జనసంఘాలు, జహాంనాయకత్వంతో కూలిపోతుండే సోషలిస్టు పార్టీలసంగతి అనుకోవలసిన అవసరం లేదుగదా!

పై పరిస్థితులలో అరాజకం తప్పనిసరి. మిలిటరీ ప్రభుత్వాలకు ప్రతిదేశంలోను అరాచకమే దారితీస్తుంటుంది. మిలిటరీ స్వాధీనమైన దేశాలలో ప్రెసిడెంట్లు కీలుబొమ్మలే. ఈగతి పట్టినందువల్లనే బీరాలో గత మూడు సంవత్సరాలలో దాదాపు కోటిమందిని ప్రాణాలు పోగొట్టుకున్నది; పాకిస్తానులో ప్రజాస్వామ్యము కట్టివేయబడినది; ఆఫ్రికాలోని చిన్నదేశాలలో సైనికులు ధరించిన తలలు వీధి దుమ్ముల్లో పొర్లాడుతుండేవి. ఈ గతి మనకుకూడా పట్టవలెనా?

పార్టీలు ఎట్లు తగులబడ్డా ప్రభుత్వాలు కొట్టిపోకూడదు. ప్రభుత్వ పదవిని కదిలించడం ప్రమాదము. ఈ ప్రమాదాన్ని వూహించలేకపోవడం అంతకన్న హెచ్చు ప్రమాదము!

— —

# గాంధీజీ పర్యటన

( 4 వ పేజీ తరువాయి )

రూపాయల కానుకను సమర్పించుకొన్నారు. అప్పుడు పఠనమందిరమునకు వేసిన శంకుస్థాపన రాయిచరిత కాలవ్యవధిలో మహాత్ముడుచూచి దాన్ని తీసుకొని స్త్రీలసభకు బయలుదేరిరి. ఇది 'స్వతంత్ర' పత్రిక కథనం. ఇతర గాంధీశిలాఫలకాలమాదిరే ఇదికూడా! అప్పుడా పఠనమందిరం ఏమైందోకూడా తెలియదు. అన్యాయం! అయినా గాంధీగారి చిహ్నమే లేకుండాపోయింది నెల్లూరుకు!)

మళ్ళీ గూడూరులో కూడా నగలప్రస్తావన రాకపోలేదు. గూడూరు హిందీ ప్రచారమండలివారు మహాత్మునికి తమ స్వాగతపత్రం పదేళ్ళ వయస్సుగల హిందీ రాష్ట్రభాషా విద్యార్థిని తస్నీరు రమణయ్యగారి పుత్రిక సుబ్బమ్మద్వారా సమర్పించారు. ఆ బాలిక మహాత్మునివారికి రెండు ఖద్దరు సూత్రహారాలనువేసి స్వాగతపత్రం చదివింది. అపరిమితానందంతో మహాత్ముడు ఆ బాలికకు పాత హారంవేసి నెమ్మదిగా చెంపతాయవేస్తూ (ఆమె చేతికెట్టుకు వేలాడుతున్న గాజులచూచి) "నగలేమిలేవా? ఈ గాజులవెండి నీ నగలపెట్టేదేనా?" అని చలోక్తిగా నవ్వుతూ అన్నాడు.

ఇట్లా దాదాపు ప్రతిచోటకూడా, గాంధీగారు 'నగలదాహం' కనపర్చారు. మన ఆడవాళ్ళను చిన్నాపెద్దవాళ్ళను నగలిచ్చేయమంటూ వేధించుకతిన్నాడు; దాదాపు మెడలో బంగారపునగ కనపడితే బలవంతంగా అడిగి లాక్కున్నాడనే చెప్పాలి. నగలమీద మోహం వదులుకోమన్నాడు, నిరాడంబరంగా వుండమన్నాడు. కానీ యీనాటికీ ఆ మానసిక పరివర్తన మనలోనూ మన ఆడవాళ్ళలోనూ రాలేదు. ఇకముందు వచ్చే సూచనకూడాలేదు.

ముఖ్యంగా మన మధ్యతరగతి- సంపన్న తరగతి కుటుంబాలవారిలో యీ బంగారుదాహం చెప్పనలవిగాకుండావుంది. ఈమధ్యనే జరిగిన పాత నెల్లూరు మారాజుల పెళ్ళిలో పెళ్ళికూతురుకు పెట్టిన బంగారు- వజ్రాల నగల ఖరీదు 1 లక్ష 20 వేలంటు చదనే అంచనావేశాడు నామిత్రుడొకడు. ఇక ఆ పెళ్లికొచ్చిన 'రిచ్' అమ్మలక్కలు ధరించిన నగలు మొత్తం ఖరీదు బహుశా 30-40 లక్షలకు మించిపోవచ్చు నన్నాడు.

ఇప్పటి మన పెద్ద పెళ్ళిళ్ళలో పెళ్ళికొడుకులకిచ్చే ప్రతిలక్షరూపాయల నగదు కట్నంగాక మరో 20-30 వేల మేరకు నగలుకూడా పెట్టాలనే షరతు మామూలైపోయిందనుకోండి. 20 వేల రూపాయలు కట్నమైతే విధిగా మరో 5-6 వేల రూపాయల నగలు పెట్టాలగదా! నెల్లూరులో ఈమధ్యన అంటే ఈ 10-15 ఏళ్లకాలంలో ఎర్ని 'కుదువబంగళ్ళు' వెలిశాయంటే- దాదాపు 120 బంగళ్ళుటూ లెక్కవేస్తుండి నాడు పాత విషయజ్ఞుడు.

ఇప్పుడు దేశం మొత్తంమీద ప్రయివేటు వ్యక్తుల యిళ్లలో మూల్గుతున్న బంగారం ఖరీదు గట్టి షరాబులేదేమో మన ఆర్థిక శాస్త్రవేత్తల అంచనా 3000-5000 కోట్ల రూపాయలమధ్య వుంటుందన్నారు. ఇంత సంపద ఎందుకూ కొరగాకుండామూల్గేంతమ- పెద్ద పారిశ్రామికాభ్యుదయానికి సరిపడే మూలధనం(క్యాపిటల్)గా ఉత్పాదక గా వినియోగించవచ్చుగదా అంటాడు- కానార్డ్ సెగల్. తన 'క్రయిసిస్ ఆఫ్ ఇండియా' అనే గ్రంథంలో. ఇది అసత్యం కాదుగదా!

ఇప్పుడు దేశంలో బంగారంధర అంతర్జాతీయ మార్కెట్‌రేటుకన్నా దాదాపు రెండింతలు పలుకుతున్నది కాబట్టి గోల్డ్ స్మగ్లర్ల స్వర్గమైపోయింది దేశం. బ్లాక్‌మనీ వున్న బడాబాబు సంపన్నులకు బంగారం, నగలు, ఇతర ఆభరణాలు 'కవచాలు'గా మారిపోయినాయి.

ఈ సందర్భంలో 'ఇల్‌స్ట్రేటెడ్ వీక్లీ' దీపావళి సంచికలో- "ధనవంతులు ఇంకా ధనవంతులుగానూ, బీదవాళ్లు ఇంకా బీదవాళ్లుగానూ" తయారవుతున్నారంటూ వచ్చిన వదిత్రవ్యాసంలో 'కమలనూరి' గారి వాక్యాలు చూడండి:

"...The richer ten percent of our population who grab more than a third of our entire national income batten on their riches. Thier chief aim in life would appear to be to collect more cars, build bigger houses, visit night clubs and costly restaurants, hold lavish parties especially to celebrate weddings where all rules of guest limitation, the number of courses to be served and prohibition against liquor are spurned. Scotch whisky which sells ar Rs. 150 per bottle flows like the waters of the Ganga. The rich also amass easily negotiable assets like gold and jewellery.

"Perhaps poverty is so profound and all pervasive that it has sapped all sense of security among the rich. Their apetite for gold is insatible. Little wonder that the price of this metal in India is twice as much as in other countries. The smugglar reaps a bumper harvest...."

కడకు ఈ వాక్యాలతో గాంధీగారి నెల్లూరు పర్యటన సీరియల్‌ను ముగించవల్సి రావడం మనదేశ విధి వైపరీత్యం గాక మరేమిటి?

— —


హంస
విత్తనములు
నా వద్ద విక్రయమునకు
సిద్ధముగ నున్నవి.
ఇప్పగుంట వెంకటకృష్ణారెడ్డి,
బుచ్చిరెడ్డిపాళెం.


గుంటూరు డి॥ ము॥ కోర్టులో
S. C. No. 384 of 1969

బొంసెట్టి రావనయ్య —వాది.
మైనేని వెంకటేశ్వర్లు - లగడపాడు
.... —ప్రతివాది.

ఈ నెంబరు వాది ప్రతివాదివల్ల రావలసిన దావామొత్తము రూ. 300 లు రాబట్టుకొనుటకు దావాచేయగా 4-12-69 తేదికి నోటీసు సమిత్తం వాయిదా వేయబడినది. ఆ తేదీన జరుగునన్నచో ప్రతివాది వాయిదారోజు ఉదయం గం. 10-30 లకు హాజరై కోర్టువారికి మనవి చేసుకొనవలయును.

—రామరాజు లక్ష్మీనారాయణ
వాది అడ్వకేటు.

## జమీన్‌రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 16-00 |
| 6 మాసములకు | రు. 8-00 |
| విడిప్రతి | రు. 0-30 |


### కందుకూరు డి॥ ము॥ కోర్టులో
E. P. 44 of 69. S. C. 200 of 66.

షేకు వస్తానుసాహెబు
—వాది - డిక్రీహోల్డరు.

సయ్యద్ ఖాశింసాహెబు
—ప్రతివాది - జె. డెట్టరు.

యాలం ప్రకటన:—

పై నెంబరు డిక్రీబాకీ, ఖర్చుల బాబత్తు కొనుటకుగాను ప్రతివాది తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తులు పై కోర్టువారి యెదుట 8-12-69 తేదిన పగలు 11 గంటలనుంచి బహిరంగముగా యాలము వేయబడును. కొనదలచినవారు వచ్చి యాలములో పాల్గొనవచ్చును.

షెడ్యూలు:—

(1) కందుకూరు తాలూకా, మర్లపాడు గ్రామంలోని ప్రతివాది తాలూకు నె 1878 రు పట్టాదాఖలా సర్వే నె 484 రు యె 5-38 సెంట్లలో ప్రతివాది తాలూకు యె 0-70 టుకు హద్దులు:- [తూ] పావయ్యగారి వరసయ్య బాలికర్ర [ద] కాయిపేటకు పోవు సర్కారుకోడు [ప] షేకు ఆల్లీసాహెబు భూమి [ఉ] రామిశెట్టి నాగయ్య భూమి. ఈ నాలుగు హద్దులలోని 0-70 సెంట్లు లేక (0-283 హె॥) మెట్టభూమి.

వాది క్రయం రూ. 50/- లు
అమీనా క్రయం రూ. 280/- లు
కోర్టువారిక్రయం రూ. 300/- లు

(2) కందుకూరు తాలూకా, మర్లపాడు గ్రామంలో నె 171 రు పట్టాదాఖలా సర్వే నె 202/2 రు యె 1-60 టు భూమికి హద్దులు:- [తూ] కూరకూటి నరసయ్య భూమి [ద] బినపవని గ్రామమునసబు రంగయ్యగారి బీడు [ప] దారా ఎర్రయ్య భూమి [ఉ] మాలవాగు. ఈ నాలుగు హద్దులలోని యె 1-60 సెంట్లు లేక (0-648 హెక్టార్లు) మెట్టభూమి.

వాది క్రయం రూ. 100/- లు
అమీనా క్రయం రూ. 640/- లు
కోర్టువారిక్రయం రూ. 650/- లు

—వి. తిరుపతినాయుడు,
డి. హో. అడ్వకేటు—కందుకూరు.

### బాపట్ల డి॥ ము॥ కోర్టులో
S.C. 629 of 66 E.P. 208 of 69

అమరా కనకమ్మ —డిక్రీహోల్డరు
బక్క వెంకటకోటేశ్వరమ్మ— జె. డెట్టరు.

గుంటూరు డి॥ చీరాల సబ్ డి॥ లో చేరిన చీరాలలోని జె. డెట్టరు తాలూకు అమ్మబడి వేలంవేయవలసిన స్థిరాస్తి వివరం:

డి. నెం. 409/3 రు యె 0-68 టు
డి. నెం. 409/5 రు యె 0-43 టు
డి. నెం. 409/7 రు యె 0-29 టు
డి. నెం. 411/5 రు యె 0-24 టు
డి. నెం. 409/10రు యె 0-74 టులో నమిస్థిన యె 0-50 సెంట్లు. మొత్తం యె 2-14 టు శేషమాగాణిభూమి.

సర్కారుపాట రూ. 1000/- లు
వేలంవాయిదా 8-12-69 తేది.

షరా: 7-4-61 తేదిగల రూ. 750/- లు నెల 1-కి 100-కి 0-50 పైసలు వడ్డీతో డి. హో. పేర జె. డి. వ్రాయించి ఇచ్చిన తాకట్టు దస్తావేజుకు లోబడి వేలం కావలెను. 15-3-62 తేది గల రూ. 500/- లకు నెల 1-కి 100-కి 0.50 వడ్డీతో వద్మనాభుని వెంకటసుబ్బమ్మ పేర జె. డెట్టరు వ్రాయించియిచ్చిన తాకట్టు దస్తావేజుకు డి. హో. లోబడుటలేదు. కోర్టువారు యీ తాకట్టుకు లోబడి వేలము జరిపించుటకు షరత్తు చేసినారు. డిక్రీహోల్డరు అలాయిదాగా చర్య జరుపుకుంటాడు.

—ఎం. వి. రామమూర్తి—అడ్వకేటు.

### ఇల్లు—ఖాళీస్థలం అమ్మబడును

నెల్లూరు దర్గామిట్టలో స్త్రీలకళాశాలకు సమీపం, పోలీసు గ్రౌండుకు తూర్పున 4 భాగములు గల మిద్దె ఇల్లు, దానివెనుక పైభాగమున్న ఖాళీస్థలం విక్రయించబడును. వివరములకు:—

కాకాని చంద్రశేఖరరెడ్డి,
దర్గామిట్ట—నెల్లూరు-3.

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
## వేలం నోటీసు

నెల్లూరు సాల్ట్ డివిజన్, శ్రీహరికోట నెల్లూరు రేంజీయొక్క స్టాంపు వేషన్లు, స్టాంపు వేషన్ సైట్లు యొక్క వేలము, నెల్లూరు సాల్ట్ జిల్లాఫారెస్టు ఆఫీసరు వారిచే, నెల్లూరుజిల్లా సాల్ట్ ఫారెస్టు ఆఫీసువద్ద 26-11-1969 తేది ఉదయం 9 గంటల నుండి జరుపబడును. యూనిట్లవివరములు మరియు వేలం నిబంధనలు, నెల్లూరుసాల్ట్ జిల్లా ఫారెస్టు ఆఫీసరువద్దనుండి పొందవచ్చును.

సి హెచ్. లక్ష్మీపతి
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
నెల్లూరు సాల్ట్ డివిజన్.

### కోవూరు డి॥ ము॥ కోర్టులో
E. P. No. 23 of 1969.
K. O. S. No. 41 of 1965.

వముజాల శేషయ్య —వాది.
యిన్నకోట వెంకయ్య వగైరా
.... —ప్రతివాదులు.

యిందుక్రింద వివరించిన ప్రతివాదుల తాలూకు స్థిరాస్థిని పైకోర్టువారు 1-12-69 తేదిన బహిరంగ యాలము వేయుదురు.

షెడ్యూలు:—

నెల్లూరు రి. డి. యిలాకా, కోవూరు తాలూకా, కోవూరు సబ్ రి. లో చేరిన, వడుగుపాడు గ్రామములోని ప్రతివాదుల తాలూకు స్థిరాస్తి వివరం:- నె. 1889 రు పట్టాదాఖలా మాగాణి సర్వే నె. 164 రు యె 4-21 సెంట్లు.

షరా:- 21-6-1960 తేదిన ప్రతివాదులు లేటు చతుర్వేదుల రామచంద్రయ్యకు వ్రాసిన మూవుడు ఆనుమానపత్రం రూ. 7000-00 లు అసలు ఫాయిదాలకు లోబడి.

వాది క్రయం రూ. 8000/- లు.
అమీనా క్రయం రూ. 17,000/- లు.

—బి. వి. రమణారెడ్డి,
వాది అడ్వకేటు—కోవూరు.

### పశ్చిమ గోదావరి జిల్లాకోర్టులో
I. A. 708 of 69. O. S. 19 of 68.

మోదర్ల వెంకటప్పారావుగారువగైరా, సాకిన్, ఏలూరు - B. D. M. C. - వాదులు.
(1) వీరంకి పోతురాజు (8) పామర్తి సుబ్బారావు అనే సుబ్బాయమ్మ (8) కాసాని తిరుమలయ్య —ప్రతివాదులు.

వాదులు తరపు పబ్లికేషను:—

ఈ నెంబరు దావాలోని ప్రిలిమినరీ డిక్రీఇబ్బత్తి పైనల్ డిక్రీ ప్యాస్ చేయించమని వాదులు ఈ నెంబరు ప్రతివాదులు వగైరాలపైన పిటీషన్ దాఖలుచేసినారు. సదరు పిటీషన్ గ్రంథములో పై ప్రతివాదులకు నోటీసులకు 29-11-69 తేదికి వాయిదావేయబడినది. సదరు గ్రంథములో ఏమైనా ఆక్షేపణలు వున్నచో వాయిదారోజు పగలు 11 గంటకు పైకోర్టుకుహాజరై తెలియపరచుకోవలెను. లేనియెడల యెక్సుపార్టీ వుత్తర్వులు పొందదగునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

—కంచిరాజు వెంకటసూర్యారావు,
వాదుల అడ్వకేటు.

# వారం...వారం...

(3 వ పేజీతరువ)

దీపావళి, అంగా అప్పుడు వస్తుంది. భారత-పాక్ ప్రజలు తమ దుర్భుం గాదించిన అత్యాచారాలను విస్మరించి, ఒకర్నొకరు క్షమించుకుని, ప్రగతి పథంలో దీపాలను వెలిగిస్తారు.

లేకుంటే వుత్త టపాకాయల దీపావళే మిగిలిపోతుంది

దీపావళి, సంక్రాంతి, విజయదశమి, దుర్గపూజ, రామలీల, హోలీ - ఇవన్నీ సాంప్రదాయికంగా జరిపేస్తున్నారు. అట్లా కాకుండా అప్పటి మన జీవనానికి, వాటికీ ముడిపడవలెను.

ఎంతో సొమ్ము దుబారాచేస్తాం. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ పండుగలు జరుపుతాం. నేడు, రేపు మన జీవితవ్యానికి, ఈ పండుగలకుగల సంబంధమేమి? దీంపై కాస్త ఆలోచించిపితే బాగా వుండును. భావుకులైనవారు ఇందుకు పూనుకుంటే?

• • •

దీపం వెలిగించడం దీపావళిలో ముఖ్యం. మనదేశానికి అటువంటి దీపం వెలిగించినవారిలో నెహ్రూ గొప్పవాడు.

నెహ్రూ చర్యలలో అనేకం వివాదగ్రస్తమైనవి. అంతకంటె బాగా చేయడానికి వీలుండెనని విమర్శకులంటారు. కావచ్చును. కాని మనం ఆలోచించవలసినది మొత్తాన నెహ్రూ దేశంలో చేసినవని ఎటువంటివి?

సుభాష్‌చంద్రబోస్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా నియమించిన ప్లానింగ్ కమిటీకి నాయకుడైవుండి, ఆ దృష్టిని మరువక, తాను ప్రధానికాగానే ప్లానింగ్ కమిషన్ నిర్మాణానికి పూనుకున్నాడు. అది ఒక ప్రభుత్వమంత సృష్టి అయ్యేనరికి, దానిని కత్తిరించి, సవరింపుచేయడమైనది.

ఒకే మితవాదులకు అతివాదులకు వచ్చిన ప్రతి సంఘర్షణలో నెహ్రూ మితవాదులవైపేవుండెను లేదా తటస్థంగా వుండెను లేదా ఉభయులకు చెందినట్లుండెను. ఈ విధంగా ఆయన జాతీయనాయకుడైనాడు.

పటేల్ కన్నుమూసేవరకు సోషలిజమును వడిదిపెట్టినాడు. అతర్వాత మెల్లిగా దానినితీసి కాంగ్రెసుకు సోషలిస్టు పోకడను కల్పించినట్లు ప్రదర్శించినాడు. అంతా ప్రదర్శనంకాదు సుమండీ, కొంత ఆదిశలో చర్యజరిగింది.

పటేలుకు ఈయన భయపడ్డాడో, ఈయనకు పటేల్ భయపడ్డాడో ఆలోగుట్టు పెరుమాళ్ళకెరుక.

కాంగ్రెస్ సంస్థను మొత్తాన భద్రంగా ఆయన కాపాడినాడు. ఆయన భావాలు గలవారు దానివెలుపల తన్నుకలాడుతూ వుంటే ఆయన భావాలను వమ్ముచేసేవారు ఆ సంస్థగోడూరి ఆయన పేరుచెప్పుకుం దేశంలో సంచరించి చరితార్థులైనారు.

ఆ గుంపులోనుంచే వుట్టుక వచ్చింది సిండికేట్! దానిని సంహరించవలసిన అవసరం బిడ్డకు గలిగింది!

ఇక ఆ గొడవ వదలి, ప్లానింగ్ కాకుండా నెహ్రూచేసిన రెండవ ఘనకార్యం సంగతి విందాం.

ప్రజాస్వామ్యాన్ని దేశంలో నెహ్రూ నిల్పినాడు. ఒకానొకదశలో తల్చుకుంటే తాను నియంతగా దేశాన్ని పాలించగలిగి వుండెను. బినా ఆ వైపుకు ఆయనదృష్టి ఎన్నడూ పోలేదు.

ప్లానింగ్, ప్రజాస్వామ్యం— ఈ రెండు దీపాలను దేశంలో నెహ్రూ వెలిగించాడు.

సోషలిజం అనే దివిటీని కాస్త ఆయన వెలిగించాడు కాని అది ఏమంత కాంతివంతమైనం కాలేదు. సోషలిస్టులు, కమ్యూనిస్టులు దానిని కాపాడలేరు. సోషలిస్టే తరులు దానికి భయపడలేదు.

చైనా విషయంలో ద్రోహం జరిగింది. అప్పటికైనా, ధైర్యంగా నిల్చి ఆయన పోరాడినాడు. టిబెట్ దానంచేసి, దలైలామాను కాపాడినాడు. చైనా ద్రోహానికి అదే కారణమంటారు.

ఆ పట్టం వదిలేస్తే, నెహ్రూ 1939 లా హోర్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా తన్ను గూర్చి 'సోషలిస్ట్ అండ్ రిపబ్లికన్' అని చేసుకున్న వర్ణన సార్థకం అయ్యేట్లుగానే ప్రవర్తించుకుని, నన్నా' తుదైదాటిపోయాడని చెప్పక తప్పదు.

మరచినాము, సైన్స్‌వ్యాప్తికి- ఆటమిక్ శక్తిం వృద్ధికి విద్యాల నిర్మాణానికి- భారీ పరిశ్రమల నిర్మాణానికి- పెద్ద ప్రాజెక్టుల స్థాపనకూ ఆయన చేసినకృషి మరువరానిది.

నిశ్శబ్దంగా, మాడర్న్ ఇండియా స్వరూపాన్ని ఆయన నిద్దినాడు.

తరతరాల పిల్లలు (బాలబాలికలు, యువజనులు) చదివి ఆనందించగల గ్రంథాలను ఆయన మనకిచ్చినాడు. ఒక గ్రంథం పేరు డిస్కవరీ ఆఫ్ ఇండియా (భారతదేశాన్ని తిరిగి గ్రానడం). రెండవ దానిపేరు గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ (ప్రపంచ చరిత్రలోకి తొంగిచూపు).

ఇప్పుడీయనపేరిట ఒక విశ్వవిద్యాలయం నెలకొనడం ఎంతో సరసంగా వున్నది. ఆయనకు చక్కని స్మారకచిహ్నం. దానికి బాబాపట్టిన 'విద్యావేత్త' అనిపించుకునే వ్యక్తినిగాక ఉదారాశయాలు- ముందుచూపు- మంచి అనుభవంగల జి. పార్థసారథి వంటి వ్యక్తిని వైస్ ఛాన్సలర్‌గా నియమించడం మరింత ప్రశంసనీయం.

——

## లోకవృత్తం

(3 వ పేజీతరువ)

గొడవను పట్టించుకోలేదు.

కడకు పాలస్తీనానుంచి నిరాధారంగా వచ్చిన అరబ్బుల సంగతి పరిష్కారం కాకుండానే పోయింది. పాలస్తీనా విమోచన సమరసంఘం ఏర్పడింది. అరబ్బీ రాజ్యాలన్నీ కలిసివచ్చినా రాకున్నా, ఈ సంఘపు గెరిల్లాలు, కమాండోలు తమ ఆశయం నెరవేరే వరకూ నిద్రపోరు.

ఈ లోగా ఈజిప్టు (అరబ్ రిపబ్లిక్) అధినేత నాజర్ అమెరికాకు విరోధి అయినాడు. ఇజ్రాయిల్ దుష్టశక్తిగా ఎర్రటి ప్రపంచంలో పరిగణనకు వచ్చింది.

కాని ఇజ్రాయిల్ పై పగ సాధించడానికి రష్యా ఇక పూనుకోదు దానిమీద ఒత్తిడి ఎక్కువైనది. ఒక రాజ్యాన్ని నాశనం చేసేదాకా, ఎర్రటి ప్రపంచంలో అంగీకారంలేదు. అరబ్ రిపబ్లిక్‌తో శాశ్వతవైరం వద్దని అమెరికన్లుకూడా అనుకున్నారు.

ఇంతలో ఇజ్రాయిల్ అరబ్ రిపబ్లిక్ పై కొట్టిన దెబ్బ రష్యా ప్రతిష్ఠకు భంగపాటు కలిగించింది. రష్యాను నమ్ముకుని అరబ్ రిపబ్లిక్ మోసపోయిందనేమాట వచ్చింది.

ఇంతేగాక అమెరికాతో వైరం సాగించాలనే పట్టుదల రష్యాకులేదు. వీలైతే ఈ ప్రాంతాన అగ్రరాజ్యాలు రెండు ఒక రకమైన విభజన చేసుకుంటవి. అది ఆయిల్ పాలిటిక్స్, ఎకనామిక్స్ (చమురుగనుల రాజకీయాలు, ఆర్థిక సరళి) మీద ఆధారపడి వుంటుంది.

అందువలన, రష్యా - అమెరికాలు, అరబ్ రాజ్యాలు, ఇజ్రాయిల్ రాజీ చర్చలకు దిగుతున్నవి. కాని పాలస్తీనా అరబ్బుల మాటేమిటి?

రాజీ కుదిరినా పెద్ద ఆటంకం. వీరి పట్ల అన్యాయమైనదికాదు. అసలు పాలస్తీనాలో యూదులకు ఆశ్రయమిచ్చినది బ్రిటను, తమపై జరిగిన అత్యాచారాలకు బాధ్యులెవరు, తమ బాధలకు పరిహారంలేదా?- అని వీరడుగుతున్నారు.

యూదులు ఎక్కడైనా బ్రతకగలరు. ప్రపంచమంతటా వారి జాతీయులు, సైంటిస్టులను, అధ్యాపకులను, వ్యాపారులను సహాయించేయగలరు. వారికి నాలుగు విద్య ఏమున్నది? పేదవారు గొప్పది. కావలసింది దక్షా వారిని గౌరవించి, వారి సేవలను పొందడం. ఇది ప్రపంచ సమస్య కావలసినది కాస్తా ఒక స్థానిక సమస్యగామారి, పాలస్తీనా అరబ్బులకు అన్యాయం జరిగింది.

ఇందుకు బాధ్యు— బ్రిటన్, అమెరికా, రష్యా. ఈ మూడురాజ్యాలు పాలస్తీనా అరబ్బులు విదుటకు వచ్చి క్షమాపణ వేడుకుని, వారిని శాంతపరచి, పాలస్తీనా విమోచన సమరయోధులకు తృప్తి కలిగించే మార్గం వెతకడం ధర్మం.

• • •

ప్రపంచ సమస్య అంతకంటె అర్థంకానిది పరిశోధన వచ్చిపడింది క్రిములను తెమికల్సును (రసాయన ద్రవ్యాలను) విషంగా మార్చి, కొన్ని స్థానిక యుద్ధాలలో, ఎవరి పక్షవ జనం వాడుకునే సిద్ధమైన, అపారంగావిద తర్లే ప్రయోగాన్ని అమెరికాలో బహుప్రవరంగా సాధించారు.

వియత్నామ్‌లో అమెరికా ఈ సాధనాలను వినియోగించిందని బెర్ట్రాండ్ రస్సెల్ ఆరోపించాడు. వియత్నాంలో సంగతి ఎట్లావున్నా, అవి దారుణమైన వని ఎవరైనా పూనుకోవడం ఘోరమని, అమెరికా వంటి పెద్ద మహారాజ్యం అనలే చేయరాని పని అని రాజాజీ హెచ్చరిస్తున్నారు.

రాజాజీ కోరిక మన్నించారు. నిజం తెలుసుకోకుండా ఆయన వల్కడు. ఆయన హెచ్చరికను అమెరికా పాటించి, ఆ విషప్రయోగసాధనాలను ఏ గంగలోనూ కల్పకుండా, ధ్వంసంచేసివేయడం మానవత్వం.

——

## పంచాంగం

### ముహూర్తం

నవంబరు 26, 28 తేదీలు ముహూర్త దినములు.

### అనూరాధకార్తె

నవంబరు 19 తేదిరాత్రి గం. 9-11 నిమిషములు మొదలు డిసెంబరు రాత్రి గం. 12-09 ని. వరకు అనూరాధకార్తె.

### మహాపుణ్యాకరసుదినమ్.

నవంబరు 23 తేది కార్తీక పూర్ణిమ, కృత్తిక ఆదివారం. ఇట్లుకూడిన సుదినం, వ్యాసపూజ సముద్రస్నానం. కృత్తికాదీపం శతవింశతి రుద్రార్చనము చేయుట మహాపుణ్యఫలము లభించును.

### నవంబరు తిథులు

22 శని చతుర్దశి రా. 3-36 గం. వ.
23 ఆది పూర్ణిమ తె 4-04 గం. వ.
వ్యాసపూర్ణిమ.
24 సోమ కృష్ణపాడ్యమి
తె. 5-02 గం. వ.
25 మంగళ విదియ పూర్తి.
26 బుధ విదియ ఉ. 6-26 గం. వ.
27 గురు తదియ ఉ. 8-05 గం. వ.
28 శుక్ర చవితి ఉ 9-56 గం. వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

——

# సాహిత్య, సాంస్కృతిక సభలు

## నెల్లూరు మొల్ల జయంతిలో డాక్టరు యశోదారెడ్డి- కావలి విశ్వోదయలో కోకా సుబ్బారావు, జి. డి. నాయుడు

మొన్న 17 తేది వర్ధమాన సమాజం ఆధ్వర్యంలో ఆర్. ఎల్. రెడ్డిగారి వార్షిక విరాళంతో మొల్ల కవయిత్రి జయంతి ఘనంగానే జరిగింది. వర్ధమాన సమాజం వారు దీక్షగా జరుపుతున్న కవి వర్ధంతుల గూర్చి వొక మిత్రుడు చలోక్తి విసిరాడు:

వీరేశలింగంగారి కవుల చరిత్రను గూర్చి స్వర్గీయ సి. ఆర్. రెడ్డిగారు చలోక్తిగా వొకమాట అన్నారట- వీరేశలింగంగారు ఆంధ్ర కవులకు గట్టిగా జాతక చక్రాలు వ్రాశారు -అనే రకంగా అన్నారట ఆ ధోరణిలోనే పైన పేర్కొన్న సాహిత్యమిత్రుడు అన్నాడు గదా- వర్ధమాన సమాజంవారు మన ప్రాచీన కవులకు ఏటేటా గట్టిగా శద్దినాలు మాత్రం పెడుతున్నారు-అన్నాడు.

నిజమేమరి, వర్ధమానసమాజం ప్రాచీనాంధ్ర కవులకు వరసగా వర్ధంతులు జరుపుతూ తద్వారా ప్రాచీనాంధ్ర సాహిత్య సమారాధనా కార్యక్రమాలకు వేదికగా వుంటూ కవివందితులను యథోచితంగా సన్మానిస్తూ వస్తున్నది.

మరి రానురాను నేటితరంవారిలో మన ప్రాచీనకావ్య సంప్రదాయం ఎరిగినవారు,

### మా ప్రత్యేక విలేఖరి

ప్రాచీన కవిత్వ పరిచయం గల్గినవారూ కరవైపోతున్నారు. పాతకావ్యాలు యిప్పటివారికి కొరుకుడుపడక కేవలం 'మ్యూజియంపీస్'లుగా తయారవుతున్నాయి.

ఈ స్థితిసరిచేసేటట్లు- విజయవాడ ఆలిండియా రేడియోవారు-'ఆధునికాంధ్ర రచయితలకు ప్రాచీనకావ్య పరిచయం అవసరమా? లేదా'-అనే చర్చనీయాంశం క్రింద వొకసాహిత్య సదస్సును ఏర్పాటుచేస్తున్నారు.

ఈ దశలో వర్ధమాన సమాజం వారు ఏర్పాటుచేస్తున్న కవిత్రయ జయంతులు, శ్రీనాథ, పోతన, మొల్ల వగైరా జయంతులు ఈ రకమైన జాగృతిని కొంతయినా కల్గిస్తున్నవనే చెప్పాలి.

ఇక అసలువిషయం- మొల్ల కవయిత్రి జయంతి- ఆర్. ఎల్. రెడ్డిగారి విరాళంతో గత సంవత్సరం మొదలై, ఏటేటా రెండు మాటవరహాల్తో (రు. 282 లు) వొక రచయిత్రిని సన్మానించే ఏర్పాట్లు గావించబడినాయి. గతపర్యాయం శ్రీమతి కె. రామలక్ష్మి ఆరుద్రగార్ని సన్మానించడం జరిగింది. ఈ తూరి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు లెక్చరర్ డాక్టర్ పి. యశోదారెడ్డిగారు వచ్చారు. మోచర్ల రామకృష్ణయ్యగారు అధ్యక్షత వహించారు. యశోదారెడ్డిగారి భర్త, ప్రఖ్యాత చిత్రకళావేత్త శ్రీ పి. టి. రెడ్డి, ఆర్. ఎల్. రెడ్డిగారలు వేదికనలంకరించారు. దొడ్ల కౌసల్యమ్మ స్త్రీల కళాశాల విద్యార్థిని కుమారి ఇందిరా ప్రియదర్శిని మొల్లరామాయణం నుండి కొన్ని పద్యాలను మధురంగా పాడారు శ్రీ మరుపూరు కోదండరామరెడ్డిగారు పరిచయ ప్రసంగం గావించారు.

డాక్టర్ యశోదారెడ్డికి చక్కని వైదుష్యం, చక్కని వక్తృత్వం వున్నాయి. అధిక ప్రసంగమేమీ లేకుండా మొల్లమ్మ కవితారీతులపై దాదాపు గంటసేపు అనర్గళంగా ఉపన్యసించారు. వాల్మీకి- రంగనాథాది రామాయణాలకన్నా మొల్ల ప్రదర్శించిన భిన్నమైన ధోరణిగూర్చి, ప్రబంధధాయలు కానరానీకుండా విభిన్నకాండలను ఎట్లా సంక్షేపపర్చి వ్రాసింది, వివిధఘట్టాల్లో వివిధవృత్తాల్లో వ్రాసిన పద్యాలను వుల్లేఖిస్తూ మొల్ల ప్రదర్శించిన ఔచిత్య సంపదను గూర్చి, మొల్ల జన్మస్థలం, కాలనిర్ణయాలలోనికి అట్టేవెళ్ళకుండా, మొల్ల కవిత్వ లోతులనుగూర్చి విపులంగా వుపన్యసించారు. మొల్లరామాయణ ముఖ్యపద్యాలన్నీ దాదాపు తడుముకోకుండా వుల్లేఖిస్తూ అర్థవివరణచేస్తూ, అద్భుతమైన ధారణను ప్రదర్శిస్తూ యశోదారెడ్డి ప్రసంగించిన తీరు మొత్తంమీద అందరి మెప్పునూ పొందింది.

ఆర్. ఎల్. రెడ్డిగారు సగరు జిహ్వకృతి సందర్భానంతరం, సిద్ధయ్యకవి వ్రాసిపంపిన అభినందన పద్యాలను శ్రీ గోనుగుంట వెంకటసుబ్బయ్యగారు వీనులవిందుగా చదివారు. వర్ధమానసమాజ కార్యవర్గసభ్యులు శ్రీ కె. తిరుపతిరెడ్డి వందనసమర్పణచేస్తూ వొక సువార్తను అందజేశారు- ఏటేటా నాచన సోమనాథుడి జయంతిజరిపేందుకు శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిగారు వాగ్దానం చేసినట్లు హర్షధ్వానాలమధ్య ప్రకటించారు.

★ ★ ★

కావలి కాలేజి జవహర్ భారతివారు మొన్న నెహ్రూ జన్మదినం 14 తేదిన గాంధీ శతజయంత్యుత్సవాలు ప్రారంభించారు. ఇక ఈ విద్యాసంవత్సరం పొడుగునా అప్పుడప్పుడూ పెద్దలను రావించి ఈ గాంధీ శతజయంత్యుపన్యాసాలు యేర్పాటు చేసేటట్లున్నారు.

శ్రీ కె. వి. గోపాలస్వామి వంటివారు గత రెండేళ్ళుగా కావలి కాలేజి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించినా కాలేజీతరపున పెద్దగా సాంస్కృతిక కార్యకలాపాలేవీ యీ రెండేళ్ళ కాలంలో జరగకపోవడం ఆశ్చర్యకరమైన విషయమే. మళ్ళీ రెక్టార్ దొడ్ల రామచంద్రారెడ్డిగారు వచ్చారుగా బట్టి ఆ ఋతువు మళ్ళీ ప్రారంభమైనట్లున్నది.

ఈ వుత్సవాల సందర్భంగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు, ప్రఖ్యాత కోయంబత్తూరు పారిశ్రామికవేత్త శ్రీ జి. డి. నాయుడు, వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. జె. రెడ్డిగారలు విచ్చేశారు. ఆ వొక్కరోజూ క్రిక్కిరిసిన కార్యక్రమాలే ఏర్పాటుచేశారు.

కామర్సులెక్చరర్ శ్రీ ఎ. పాండురంగరావు అధ్యక్షంలో విద్యార్థుల చిత్రకళా ప్రదర్శనకు తొలుత వైస్‌ఛాన్సలర్ డి. జె. రెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. బి. ఎస్‌సి. విద్యార్థి బి. నాగేశ్వరరావు బంకమట్టితో తయారుచేసిన గాంధీ శిరస్సు ప్రతిమ బాగున్నది. సిహెచ్. మహేశ్వరి చేసిన ప్రతిమలు కూడా బాగున్నవి. బి. ఎస్‌సి. విద్యార్థి కృష్ణకుమార్ గీచిన రంగులచిత్రాలు బాగున్నవి. ఈ రంగంలో వీరికి ప్రోత్సాహమూ, శిక్షణా లభిస్తే మంచికళాప్రపూర్ణతే వుండొచ్చునని పిస్తున్నది. మొత్తంమీద చిత్రకళా ప్రదర్శన హడావుడిగా ఏర్పాటు చేసినట్లే వుంది.

అనంతరం వైస్‌ఛాన్సలర్ డి. జె. రెడ్డి

—తరువాయి 12 వ పేజీలో

### టిన్నుల ఫ్యాక్టరీ

( 5 వ పేజీ తరువాయి )

అన్న సాయం వుండనే అనుకోవచ్చు. ఎట్లయితేనేం ఇప్పటివరకు మొత్తం పెట్టుబడి 2 లక్షలదాకా వుండొచ్చునేమో. పళ్ళపొడి డబ్బా మొదలు పిప్పరమెంట్లటిన్ను, పెద్దపెద్ద ఆయిల్ టిన్నులదాకా తయారుచేసే యేర్పాట్లున్నట్లున్నాయి. ఇక పోతే టిన్నులపై ప్రింటింగ్ చేసే విధానంకూడా ప్రవేశపెట్టాల్సి వుంటుందేమో; అందుకు కావల్సిన యంత్రాలు దిగుమతి కావల్సి వుంటుంది. ఇంతచేసీ మార్కెటు అన్వేషణ అనేది వుండనేవుంది. క్రమేణా యీ స్థాయిలన్నీ దాటుకుని యీ టిన్నుల ఫ్యాక్టరీ జయప్రదంగా ముందుకు వెళ్ళగలదనే ఆశిస్తాం.

ఇకపోతే సభలో అంతా ముక్తసరిగానే మాట్లాడారు- వేణుగోపాలరెడ్డి పాపం ఆ ప్రారంభ పరవశంతో ఆంగ్లంలో కాస్త తొట్రుపడుతూ చెప్పిన స్వాగత ప్రసంగ మంతసేపుకూడా లేదు అందరి వుపన్యాసాలూకల్పి.

చిన్నతరహా పరిశ్రమదారులు ఫ్యాక్టరీలు పెట్టే ముందరే మెడినరుకులు, మార్కెటింగ్ వ్యవహారాలగూర్చి అన్నీ ఆలోచించుకుని తగుజాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు రఘునాథరెడ్డిగారు. అంతేకదా మరి.

సంజీవరెడ్డిగారు మాత్రం వొక మాటన్నారు-నెల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేటు వచ్చినా పరిశ్రమదారులు ముందుకురాక చాలావరకు ఖాళీగావుందని జిల్లా పారిశ్రామికంగా చాలా వెనకబడి వుందని; సూళ్ళూరుపేట- తడ ప్రాంతంలో వొక ఇండస్ట్రియల్ ఎస్టేటు పెడితే మద్రాసువాళ్ళు వచ్చి పరిశ్రమలు పెట్టేందుకు బాగా అనువుగా వుంటుందని అన్నారు. వున్న వొక్క ఇండస్ట్రియల్ ఎస్టేటే ఇట్లా అఘోరిస్తుంటే మళ్ళీ జిల్లాకొసాన మరోఎస్టేటా? ఎస్టేట్లు పెట్టంగానే పరిశ్రమదారులువచ్చి దూకుతారా? అందులో మద్రాసువాళ్ళు? ఎంతసేపటికీ ఏ మద్రాసువాళ్ళో, ఇంకెక్కడివాళ్ళో వచ్చి యిక్కడ పరిశ్రమలు పెట్టాలనుకోనేందుకన్నా, మన వాళ్ళను ఆకర్షించేవిధంగా విధానాలు రూపొందించేది లేదా?

సభానంతరం ఖాళీఎత్తున జఫేవిందు వుండిందికానీ ప్లేట్ల కోసం పెద్ద రామరావణ యుద్ధమే వుండింది.

—— -మా. ప్ర. వి.

### ఒంగోలు వార్తలు

( 5 వ పేజీ తరువాయి )

ఒంగోలు సబ్‌కలెక్టరు శ్రీ యు వి రాఘవేంద్రరావు ఐ. ఎ. ఎస్. గారు హైదరాబాదు జాయింటు కలెక్టరుగా బదిలీ అయినారు. తాలూకా గ్రామాధికారుల సంఘంవారు, 4 తరగతి వుద్యోగుల సంఘంవారు ఘనమైన వీడ్కోలిచ్చారు. ఒంగోలు భూమి తనఖాబ్యాంకు అధ్యక్షుడు శ్రీ దేవరపల్లి పోలిరెడ్డిగారు రాఘవేంద్రరావుగారికి తేనీటి విందుతో వీడ్కోలిచ్చారు. సబ్ కలెక్టరుగా ప్రజాభిమానం పొందిన వ్యక్తి శ్రీ రాఘవేంద్రరావు.

• • •

ఒంగోలుకు 8 మైళ్ళలో వుండే దక్కా సుబ్బారావు అనే పాల వ్యాపారస్తుడు పాలలో నీళ్ళు కలిపి కల్తీ చేశాడనే అభియోగంపై ఆహార కల్తీనిరోధ చట్టంక్రింద ఒంగోలు మునిసిపల్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కేసుపెట్టగా అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ టి. నారాయణరావుగారు ముద్దాయి దక్కా సుబ్బారావుకు 6 నెలలు కఠినశిక్ష, వెయ్యిరూపాయలు జరిమానా, జరిమానా చెల్లించకపోతే మరో 6 నెలలు జైలుశిక్ష విధిస్తూ 15 తేది తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున శ్రీ బి. బ్రహ్మానందం, ముద్దాయి తరఫున ఎన్. రంగారావు వాదించారు.

• • •

ఒంగోలులో 'కలావ్యతోదన' అనే వక్షపత్రిక కార్యాలయం మొన్న 12 తేదిన టివ్రహంస్పేసాటలో ఎడిటర్ వీరేపల్లి వెంకటేశ్వర్లుగారి స్వంతభవనంలో మైనర్ ఇరిగేషన్‌మంత్రి శ్రీ కొండా నారపరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. మున్సిపల్ వైస్ చేర్మెన్ శ్రీ మహమ్మద్ ఖాసింసాహెబ్ అధ్యక్షత వహించారు.

చెర్యుసుబ్రహ్మణ్యశాస్త్రి, అదిపూడివెంకటసుబ్బారావు, టివాల శ్రీ టి ఆనందరావుగారలు కొత్తపత్రికను ఆశీర్వదిస్తూ మాట్లాడారు. మొదట చిరియాల వెంకటరంగం, నదమమాలి లక్ష్మీనారాయణ, కరవది వెంకయ్యగారల నాదస్వర కచేరీ జరిగింది.

ఒంగోలు కొత్తజిల్లా సన్నాహంలో ఇక కొత్తపత్రికలు ఎన్నయినా ఆవిర్భవించవచ్చు. అంతకూ ఇది కార్యాలయ ప్రారంభోత్సవమేనా? పత్రిక ప్రారంభం?

—మా. ఒ. వి.

### పల్లెలు

(8 వ పేజీ తరువాయి)

శ్రీ కె. శంకరయ్య అధ్యక్షతన సభ ఏర్పాటుచేశారు. శ్రీయుతులు పి. సత్యనారాయణశెట్టి, సిహెచ్. శ్రీనాధుడు, సి. వి. కృష్ణయ్య. ఎ. నవనీతకృష్ణమూర్తి, యు. హరగోపాల్, పి. సుందరరాజగారలు వుపన్యసించారు. తీర్మానం గావించబడింది.

#### అల్లూరు జాబు

చాల దీర్ఘంగావుంది. కొద్దిగా చదువుకొని, తర్వాత చెప్తాము.

#### రంగాజీ జన్మదినం

పదవులకంటే, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు విలువనిచ్చే ఆదర్శ నాయకుడు ఆచార్య రంగా 70 వ జన్మదినోత్సవం ఉదయగిరి తాలూకా కావొల్లువారిపల్లెలో జరిగింది. శ్రీ కావొల్లు సీతయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు రెడ్డి బత్తిన నారాయణ, ఎన్. లక్ష్మీనారాయణ, ఎస్. మాలకొండయ్య, టి తిమ్మయ్య ప్రభృతులు రంగాజీ శతాయుష్కుడు కావాలని ప్రార్థిస్తూ వుపన్యసించారు.

#### బాలల దినోత్సవం

భారతదేశం స్వర్ణధామం కావాలని కలలుగన్న జవహర్లాల్‌నెహ్రూ 80 వ జన్మదినోత్సవం కొత్తపాళెం టి ప. సంస్కృతోన్నత పాఠశాలలో జరిగింది. హెడ్మాస్టరు శ్రీ ఆర్. సురేంద్రబాబు ప్రభృతులు మాట్లాడారు. పిల్లలు 'స్వీట్సు' పరస్పరం పంచుకున్నారు.

దిండిగం అర్వర్ ప్రయిమరీ పాఠశాలవారుకూడా జరిపారు. కొల్లూరు రాధాకృష్ణమూర్తి, కె సి. దేవిడ్, పి. మాలకొండయ్యగారలు వుపన్యసించారు. సర్పంచ్ శ్రీ నేలపాటి వెంకయ్యగారు పళ్ళు పిల్లలకు యిచ్చారు.

———

మినగల్లు గ్రామపంచాయతీ పనులకు

**టెండరు నోటీసు**

(1) పాత మినగల్లునుండి కొత్త మినగల్లు వరకు గ్రావెల్ వేయుట.
అంచనా రూ. 3900/- లు
ధరావత్తు రూ. 97-50 లు
(2) పాతమినగల్లు గ్రామంలో పి. సర్వారెడ్డి యింటివద్దనుండి ఎలిమెంటరీ స్కూలువరకు డ్రైనుకట్టుట.
అంచనా రూ. 930/- లు
ధరావత్తు రూ. 25/- లు
పనులు పూర్తిచేయుకాలము 3 మాసములు.
పై పనులకు టెండరు పెట్టదలచినవారు సర్పంచ్‌వద్ద డిపాజిట్టు రుసుము చెల్లించి టెండర్లు 30-11-69 తేది సాయంత్రము 4 గంటల లోగా అందచేయవలెను.

**సామంత్రు సుబ్బారెడ్డి,**
సర్పంచ్-మినగల్లు.

**నంద్యాల ప్రి॥ డి॥ ము॥ కోర్టులో**

O. S. 192/68. E. P. 69/69.

వనప్పుల కొత్తూరుశెట్టి—వాది-డి. హో. దావిడి మహబూబ్‌సాహెబు వగైరాలు
.... —ప్రతివాదులు.

వేలం ప్రకటన:- పై నెంబరులో జప్తి కాబడిన ప్రతివాదుల తాలూకు దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పైకోర్టువారి సమక్షమున 7-1-70 తేదిన పగలు 11 గంటకు బహిరంగముగ వేలంవేయబడును. కావలసినవారు సవాలు పాడవచ్చును.

షెడ్యూలు:- కర్నూలు డి. నంద్యాల సబ్ డి. నంద్యాలగ్రామం నవగర్ధవీధి పాత నెం 240 రు, కొత్త నెం 258 రు గల మిద్దె ఇల్లు సోఫా, వంటహాము, అంకణం వైఖరు చెక్కుబంది:- [తూ] అత్తార్ వుసేనసాబు [ప] బాదర్‌సాబు కొట్టం [వు] దావిడి మహబూబ్‌సాబు మిద్దె [ద] అత్తారువారు నడచే సందురస్తా, ఇక్కొవరం కాశింసాబు, బాబా వుసేనగారల మిద్దెలకు. యీదిశలకు లోనైన [తూ-ప] 20 అడుగులు [వు ద] 24 అడుగుల, 2 అంగుళములుగల రెండు రూములున్ను ఈ రూములకు దక్షిణం దిశగల సోఫాయున్ను, ఈ సోఫాకు దక్షిణం దిశ [తూ-ప] 9 అడుగుల, 8 అంగుళములు [వు-ద] 8 అడుగుల 4 అంగుళములుగల వంటహామున్ను, ఈ వంటహాముకు పడమరదిశ [తూ-ప] 34 అడుగుల 2 అంగుళములు, ఈ అంకణం వైఖరు పడమర దిశ తలవాకిలిముందు [తూ-ప] 6 అడుగులు 3 అంగుళములు [వు-ద] 8 అడుగులు 2 అంగుళములు, చుట్టు గోడలు, కాంపౌండు, ఈ యింటికి తూర్పుదిశ పూర్తిపార్టున్ను, [వు - ద] దిశలలో అర్ధం పార్టున్నుగల మిద్దెయిల్లు.

—వి. నరసింగరావు,
వాది వకీలు-నంద్యాల.

**బనగానిపల్లె డి॥ ము॥ కోర్టులో**

అ నెం 105 / 1966 రు

రామిరెడ్డిగారి చిన్నవెంకటరెడ్డి —వాది.
కోకా మహబూబీఅల్లీవగైరా—ప్రతివాదు.
8. బనగానపల్లె కోకా మహబీఅల్లి కుమార్తె శరీఫాబి - భర్త - మాబుసాబు - సాకిన్, పెద్దమొలకాపురం - డోన్ తాలూకా. 9 బనగానపల్లె కోకా మహాబూబీఅల్లీ కుమార్తె, ఖర్తిజాబి - భర్త - అబ్దుల్‌రజాకు, సాకిన్, మంత్రాలయం - నందికొట్కూరు తాలూకా.

8, 9 ప్రతివాదులకు:-

వాదికి, మీకు కోకా మహాబూబీఅల్లీ వ్రాయించి యిచ్చిన ఖరారుపైన మీ పైని రాంపైన ఈ దావా తెచ్చినారుగాన, 8, 9 ప్రతివాదులైన మీరేమైనా ఆక్షేపణవున్న, 29-11-69 తేది పగలు 11 గంటకు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలెను.

—కె. మస్తానేటిరెడ్డి,
వాది అడ్వకేటు-బనగానిపల్లె.

# విశ్వోదయ సభలు

(11 వ పేజీ కొరవ)

గారు- యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ వారి 1 లక్ష 80 వేల రూపాయలతో కావలి కాలేజీలో రూపొందబోయే సైన్సు బ్లాకుకు శంకుస్థాపన చేశారు.

తర్వాత, లెక్చరర్ శ్రీ వి. రమణారెడ్డిగారి పర్యవేక్షణలో కాలేజీ గ్రంథాలయంలో ఒకమూలగదిలో ప్రత్యేక విభాగంగా ఏర్పరిచిన 'కవికోకిల పొయట్స్ కార్నర్'ను శ్రీ కోకా సుబ్బారావుగారు ప్రారంభించారు. ఈ విభాగంలో వస్తు కవికోకిల స్వంతలైబ్రరీ 5, 6 ర్యాకుల పుస్తకాలు, కవికోకిల స్వయంగా తయారుచేసిన డ్రయి బ్యాటరీ రేడియో, కెమరా, కొన్ని వ్రాతప్రతులు, పేనా వగైరా అవశేషాలు పెట్టారు. ఇవన్నీ కవికోకిల కుమారుడు శ్రీ దువ్వూరు వేణుగోపాలరెడ్డి కావలి కాలేజీ కిచ్చినందుకు వారిని ఒక పూలమాలతో సత్కరించారు. అంతేగాక గురజాడ సొంత గ్రంథాలయం నుండి సేకరించిన నాలుగైదు గ్రంథాలు, శ్రీ అచంట జానకిరామ్ బహూకరించిన ఒక ర్యాక్ ఆంగ్ల గ్రంథాలూ వున్నాయి. క్రమేణా శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి వంటి ఇతరకవుల స్వంత గ్రంథాలయాలనుండి కూడా పుస్తకాలు సేకరించి ఈ కార్నర్‌లో పెట్టే ప్రయత్నాలుకూడా కొనసాగుతున్నట్టున్నాయి. ఇవన్నీ సేకరించడం సరే, పుస్తకాలంటే మొఖంమొత్తే యీ రోజుల్లో వీటిని చదివేవాళ్ళు వుంటారా- అనేది చూడవల్సివుంది. ఎక్కడో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో మహాకవుల రచనలన్నీ సేకరించి ఒక 'పొయట్స్ కార్నర్'గా తీర్చిదిద్దినట్టు చెప్తారు. కావలి జవ్వార్ బాంతికి ఆ ఆలోచన వచ్చింది. చూద్దాం పదేళ్లతర్వాత యిదెట్లా రూపొందుతుందో, దీంమాట అనుకొనేవారు ఎవరైనా మిగులుతారో!

అనంతరం, కాలేజీ మెమోరియల్ హాలులో జరిగిన సభలో శ్రీ కోకా సుబ్బారావుగారు గాంధీ శత జయంత్యుత్సవాలను ప్రారంభిస్తూ చాలా ముక్తసరిగా మాట్లాడారు. గాంధీగారు ధర్మకర్తృత్వ సిద్ధాంతం (ట్రస్టీషిప్) అంటే మనం ఒకవిధమైన 'స్టేటిజం' వ్యాప్తిచేస్తున్నామనీ; గాంధీగారు సర్వమతైక ఆధ్యాత్మికత్వంతోకూడిన సామాజిక జీవనం కావాలంటే మనం మతాతీత రాజ్యాంగమంటూ మాట్లాడుతున్నామనీ; గాంధీగారు నిరాడంబరతను బోధిస్తే మనం ఆడంబరాలవైపు ప్రయాణిస్తున్నామనీ - ఇట్లా ఈ ఇరవైఏళ్ళలో మనం గాంధీ సిద్ధాంతాలకు ఎట్లా తిలోదకాలిస్తూ వచ్చామో చెప్పారు. ఆఖరున - రష్యా, అమెరికా, జర్మనీ, జపాన్, స్కాండినేవియన్ దేశాలు - ఇట్లా ఒక్కొక్కటి ఒక్కొక్క సొంత పంథా యెన్నుకొని అభివృద్ధి చెందినాయనీ, వీటి పంథాలు వేరైనా, ఈ దేశాలవారిలో ఒకవిధమైన దీక్ష, జాతీయ కృషిశీలత పరిశ్రమ ప్రదర్శించినందువల్లనే వాటి అభివృద్ధి సాధ్యమైందనీ; మనం ఆ జాతీయ లక్షణాలనుమాత్రం వదిలేసి కేవలం ఆ విదేశీ నినాదాలుమాత్రం వల్లిస్తున్నామనీ, ఈ పరిస్థితి అంతరించాలనీ అన్నారు. తర్వాత శ్రీ దేశబట్ల రంగయ్యకూడా మాట్లాడారు.

రాత్రి కాలేజీ రంగస్థల వేదికపై వైస్ ఛాన్సలర్ శ్రీ డి. జె. రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ కోకా సుబ్బారావు, టి. డి. నాయుడుగార్లకు సన్మానాలు జరిగాయి. వారికి విశ్వోదయ గౌరవసభ్యత్వ పత్రాలప్రదానం జరిగింది. పళ్లెంలో కాళ్ళు కడిగి బొట్టుపెట్టి ప్రాచీన సంప్రదాయ రీతిలో వేదికమీదకుతీసుకెళ్ళి పట్టుశాల్వాలు కప్పారు.

తొలుత రెక్టార్ శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కోకా సుబ్బారావుగార్ని 'Jewel of Juidiciary Life' గాను, టి. డి. నాయుడుగార్ని 'eccentric versatile genius' గాను అభివర్ణిస్తూ విశ్వోదయకు ఆప్తులయిన టి. కే. పుచ్చలపల్లి రామచంద్రారెడ్డిగారుకూడా ఒకవిధమైన 'ఎక్సెంట్రిక్' అన్నారు.

కాలేజీ తెలుగుశాఖ ప్రధానోపాధ్యాయులు శ్రీ భుజంగరాయశర్మ మాట్లాడుతూ- శ్రీ కోకా సుబ్బారావు, శ్రీ టి. డి. నాయుడు - ఈ ఇద్దరూ ఖద్దరు ధరించని వారైనా ఈ గాంధీ శతజయంతి ఉత్సవ సందర్భంగా సన్మానించడం సముచితమైనదే అని అంటూ వీరిరువురూ మహాత్ముడివలె కర్మయోగులనీ, గాంధీగారివలెనే అపారమైన చిత్తశుద్ధిగలవారనీ పేర్కొంటూ దేశంలో నేడు చిత్తశుద్ధి, కర్మతత్పరత అనేవాటికి కరువు ఏర్పడిందనీ అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన 'ఫండమెంటల్ రైట్స్' కోసం కోకా సుబ్బారావుగారు గుండె దిటవుతో స్వచ్ఛమైన అంతఃకరణతో చేసిన కృషి చరిత్రాత్మకమైనదన్నారు. అట్లనే టి. డి. నాయుడుగార్నిగూర్చిచెప్తూ వారు ఈ దేశంలో పుట్టడమే తప్పు అన్నారు.

శ్రీ కోకా సుబ్బారావుగారు ముక్తసరిగా, ఉద్విగ్నంగా మాట్లాడుతూ- తనకు జరిగిన సన్మానం జుడిషియరీకి జరిగిన సన్మానంగా భావిస్తున్నాననీ అన్నారు. ఒకజాతి సంస్కృతి, అది జుడిషియరీపట్ల ప్రదర్శించే ప్రవర్తనలో ప్రతిబింబితమవుతుందనీ ఎవరో అన్నట్టుగా విశ్వోదయ తనపట్ల ప్రదర్శించిన గౌరవ సన్మానాలకు వినమ్రులుగా కృతజ్ఞత వెల్లడించారు.

శ్రీ టి. డి. నాయుడుగారు 75 ఏళ్ళ వృద్ధులు. ఆయన ఏమీమాట్లాడలేదు. అస్పష్టంగా మాట్లాడినట్టున్నారు. ఈకాలేజీచదువులు అంతా వృథాఅనీ, ఎట్లా వృథాయో తాను మళ్ళీ ఒకసారివచ్చి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడతాననీ అన్నారు. తనను ఇటీవలి ఆంధ్ర తుపానులో యిల్లు కూలిపోయిన సందర్భంగా కృష్ణాజిల్లా కలెక్టరు ఆహ్వానించాడనీ, అక్కడికి వెళ్ళేముందు తాను తప్పక మళ్లీ కావలికివస్తాననీచెప్పి కూర్చున్నారు.

డాక్టరు డి. జె. రెడ్డిగారు ఏదో పరవశులైనట్లుగా మాట్లాడారు. విశ్వోదయ వెనుక తనకేదో సాంస్కృతిక వైభవం కనపడుతున్నదనీ, విశ్వభారతిలాగా ఇది కూడా ఒక ప్రత్యేక ముద్రను పొందగలగాలనీ అన్నారు. అనంతరం విశ్వోదయ నర్సరీస్కూలు పిల్లల నృత్య-నాటక ప్రదర్శనలు వుండినాయి.

## ఈవారం విశేషాలు

(2 వ పేజీ కొరవ)

తాత్కాలికమైనది. క్రమంగా ఇందులో మార్పురాక తప్పదు.

ఇంతవరకు లోక్‌సభలో ప్రతిపక్షమనేది లేదు. ఇప్పుడు గుర్తింపు పొందిన ప్రతిపక్షమైంది కాంగ్రెస్! ప్రతిపక్షం కావాలంటే 53 స్థానాలుండాలి; ఈ ఇరవై ఏళ్ళలో ఏ పార్టీకీ లోక్‌సభలో ఇన్నిసీట్లు రాలేదు; ఇప్పుడు కాంగ్రెస్‌కు 60 సీట్లు వున్నాయికాబట్టి అది ప్రతిపక్షమైంది!

### వైదొలగిన మంత్రులు

ఈ కాంగ్రెస్ కుమ్ములాటల సందర్భంగా ఇందిరమ్మతో సరిపడక మరికొందరు మంత్రులు రాజీనామాలిచ్చి తప్పుకున్నారు. కార్మిక మంత్రి జైసుఖ్‌లాల్ హాథీ, ఉక్కుమంత్రి సి. ఎం. పూనాచా రాజీనామాలిచ్చేసి కేంద్రమంత్రి మండలి నుండి తప్పుకున్నారు.

ఉత్తరప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ ఆయన వర్గీయులైన మరికొందరు మంత్రులు (ఇందిరమ్మ పక్షంవారు) కేవలం ఢిల్లీలో పాల్గొనబోయేముందు తమ మంత్రిపదవులకు రాజీనామా లిచ్చేసి వైదొలగనున్నట్టు తెలుస్తున్నది.

ఇకపోతే కేంద్ర మాజీ విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నుంచి రాజీనామాచేసి రాజ్యసభలో స్వతంత్ర సభ్యుడుగా వుంటానంటూ ప్రకటించారు. అట్లనే 'ఆంధ్రజ్యోతి'సంపాదకుడు, రాజ్యసభసభ్యుడు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, మరో ఆంధ్ర లోకసభ సభ్యుడు శ్రీ బకర్ అలీమీర్జా తాము రెండు కాంగ్రెస్ వర్గాల్లో దేంట్లోనూ చేరకుండా స్వతంత్ర సభ్యులుగా వుంటామంటున్నారు.

ఇదిట్లావుంటే ముగ్గురు స్వతంత్రపార్టీ ఎం. పీ. లు పోయి ఇందిరమ్మ కాంగ్రెస్‌లో చేరారు.

### కేసులపై కేసులు

ప్రధాని వర్గం నిజమైన కాంగ్రెస్ కాదనీ, వారు తలపెట్టిన ఢిల్లీ ఎ. ఐ. సి. సి. సమావేశం జరిపేందుకు వీలులేదనీ ప్రకటించవల్సిందిగా 'సిండికేట్ కాంగ్రెస్' పక్షీయుడైన దిగ్విజయనారాయణసింగ్ అనే ఆయన ఢిల్లీ సబ్‌కోర్టులో దావావేశాడు. అందుమీదట నవంబరు 22 తేదీన వాళ్ళు జరపదల్చిన ఎ. ఐ. సి. సి. సమావేశాన్ని ఎందుకు నిలిపివేయరాదో చెప్పుకోవల్సిందిగా ప్రధానమంత్రి ప్రభృతులకు కోర్టు నోటీసులిచ్చివున్నది.

ఇదిట్లావుంటే ఈ ఢిల్లీ ఏ. ఐ. సి. సి. సమావేశం జరపకుండా ఇంజక్షన్ ఇవ్వాలని కోరుతూ యీ కోర్టులోవేసిన దావా వుపసంహరణకు ఆదేశాలివ్వాలంటూ 'ఇండికేట్ కాంగ్రెస్' పక్షీయుడైన శంకర్ దయాళ్‌శర్మ అనే ఆయన ఢిల్లీ హైకోర్టులో మరో దావా వేశాడు. ఈ దావాలు ఏమవుతాయో చూడాలి.

### ఇప్పుడు రాజీయా?

ఇందిరమ్మ టి. టి. కృష్ణమాచారిగార్ని ఢిల్లీకి ఆహ్వానించింది. ఎందుకు? మంత్రిపదవి యిచ్చేందుకా? కాదట. రాజీచర్చలు జరిపేందుకట. కామరాజ్ వర్గీయులతోను, ఇందిరమ్మ పక్షీయులతోనూ చర్చించి రాజీ ఏమైనా చేసేందుకు అవకాశాలను అన్వేషించేందుకు టి. టి. కె. గారు ఢిల్లీలో తీవ్రంగా కృషిచేస్తున్నట్టే వుంది. వైకుంఠలాల్ హాథీగారుకూడా మొదట రాజీ ప్రయత్నాలు చేసిచూశారుకానీ అవి ఫలించినట్లు లేదు. ఇంతరచ్చ జరిగినతర్వాత ఇప్పుడు రాజీ సంభవమా? ఏమో ఎవరు చూడవచ్చారు? అది కాంగ్రెస్‌పార్టీ గాబట్టి ఏమైనా సాధ్యం అవుతుందిగదా!

### పాపం వయొలెట్ అల్వా

రాజ్యసభ డిప్యూటీచైర్మన్‌గా వుండిన శ్రీమతి వయొలెట్ఆల్వా ఈ కాంగ్రెస్ కుమ్ములాటల్లో ఇమడలేక తన పదవికి రాజీనామా యిచ్చి రెండురోజులైందో లేదో నిన్న గురువారం మధ్యాహ్నం హఠాత్తుగా మరణించింది.

### బీహార్ పి. సి. సి.

నిజలింగప్ప కాంగ్రెస్ వర్గీయులు బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ. పి. శర్మ పై అవిశ్వాసం తెచ్చి ఆయన్ను పదవినుండి తొలగించి వేశారు. ఆయనస్థానే మాజీ ముఖ్యమంత్రి కె. బి. సాహేను పి. సి. సి. అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఇట్లాంటి గొడవలే ఇతర రాష్ట్రాల్లో కూడా జరగవచ్చు.

### ఆహారమంత్రి టాక్సు

పదేళ్ళుగా కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్జీవనరామ్ ఇన్‌కంటాక్సు పత్రాలు అది కారణంగా దాఖలు చేయకుండా నెగ్గుకొచ్చారు. ఏదో పాపం విడిగావుంటూ మర్చిపోయాడులెద్దురూ అన్నది ఇందిరమ్మ. పార్లమెంటులో పెద్దరచ్చ జరిగింది.

ఇప్పుడు ఆదాయం తెల్పుకొని 36 వేల 9 వందల 74 రూపాయలు (పదిసంవత్సరాల బాకీ) కట్టేశారు. పెనాల్టీలేదు. కడకు వడ్డీకూడాలేదు. అదే మామూలువాళ్ళయితే వెయ్యి రూపాయలు కట్టడం సంవత్సరం లేటైతే మరో వెయ్యి అపరాధం చెల్లించుకోవలసి వుంటుంది. జగ్జీవనరామ్‌గారు కేంద్రమంత్రిగదా; పైగా ఇండికేట్ సోషలిస్టు మంత్రిగదా! ఎంత పక్షపాతం! ఎంత సిగ్గుచేటు! ఇంకా ఈ బాపతుమంత్రులెందరున్నారో?

### చంద్రమండల యాత్ర

అమెరికావారి రెండో చంద్రమండల యాత్ర (అపోలో-12) ఇప్పటివరకు జయప్రదంగానే జరిగింది. రెండో పర్యాయం చంద్రమండలంపై అమెరికా రోదసీ యాత్రికులు (కాన్రాడ్, బీన్) కాలుపెట్టారు. నాలుగునెల్ల వ్యవధిలో ఇది రెండో చంద్రమండల యాత్ర.

అపోలో-11 యాత్ర మొత్తం 8 రోజులైతే ఈ అపోలో-12 ది మొత్తం 10 రోజులు. అపోలో-11 దిగిన స్థలానికి సుమారు 1600 కిలోమీటర్ల దూరంలో ఇది దిగింది. అపోలో-11 దిగిన స్థలం ప్రశాంత సాగరమైతే; ఇది దిగిన స్థలం సంక్షోభ సాగరమన్నారు.

చంద్రోపరితలంమీద మొదటి పర్యాయం రోదసీయాత్రికులు నడిచింది రెండు గంటలుమాత్రమే అయితే ఇప్పుడు 3 గంటల 15 నిమిషాలసేపు నడుస్తారు. మొదట నడిచినదూరం కేవలం 76 మీటర్ల పొడవే అయితే, ఇప్పుడు 900 మీటర్ల పొడవు నడుస్తారు. మొదటియాత్ర కేవలం తెలుపునలుపులో టెలివిజన్ ప్రసారమైతే; ఈయాత్ర దృశ్యం రంగుల టెలివిజన్‌లో ప్రసారమవుతుంది.

## జనవాణి

(2 వ పేజీ కొరవ)

లలో ఇరుక్కున్నాడని భావించవచ్చు. సమితి అధ్యక్షునిపాలన అక్రమంగావుంటే దానిని బహిరంగపరచడం, ఖండించడం బాగుంటుందికాని; దానిని దీంతో ముడిపెట్టడం సమంజసంకాదు. అధ్యక్షుడు- బి. డి. ఓ. సమరసంగా, సమైక్యంగా వ్యవహరించ గలిగితేనే సమితిపాలన సాగుతుంది; లేకుంటే స్తంభించిపోతుంది. అందువల్లనే వారిరువురి మధ్య సంఘర్షణ రాకూడదని, అటువంటి ధోరణులను ప్రోత్సహించకూడదని మా వుద్దేశ్యం. -సం)


చలికాలానికి
ఉలను స్వెట్టర్లు
మఫ్లర్లు
పిల్లల ఉలనుసూట్లు
వచ్చియున్నవి.
★ ★ ★
సిటీడ్రెస్ హౌస్
ట్రంకురోడ్డు—నెల్లూరు
444


In the Court of the Dist. Judge, NIZAMABAD

E. P. 1 of 69. O. S. 24 of 57.

BETWEEN:—

L. V. Ramana Reddy —D. H - Plaintiff.

AND

G. Krishna Reddy —J. D - Defendant.

Take notice that the Properties, shown in the schedule belonging to J. D. will be sold in the premises of Dist. Court, Nizamabad on 20—12—69 at 10-30 A. M. by Public auction. The decreetal amount is Rs. 37,224—54 paise. Upset price of the property fixed by the Court is Rs. 14,000/-. Bidders are invited

SCHEDULE:-

House No. 1-6 (bearing old No. 1-45) situated at Mortad Village, Armoor Taluk, the owner of which is G. Krishna Reddy, Judgment Debtor.

BOUNDERIES:-

North: Land bearing S. No. 750
South: Do S. No. 750
East: Do S. No. 748 And Way.
West: Do S. No. 750

By Order of Court,
—ARJUN REDDY.
Advocate - Nizamabad,


జమీన్‌రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 15-00 |
| 6 మాసములకు | రు. 8-00 |
| విడిప్రతి | రు. 0-30 |


## ఆలూరు జిల్లా మునసబుగారి కోర్టులో

E. P. 66 of 68 in O. S. 602 of 60. (D. M. C. Bellary)

హెచ్. వెంకప్పశెట్టి ... —డిక్రీహోల్డర్.

ఎ. రాఘవేంద్రరావు (చనిపోయినందున అతని వారసులు)

(1) ఎ. తులసీబాయి వగైరా —జడ్జిమెంటు డెటర్సు.

బహిరంగ వేలము ప్రకటన:—

అందువలన యావన్మందికి తెలియపరచడం ఏమనగా:- పై డిక్రీహోల్డర్ ఎ. రాఘవేంద్రరావు (చనిపోయినందున) అతని వారసులైన ఎ. తులసీబాయి వగైరాలకు చెందిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తులను పై ఇ. పి. మొత్తమును రాబట్టుటకుగాను పై కోర్టువారిచే తమ కోర్టు ఆవరణలో 10-12-69 తేది పగలు 11 గం॥ నుండి బహిరంగముగా వేలం వేయుదురు. వాదికికూడా యీవేలములో పాల్గొని సవాలుచేయుటకు E. A. నె 226/68 రుపై 4-6-69 తేది గల ఉత్తర్వుమేరకు అనుమతి కలదు. యిష్టమున్నవారు వచ్చి వేలములో పాల్గొని కోర్టువారి నిబంధనలకు లోబడి సవాలు చేయవచ్చును. వివరములు తెలియగోరువారు కోర్టుయందుగాని, ఈ క్రింద సంతకం చేసిన వకీలుగారి నుండిగాని తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు:- కర్నూలు రి. డి. ఆలూరు స. రి. డి. కు చేరిన, ఆలూరు తాలూకా, హొళలగుంద గ్రామములో వుండే భూముల వివరము:-

| వ. నె. | సర్వే నెంబరు | యకరా. | బాబు | తరం రూ. పై. | డి. హో. కిమ్మతు | అమీనా కిమ్మతు |
|---|---|---|---|---|---|---|
| (1) | 104A/1 | 18-59 | జనాంపులు | 15-81 | రు. 700/- | రు. 2700/- |
| (2) | 104A/8 | 19-66 | టితో | 22-12 | రు. 900/- | రు. 4000/- |

—వి. శ్రీరాములు - డిక్రీహోల్డరు కౌన్సెల్.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore, (A. P.)